


www.navabhoomi.in | epaper.navabhoomi.in
RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 15 మంగళవారం | ఏప్రిల్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 211
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal, Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

## జోరందుకున్న గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పనులు

- మంచిర్యాల జిల్లా నుండి వరంగల్ వరకు నిర్మించే గ్రీన్ ఫీల్డ్
- జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తి
- మంథని మండలంలో జోరందుకున్న జాతీయ రహదారి పనులు
- 3 ప్యాకేజీలుగా గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం
- 3 ప్యాకేజీలకు కలిపి 2606 కోట్ల రూపాయల అంచనా

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
కేంద్రప్రభుత్వం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జాతీయ రహదారుల అభివృద్ధికి కీలక అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా మంచిర్యాల జిల్లా నుండి వరంగల్ వరకు నిర్మించే గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తయింది. దీంతో మంథని మండలంలో జాతీయ రహదారి పనులు జోరందుకున్నాయి. మొత్తం 18కిలోమీటర్ల దూరం నిర్మించనున్న ఈ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పనులను మూడు ప్యాకేజీల కింద విభజించి నిర్మాణం చేస్తున్నారు. మూడు ప్యాకేజీలుగా గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం ఒకటవ ప్యాకేజీలో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రసూల్ పల్లి నుంచి మంథని మండలం పుట్టపాక వరకు 31 కిలోమీటర్ల దూరం నిర్మించనున్నారు. మొత్తం 873 కోట్ల వ్యయంతో ఒకటవ ప్యాకేజీ నిర్మాణం చేయనున్నారు. ఇక రెండవ ప్యాకేజీ కింద పుట్టపాక నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంగిడిపల్లి వరకు 38 కిలోమీటర్ల దూరం నిర్మాణం చేయనున్నారు. దీనికి 881 కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నారు. మూడు ప్యాకేజీలకు కలిపి 2606 కోట్ల రూపాయల అంచనా ఇక మూడవ ప్యాకేజీ కింద భూపాలపల్లి జిల్లా పంగిడిపల్లి నుండి హనుమకొండ జిల్లా ఊరుకొండ వరకు 39 కిలోమీటర్ల దూరం నిర్మాణం చేయనున్నారు. ఇక దీనికి 851 కోట్ల రూపాయలను కేటాయించి నిర్మాణం జరపనున్నారు. మొత్తం మూడు ప్యాకేజీలకు కలిపి 2606 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేస్తున్నారు. మంథని మండలంలో భూసేకరణ ప్రక్రియ పూర్తి ఈ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణ పనులకు 2021 ఆగస్టులో ప్రభుత్వం

## వక్ఫ్ చట్టం చిచ్చు!

- మంటలు రేపుతున్న ప్రతిపక్షాలు
- కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, సీపీఎం, ఆర్జేడీ, జేఎంఎం, ఆప్..
- ఇండియా కూటమిలోని పార్టీలన్నీ కలిసికట్టుగా ఉద్యమం
- వెనక్కి తగ్గేది లేదంటున్న కేంద్ర ప్రభుత్వం

2




**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
దేశంలో ఇప్పుడు వక్ఫ్ చట్టం హాట్ టాపిక్! కొత్త చట్టం వచ్చిందో లేదో నిరసనలు మొదలయ్యాయి. పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, తమిళనాడు.. ఇలా ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆందోళనలు మిన్నంటుతున్నాయి. కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, సీపీఎం, ఆర్జేడీ, జేఎంఎం, ఆప్.. ఇలా ఇండియా కూటమిలోని పార్టీలన్నీ కలిసికట్టుగా ఉద్యమానికి ఊపునిస్తున్నాయి. దీంతో ఇది రాజకీయ రంగు పులుముకుంది. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ప్రధాని మోదీ సర్కార్ తెగేసి చెబుతోంది - వక్ఫ్ సవరణ చట్టం 2025 వెనుక కుట్రలేమీ లేవు. ఇది అవినీతిని, అక్రమాలను కట్టడి చేసేందుకే తెచ్చిన సంస్కరణ అంటోంది. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని కొట్టిపారేస్తోంది. ఈ చట్టం ఏ ఒక్క మతానికో, వర్గానికో వ్యతిరేకం కాదని, ఇది అందరికీ న్యాయం చేస్తుందని భరోసా ఇస్తోంది. వక్ఫ్ ఆస్తుల్ని కాపాడి, వాటిని సక్రమంగా ఉపయోగించేందుకే ఈ చట్టం అని ప్రభుత్వం గట్టిగా వాదిస్తోంది. ముస్లింలు మతపరమైన, ధార్మిక కార్యకలాపాల కోసం ఇచ్చిన ఆస్తులనే వక్ఫ్ అంటారు. ఇన్నాళ్లూ ఈ ఆస్తుల నిర్వహణలో లెక్కా పత్రం లేదు. పర్యవేక్షణ కరువైపోయింది. దీంతో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు, అక్రమాలు పెరిగిపోయాయి. ఇప్పుడీ బీజేపీ సర్కార్ రంగంలోకి దిగింది. పాత చట్టాలకు స్వస్తి చెప్పి కొత్త సంస్కరణలు తెచ్చింది. వక్ఫ్ బోర్డుల పెత్తందారీకి కళ్లెం వేసింది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా ఈ

## రాజ్ కసిరెడ్డి కోసం గాలింపు

- సిట్ అధికారుల విచారణకు హాజరుకావాలంటూ మద్యం
- కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డికి హైకోర్టు ఆదేశం
- ఏపీ సిట్ అధికారులు అతడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం
- రాజ్ ఆసుపత్రులు,ఆఫీసులు,నివాసప్రాంతాల్లో సోదాలు

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** సిట్ అధికారుల విచారణకు హాజరుకావాలంటూ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డిని ఏపీ హైకోర్టు ఆదేశించిన అతడు తప్పించుకొని తిరుగుతోన్నాడు. ఈ నేపథ్యంలో ఏపీ సిట్ అధికారులు అతడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అందులోభాగంగా సోమవారం హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు.. జూబ్లీహిల్స్‌తో పాటు గచ్చిబౌలి, ఫైనాన్స్ డిస్ట్రిక్‌లో ఏపీ సిట్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఆ క్రమంలో అతడి నివాసానికి నోటీసులు అంటించారు.
అలాగే అతడి కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్న రాయదుర్గంలోని ఆరేట ఆసుపత్రితోపాటు రాజ్ కసిరెడ్డికి చెందిన ఈడీ క్రియేషన్స్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. అయితే మద్యం స్కాం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి దేశంలోనే ఉన్నాడని సిట్ అధికారులు స్పష్టం చేశారు. అతనిపై గతంలోనే %బూజ% ఇచ్చామని

## కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారుల మృతి

- దామరగిద్ద మండల కేంద్రంలో విషాదం
- పార్కు చేసిన కారులోకి వెళ్లి ఆడుకుంటున్న చిన్నారులు
- డోర్‌లాక్ కావడంతో ఊపిరి ఆడక కన్నుమూత



**రంగారెడ్డి-నవభూమిబ్యూరో:** జిల్లాలోని దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. కారులో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. తనయ శ్రీ, అభినయ శ్రీ ఆడుకుంటూ ఇంటి ముందు పార్క్ చేసిన కారులోకి వెళ్లారు. వీరు కారులోకి వెళ్లిన వెంటనే డోర్ లాక్ అవడంతో ఊపిరాడక అల్లాడిపోయారు. ఆ తరువాత కొద్దిసేపటికే ప్రాణాలు కోల్పోయారు చిన్నారులు. తనయ శ్రీ, అభినయ శ్రీ అనే ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి అమ్మమ్మ ఇంటికి వచ్చారు. పెద్ద వాళ్లంతా ఇంట్లో ఉండగా చిన్నారులు ఆడుకుంటూ బయటకు వచ్చారు. తాము కారులో ఆడుకుంటామని పెద్దవాళ్లకు చెప్పారు చిన్నారులు. ఇందుకు వాళ్లు ఓకే చెప్పారు కూడా. దీంతో ఇంటి ఎదురుగా ఉన్న కారులోకి వెళ్లి ఆటల్లో మునిగిపోయారు. కానీ చిన్నారులు కారులోకి వెళ్లిన వెంటనే కారు డోర్ లాక్ అయ్యింది. కొద్దిసేపు ఆడిన చిన్నారులు కారు మొత్తం లాక్ పడిపోవడంతో ఊపరి ఆడక అవస్థలు పడ్డారు. కార్

## రహదారి రక్తసిక్తం

- ఆర్టీసీ బస్సు, బొలేరో వాహనం ఢీ..
- వేర్వేరు ప్రమాదంలో ఏడుగురి మృతి



2

**కడప-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ఘోర రోడ్డుప్రమాదాలు సంభవించాయి. ఉమ్మడి నెల్లూరు, కడప జిల్లాల్లో జరిగిన ప్రమాదాల్లో ఏకంగా ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద ఆర్టీసీ బస్సు, బొలెరో వాహనం ఢీకొని ముగ్గురు మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. మరోవైపు ఇదే ప్రమాదంలో వెనక వైపు నుంచి వస్తున్న హైవే పెట్రోల్ పోలీస్ వాహనం అదుపుతప్పి

## గోరంట్ల మాధవ్‌కు 14 రోజుల రిమాండ్

- నెల్లూరు జైలుకు తరలింపు
- చేబ్రోలు కిరణ్ ను తరలించే సమయంలో రభస సృష్టించిన గోరంట్ల మాధవ్
- పోలీసులతో దురుసు ప్రవర్తన
- గోరంట్లను అరెస్ట్ చేసిన పోలీసులు
- నేడు మొబైల్ కోర్టులో జడ్జి ఎదుట హాజరు

2



**గుంటూరు-నవభూమిబ్యూరో**
మాజీ ఎంపీ, వైసీపీ నేత గోరంట్ల మాధవ్‌ను పోలీసులు ఇవాళ గుంటూరు మొబైల్ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు మాధవ్ కు ఈ నెల 24 వరకు రిమాండ్ విధించింది. 14 రోజుల రిమాండ్ నేపథ్యంలో ఆయనను

## భూసమీకరణ బూమరాంగ్?



- అమరావతిలో మళ్లీ భూసమీకరణ బూమరాంగ్ ?
- సర్వే నిపుణుడి హెచ్చరిక..!
- ప్రభుత్వాల మధ్య సామాన్య రైతులు నలిగి నాశనం అవుతున్నారంటూ సర్వే నిపుణుడు ప్రవీణ్ పుల్లట్ల వ్యాఖ్యలు

2

**అమరావతి-నవభూమిబ్యూరో:** అమరావతి రాజధానిలో మరోసారి భూసమీకరణ చేపట్టేందుకు కూటమి సర్కార్ సిద్ధమవుతోంది. గతంలో 36 వేల ఎకరాల భూముల్ని రైతుల నుంచి తీసుకున్న ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా 44 వేల ఎకరాలు సేకరిస్తామని చెబుతోంది. అయితే దీనిపై అమరావతిలో గతంలో భూములిచ్చిన రైతుల దగ్గరి నుంచి రాజకీయ పార్టీల వరకూ సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో అమరావతిలో రెండో విడత భూసమీకరణపై గతంలో కూటమి గెలుస్తుందని సర్వే ఇచ్చిన నిపుణుడొకరు కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి కోసం 35 వేల ఎకరాలు త్యాగం చేసిన ఫేజ్ 1 రైతులు ఆనందంగా ఉన్నారా? అని ప్రముఖ సర్వే నిపుణుడు ప్రవీణ్ పుల్లట చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పుడు ఫేజ్ 2కి వెళ్తున్నారు.. పైగా రైతులే వచ్చి తీసుకోండి అని ఒత్తిడి చేస్తున్నారట.. ఇది కూటమి సర్కారుకు బూమెరాంగ్ అవుతుందేమో చూసుకోండి! అంటూ ప్రవీణ్ సీఎం చంద్రబాబుకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. ఏదేమైనా ప్రభుత్వాల మధ్య సామాన్య రైతులు నలిగి నాశనం అవుతున్నారంటూ ప్రవీణ్ పుల్లట కీలక వ్యాఖ్యలు చేసారు. ఇప్పటివరకు అభివృద్ధి చేసింది ఎంత? అసలు రాజధాని కోసం

## నిర్లక్ష్యాన్ని సహించం

- భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీటి అంశాల్లో నిర్లక్ష్యం కూడదు
- ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేయాలి
- కలెక్టర్లతో సమావేశం సందర్భంగా సీఎం రేవంత్ పలు సూచనలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్లతో సమావేశం సందర్భంగా సీఎం రేవంత్ పలు సూచనలు చేశారు. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. "జిల్లాలోని ప్రతి మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందే. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలి. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేయాలి. ప్రతి నియోజకవర్గానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలి. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించాలి" అని సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ల సదస్సులో తెలిపారు. అంతేకాక తాగునీటి సరఫరా విషయంలో జిల్లాల్లో వేసవి యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించాలన్నా రు. ఎక్కడా తాగు నీటి సమస్య రాకూడదని, ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.

## మోడీ చట్టంపై సుప్రీంకోర్టుకెక్కిన వైసీపీ

2

### పిటిషన్ దాఖలు..!

**అమరావతి-నవభూమిబ్యూరో:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కూడా తీసుకున్న వక్ఫ్ చట్టంపై ఏపీలో విపక్ష వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో వక్ఫ్ చట్టంలో ముస్లింలకు అభ్యంతరకరంగా ఉన్న పలు క్లాజుల్ని రద్దు చేసేలా కేంద్రాన్ని ఆదేశించాలని వైసీపీ తమ పిటిషన్ లో కోరినట్లు తెలుస్తోంది. ముస్లిం సమాజం యొక్క ఆందోళనలను పరిష్కరించడంలో వైఫల్యం, రాజ్యాంగ ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తూ, వక్ఫ్ బిల్లును సవాలు చేస్తూ తాము సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు వైసీపీ ఇవాళ ట్వీట్ చేసింది. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఆర్టికల్ 13, 14, 25 మరియు 26 లను ఉల్లంఘిస్తుందని పేర్కొంది. ప్రాథమిక హక్కులు, చట్టం ముందు సమానత్వం, మత స్వేచ్ఛ మతప రమైన వర్గాలు తమ సొంత వ్యవహారాలను నిర్వహించడానికి స్వయంప్రతిపత్తిని హామీ ఇచ్చే నిబంధనలు ఇందులో ఉన్నాయని తెలిపింది. %బాశ్రీంశీ =ఘు%  "సీఎం పీఠంపై ఎవరూ కన్నెత్తి చూడకూడదండి: ఇట్లు.. ముద్రగడ" సెక్షన్ 9 మరియు 14 కింద ముస్లిమేతర సభ్యులను చేర్చడం వక్ఫ్ సంస్థల అంతర్గత పనితీరులో జోక్యంగా పరిగణించాలని వైసీపీ కోరింది. ఈ నిబంధన బోర్డుల మతపరమైన లక్షణాన్ని, పరిపాలనా స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపింది. ఇంతకు మించిన వివరాలు బయటపెట్టలేదు. ఇప్పటికే సుప్రీంకోర్టులో వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, ఎంఐఎం, ఆప్ ఎంపీలతో పాటు తమిళనాడులో విజయ్, అలాగే పలు ముస్లిం సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై ఎల్లుండి సుప్రీంకోర్టు విచారణ జరపబోతోంది.

## సలేశ్వరం జాతరలో తొక్కిసలాట

- సలేశ్వరం జాతరలో అపశృతి.. తొక్కిసలాట, పలువురికి గాయాలు
- జాతర చివరి రోజు.. వారాంతంతో వేలాదిగా తరలి వచ్చిన భక్తులు
- చెప్పుల కురవ ప్రాంతంలో ఇరుకు మార్గం వద్ద తోపులాట
- పలువురికి తీవ్రగాయాలు..ఒకరి పరిస్థితి ఆందోళన కరం

2



**నాగర్ కర్నూలు-నవభూమిబ్యూరో**
తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లా నల్లమల అభయారణ్యంలో గల 'సలేశ్వరం లింగమయ్య జాతర' ముగిసింది. తెలంగాణ అమరనాథ్ యాత్రగా ప్రసిద్ధిగాంచిన ఈ వేడుకలో అపశృతి చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. నిన్న జాతర చివరి రోజు కావడం.. అలాగే వారాంతం కూడా కావడంతో వేలాదిగా భక్తులు ఆలయాన్ని దర్శించేందుకు పోటెత్తారు. ఈ క్రమంలోనే ప్రత్యేకంగా చెప్పుల కురవ ప్రాంతం దాటి వెళు_న్న ఇరుకు మార్గంలో భక్తులు ఒకరినొకరు నెట్టుకోవడంతో స్వల్ప తోపులాట జరిగిందని తెలుస్తోంది. ఈ ఘటనలో పలువురికి గాయాలు కాగా.. ఒక చిన్నారి తీవ్ర అస్వస్థతకు గురైనట్టు సమాచారం అందుతోంది. ఊపిరితిత్తుల సమస్యతో బాధ పడుతున్న ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించినట్టు చెబుతున్నారు. అంతే కాకుండా ఓ భక్తుడిపై పైనుంచి బండరాయి పడటంతో తలకు గాయమైందని వాపోతున్నారు. గాయపడిన వారికి చికిత్స అందించినట్టు వైద్యులు చెబుతున్నారు. తక్కువ సమయంలోనే అధిక సంఖ్యలో భక్తులు జాతరకు చేరుకోవడంతో ఈ పరిస్థితి సలేశ్వరం జాతరలో తొక్కిసలాట నెలకొందని చెబుతున్నారు. అయితే తగిన ఏర్పాట్లు లేకపోవడం వల్లే ఈ గందరగోళం



# కారులో ఆడుకుంటుండగా డోర్స్ లాక్.. ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతి



**చేవెళ్ల రూరల్,-నవభూమి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్దలో తీవ్ర విషాదం నెలకొంది. మామయ్య పెళ్లికి వచ్చి ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఇంటి బయట ఉన్న కారులో ఆడుకుంటుండగా లాక్ పడటంతో ఊపిరాడక అందులోనే ప్రాణాలు విడిచారు. వివరాల్లోకి వెళ్తే.. చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామానికి చెందిన కావలి వెంకటేశ్, జ్యోతి దంపతుల కుమార్తె తన్మయశ్రీ(5), షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన మహేందర్-ఉమారాణి దంపతుల కుమార్తె అభినయశ్రీ(4)ల మామయ్య తెలుగు రాంబాబు వివాహం ఈ నెల 30 న ఉండటంతో దామరగిద్దకు వచ్చారు. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఇద్దరు చిన్నారులు ఆడుకునేందుకు బయటకు వచ్చారు. ఈ క్రమంలో ఇంటి బయట పార్క్ చేసి ఉన్న తన మామయ్య కారులోకి ఎక్కారు. ఇద్దరు చిన్నారులు కారులోకి ఎక్కిన విషయాన్ని కుటుంబసభ్యులు ఎవరూ గమనించలేదు. ఈ క్రమంలోనే కారుకు లాక్ వేశారు. మధ్యాహ్నం 2 గంటలు అవుతున్నా చిన్నారులు కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతికారు. అనుమానం వచ్చి కారులో చూడగా ఇద్దరు చిన్నారులు అపస్మారక స్థితిలోకి వెళ్లి కనిపించారు. దీంతో కంగారుపడిపోయిన కుటుంబసభ్యులు చిన్నారులను వెంటనే చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వారిని పరీక్షించిన వైద్యులు.. చిన్నారులు అప్పటికే మృతిచెందారని నిర్ధారించారు. మామయ్య పెళ్లికి వచ్చి ఇద్దరు చిన్నారులు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

## స్నేహితుడిని కలిసేందుకు జైలు లోపలికి వెళ్లిన యువకులు.. తిక్క పని చివరికి..




**హైదరాబాద్-నవభూమి:** సోషల్ మీడియా వచ్చిన తర్వాత వెర్రి వేషాలు, వింత చేష్టలు ఎక్కువైపోతున్నాయి. ఫేమస్ అవ్వాలనే మోజులో పడి తిక్క పనులు చేస్తున్నారు. ప్రజల మధ్య కొంతమంది యువకులు బైక్ స్టంట్స్ చేస్తూ ఆ వీడియోలను యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిల్లో పోస్ట్ చేస్తుంటే.. మరికొంతమంది విచిత్రంగా ప్రవర్తిస్తూ నలుగురితో తిట్లు తింటున్నారు. అయితే ఇవన్నీ బోర్ కొట్టిన హైదరాబాద్ యువకులు కొత్తగా ట్రై చేసి చిక్కుల్లో పడ్డారు. వారు తీసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో భయంతో వణికిపోతున్నారు. హైదరాబాద్ నగరానికి చెందిన అహ్మద్ బిన్ హసన్ అల్ జాబ్రీ అనే యువకుడిని టాస్క్ ఫోర్స్ పోలీసులు ఓ కేసులో అరెస్టు చేశారు. కోర్టు రిమాండ్ విధించడంతో చంచల్ గూడ జైలుకు తరలించారు. ఈ క్రమంలో నిందితుడి స్నేహితులు అతన్ని కలవాలని అనుకున్నారు. ఈ మేరకు నిబంధనలు అనుసరించి ములాఖత్ అనుమతి తీసుకున్నారు. జైలు లోపలికి వెళ్లి అతనితో మాట్లాడారు. ఇందులో ఏముందని అనుకుంటున్నారా? ఇక్కడ ఉంది అసలు ట్విస్ట్. వారంతా జైలు నిబంధనలు ఉల్లఘించారు. జైలు సిబ్బంది కళ్లు కప్పి దొంగచాటుగా మొబైల్ ఫోన్ తీసుకెళ్లారు. సరదాగా స్నేహితుడి(ఖైదీ)తో మాట్లాడుకుని ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీంతో అది కాస్త వైరల్‌గా మారింది. జైలు ములాఖత్ గది వద్ద కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట నిఘా ఉన్నప్పటికీ వారంతా ఫోన్ ఎలా తీసుకెళ్లారంటూ నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. జైలు భద్రతా వ్యవస్థపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఘటనపై పోలీసులు ఇంకా ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం గమనార్హం.

## దారుణం.. మద్యం మత్తులో భార్యపై దాడి.. చివరికి ఏమైందంటే..




**సంగారెడ్డి-నవభూమి:** ఇటీవల కాలంలో భార్యాభర్తల బంధం నీటి బుడగల మారిపోయింది. వేదమంత్రాల నడుమ నిండునూరేళ్లు కలిసి ఉంటామని ప్రమాణం చేస్తూ ఆ వాగ్దానాన్నే మరచిపోతున్నారు. చిన్నచిన్న విషయాలకే గొడవ పడుతూ సంసారాన్ని నాశనం చేసుకుంటున్నారు. వివాహేతర సంబంధాలతో కొందరు, క్షణికావేశంలో మరికొందరూ, ఆస్తుల కోసం ఇంకొందరు భార్యభర్తల బంధాన్ని తృణప్రాయంగా తెంపుకుంటున్నారు. మరికొందరు అయితే విపరీత ధోరణితో ఏకంగా భాగస్వామినే కడతేరుస్తున్నారు.
తాజాగా అలాంటి ఘటనే సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్ద కంజర్లలో చోటు చేసుకుంది. మత్తుకు బానిసైన ఓ వ్యక్తి తన భార్యను హతమార్చాడు. రమేశ్(32) అనే వ్యక్తికి పెద్దకంజర్ల గ్రామానికి చెందిన ప్రమీల(25)తో రెండేళ్ల క్రితం వివాహం అయ్యింది. కొనాళ్లపాటు బాగానే సాగిన వారి సంసారంలో మెల్లిగా కలతలు మ్మొదలయ్యాయి. రమేశ్ మత్తుకు బానిసయ్యాడు. కూలినాలి చేసుకుంటూ వచ్చిన కాస్త డబ్బులతో మద్యం తాగుతూ జల్సా చేసేవాడు. కుటుంబ పోషణ కోసం డబ్బులు అడిగితే ప్రమీలను కొట్టేవాడు. మరికొన్నాళ్లకు ఆమెను అనుమానించడం మ్మొదలుపెట్టాడు. భర్త వేధింపులు భరించలేని సదరు మహిళ చివరికి పుట్టింటికి వెళ్లిపోయింది. కొన్నాళ్లపాటు ఒంటరిగా జీవించిన రమేశ్‌కు మళ్లీ భార్య కావాలని అనిపించింది. దీంతో పెద్దకంజర్ల గ్రామానికి చేరుకున్నాడు. తనతోపాటు రావాలని భార్యను కోరాడు. అయితే అందుకు ప్రమీల నిరాకరించింది. ప్రతి రోజూ తాగుతూ హింసించే భర్తతో ఉండలేనని తేల్చి చెప్పింది. మాటమాట పెరిగి వివాదం చెలరేగింది. దీంతో ప్రమీల తల్లి కవిత సైతం రమేశ్‌ను దూషించింది. కోపంతో రగిలిపోయిన అతను పక్కనే ఉన్న రోకలిబండతో వారిపై దాడి చేశాడు. తొలుత భార్యపై దాడి చేయగా.. ఆమె తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అడ్డుకోబోయిన అత్తపైనా దాడి తెగబడ్డాడు రమేశ్. దీంతో కవితకూ తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పార్క్ హయత్‌లో మంటలకు కారణం ఏంటంటే



**హైదరాబాద్-నవభూమి:** నగరం లోని పార్క్ హయత్‌లో ఈరోజు (సోమవారం) అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనపై డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వెంకన్న మాట్లాడుతూ.. పార్క్ హయత్ మొదటి ఫ్లోర్‌లో అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. స్పా రూమ్స్‌లో స్టీమ్ బాత్ చేసే ప్రాంతంలో ఈ అగ్ని ప్రమాదం జరిగిందని తెలిపారు. స్పా రూమ్స్ ఉడ్‌తో తయారు చేసి ఉందని.. అందుకే మంటలు అంటుకున్నాయని చెప్పారు. షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగి ఉండొచ్చని భావిస్తున్నామన్నారు. అగ్ని ప్రమాదం వల్ల మంటలతో పాటు పొగ దట్టంగా కమ్ముకుందని అన్నారు. పొగ దట్టంగా కమ్ముకోవడం వల్ల ప్రమాదం జరిగిన చోటుకు పార్క్ సిబ్బంది వెళ్లలేకపోయాం న్నారు. మాచారం అందించారన్నారు. వెంటనే ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేయడంతో పాటు పొగను కూడా కంట్రోల్‌లోకి తీసుకొచ్చామని తెలిపారు. అగ్నిప్రమాదంలో ఎవరికి ఎలాంటి అపాయం జరగలేదని తేల్చారు. అగ్ని ప్రమాదం సమయంలో ఆరో ఫ్లోర్లో హైదరాబాద్ సన్‌రైజర్స్ టీం ఉందన్నారు. పవర్ హెచ్చుతగ్గుదల వల్ల షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. పవర్ సప్లై విషయంలో జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కేబుల్స్ సరిచూసుకోవాలని పార్క్ సిబ్బందికి సూచించామని డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వెంకన్న పేర్కొన్నారు. కాగా.. ఈరోజు ఉదయం బంజారాహిల్స్‌లోని పార్క్‌హయత్ హోటల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన హోటల్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది కాసేపటికే మంటలను అదుపులోకి తీసుకొచ్చి.. పొగను కూడా కంట్రోల్‌లోకి తీసుకొచ్చారు. అయితే పార్క్ హయత్ హోటల్‌లోనే హైదరాబాద్ సన్‌రైజర్స్ టీం బస చేస్తోంది. దీంతో ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఫ్యాన్స్ ఒకింత ఆందోళన చెందారు. అయితే సన్‌రైజర్స్ టీం సురక్షితంగా ఉన్నట్లు హోటల్ సిబ్బంది చెప్పారు. అలాగే ప్రమాదం జరిగిన వెంటనే సన్‌రైజర్స్ బృందాన్న అక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది.

# దిమ్మదిరిగే ట్విస్ట్.. వెలుగులోకి లేడీ అఘోరీ మొదటి భార్య.. అసలు భాగోతం బట్టబయలు..!?



**హైదరాబాద్-నవభూమి:** సనాతన ధర్మ పరిరక్షణ, హిందూ దేవాలయాల్లో మసీదుల కూల్చివేత అంటూ.. గతకొంతకాలంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో హల్చల్ చేస్తున్న లేడీ అఘోరీ.. మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. తొలుత.. దిగంబరురాలిగా తెలంగాణలోని పుణ్యక్షేత్రాలను దర్శిస్తూ అందరి దృష్టిని ఆకర్షించిన లేడీ అఘోరీ.. ఆ తర్వాత సోషల్ మీడియాల్లో ఇంటర్వ్యూలతో టాక్ ఆఫ్ ది తెలుగు స్టేట్స్‌గా మారిపోయారు. ఆ తర్వాత.. ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకునే సమయంలో బట్టలు వేసుకుని రావాలని కోరితే ససేమిరా అంటూ రోడ్ల మీద రచ్చ చేసి.. వార్తల్లో నిలిచారు. మధ్య మధ్యలో అజ్ఞాతంలోకి వెళ్తూ.. అందరూ మర్చిపోయే సమయంలో మళ్లీ ప్రత్యక్షమవుతూ.. మసీదులను కూల్చేవేస్తాను, అడ్డొచ్చిన వాళ్లను అడ్డంగా నరికేస్తాను, సనాతన ధర్మాన్ని రక్షిస్తానంటూ సంచలన స్టేట్‌మెంట్లు ఇస్తూ పోలీసులకు కొరకరాని కొయ్యగా మారారు. మొదట్లో.. ఆమెను చూసి జనాలు లేడీ అఘోరిగానే భావించారు. కానీ ఆమె చేష్టలు చూసి కొంతమంది ఔత్సాహికులు.. తన బ్యాగ్రౌండ్ గురించి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఆమె అఘోరీనే కాదని కొంతమంది.. అసలు ఆమె ఆమెనే కాదు అతడు అని.. అతని పేరు అల్లూరి శ్రీనివాస్ అంటూ మరికొంత మంది.. ఇలా రకరకాల ఆరోపణలు గుప్పించారు. ఎవరెన్ని ఆరోపణలు చేసినా.. ఎన్నిసార్లు పోలీసులు అడ్డుకున్నా.. కారుతో సహా ఆమెను గాల్లోకి ఎత్తేసి పోలీస్ స్టేషన్లకు తరలించినా.. ఆమె మాత్రం తగ్గేదేలే అంటూ తనదైన తీరుతో వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. ఇదే క్రమంలో.. ఈ అఘోరీ ఓ కాలేజీ విద్యార్థినితో దర్శనమిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచింది. కొన్ని రోజులు ఆమె ఇంట్లో ఉండి.. ఆమెను వశపర్చుకుందంటూ ఆరోపణలు రాగా.. అదేమీ లేదు తానకు అఘోరీ మాత ఇష్టమంటూ ఆ యువతి చేసిన వ్యాఖ్యలు అందరినీ అవాక్కయ్యేలా చేశారు. ఈ జంటకు సంబంధించిన వీడియోలు, ఆడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో.. అఘోరీ విషయంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది.
ఇప్పటికే పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న అఘోరీపై తాజాగా ఓ యువతి సంచలన ఆరోపణలు చేసింది. తాను అల్లూరి శ్రీనివాస్‌ను జనవరి 1న వివాహం చేసుకున్నానని.. అయితే కేవలం 12 రోజుల వ్యవధిలోనే ఆయన వర్షిణి అనే మరో యువతిని పెళ్లి చేసుకున్నాడంటూ ఫ్యూజులవుటయ్యే ఆరోపణలు చేసింది. తాజాగా.. మీడియా ముందుకు వచ్చిన యువతి.. తాను ఉండగానే మరొకరిని ఎలా పెళ్లి చేసుకుంటారంటూ అఘోరీ అలియాస్ అల్లూరి శ్రీనివాస్‌ను ప్రశ్నించింది. అఘోరీ ఇలా ఎంతమంది ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటాడోనని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం ఇక్కడితో ముగియాలని.. అందుకే తాను ఈ విషయాన్ని బహిర్గతం చేస్తున్నానని స్పష్టం చేసింది. అఘోరీపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ, తెలంగాణ ప్రభుత్వానికి సదరు యువతి విజ్ఞప్తి చేసింది.
ఇదే క్రమంలో వారి పరిచయం గురించి వివరిస్తూ.. తొలుత భక్తితోనే అఘోరీని కలిశానని, ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారి వివాహానికి దారితీసిందని యువతి తెలిపింది. తామిద్దరూ కలిసి ఒక ఆశ్రమం స్థాపించి సేవ చేయాలని కలలు కన్నామని.. కానీ అఘోరీ తన మాటపై నిలబడకపోవడంతో అది సాధ్యపడలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే వర్షిణి విషయం బయటపడగా.. ఆమె గురించి ప్రశ్నిస్తే వర్షిణి తన కూతురని, తానే ఆమెకు గురువునని అఘోరీ చెప్పినట్లు పేర్కొంది. ఈ యువతి ఆరోపణలు ఇప్పుడు సర్వత్రా దుమారం రేపుతున్నాయి. ఈ తాజా ఆరోపణలు లేడీ అఘోరీ చుట్టూ ఉన్న వివాదాలను మరింత ముదిరేలా చేశాయి. ఈ విషయంపై పోలీసులు ఎలా స్పందిస్తారు.. చట్టపరమైన చర్యలు తీసుకుంటారా లేదో వేచి చూడాల్సి ఉంది. అయితే, ఈ ఘటన మాత్రం లేడీ అఘోరీ వ్యవహారంలో మరో కీలక మలుపుగా పరిణమించింది.

# మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడికి బిగ్ షాక్..
## మోసం చేశాడంటూ కంప్లైంట్, కేసు నమోదు..!




**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చిక్కుల్లో పడ్డారు. ఆయనపై పోలీసులు ఛీటింగ్ కేసు నమోదు చేశారు. విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్‌కు చెందిన సిబ్బందికి డబ్బులు చెల్లించడంలో మోసం చేశారంటూ యేసుబాబు అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రాజశేఖర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.
మర్రి రాజశేఖర్ రెడ్డిపై కేసు
తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్‌ఎస్ మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబానికి చిక్కులు ఎదురవుతూనే ఉన్నాయి. మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు, మల్కాజ్‌గిరి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. కళాశాల భూముల ఆరోపణలు, ఐటీ సోదాలు, హాస్టల్‌లో కెమెరాల వివాదాలు మల్లారెడ్డి కుటుంబాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగా.. తాజాగా మరో తలనొప్పి తయారైంది. డబ్బు చెల్లింపు విషయంలో మర్రి రాజశేఖర్ రెడ్డి తమను మోసం చేశారంటూ ఓ వ్యక్తి పోలీసులను ఆశ్రయించడంతో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వివరాల్లోకి వెళితే.. విజన్ ప్రాపర్టీ మేనేజ్మెంట్ సర్వీస్ అనే సంస్థతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన అరుంధతి హాస్పిటల్స్ కలిసి పని చేసింది. ఈ క్రమంలో అరుంధతి హాస్పిటల్‌కు 40 మంది సిబ్బందిని తమ సంస్థ నుంచి కేటాయించాలని విజన్ ప్రాపర్టీ మేనేజ్మెంట్ సర్వీస్‌కు చెందిన యేసు బాబుతో రాజశేఖర్ రెడ్డి ఒప్పందం కుదుర్చుకున్నారు.
ఈ 40 మంది సిబ్బందికి గాను రూ. 50 లక్షలు చెల్లించేందుకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అంగీకరించారు. ఒప్పందం ప్రకారం యేసుబాబు అరుంధతి ఆస్పత్రిలో విజన్ ప్రాపర్టీ మేనేజ్మెంట్ సర్వీస్‌కు చెందిన 40 మంది సిబ్బందిని విధుల్లోకి పంపించారు. అయితే, హాస్పిటల్ యాజమాన్యం ఇప్పటి వరకు విడతల వారీగా కేవలం రూ.30 లక్షలు మాత్రమే చెల్లించింది. మిగిలిన రూ. 20 లక్షల కోసం యేసుబాబు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని సంప్రదించగా ఆయన నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో విసిగిపోయిన యేసుబాబు పోలీసులను ఆశ్రయించి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిపై బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని కోరారు. యేసుబాబు ఫిర్యాదు మేరకు పోలీసులు సెక్షన్లు 316/2 మరియు 318(4) కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన.. ఇప్పుడు బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరి ఈ కేసు విషయంలో మర్రి రాజశేఖర్ రెడ్డి ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# రాజ్ కసిరెడ్డి కోసం గాలింపు

**(1వపేజీ తరువాయి)** వారు పేర్కొన్నారు. ఇక రాజ్ కసిరెడ్డి త్వరలోనే కలుగులో నుంచి బయటకు వస్తాడని వారు ధీమా వ్యక్తం చేశారు. తన ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి.. వేరే ఫోన్లను రాజ్ కసిరెడ్డి వాడుతోన్నారని గుర్తించినట్లు సిట్ అధికారుల చెప్పారు. మరోవైపు రాజ్ కసిరెడ్డి సిట్ విచారణకు హాజరుకాకుండా.. హైదరాబాద్‌లో తలదాచుకున్నట్లు వారు సందేహం వ్యక్తం చేస్తున్నారు. రాజ్ కసిరెడ్డి కోసం నిర్వహించిన దాడుల్లో మొత్తం 50 మంది అధికారులు పాల్గొన్నారు.
ఇక లిక్కర్ స్కాంలో అతడు కీలక పాత్ర పోషించినట్లు ఇప్పటికే ఏపీ సిట్ అధికారులు గుర్తించారు. సిట్ విచారణకు హాజరు కావాలంటూ ఏపీ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. వాటిని ఆతడు బేఖతరు చేసి.. తప్పించుకొన్ని తిరుగుతోన్నాడు. ఈ నేపథ్యంలో అతడి కోసం గాలింపు చర్యలను సిట్ అధికారులు తీవ్ర తరం చేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ 151 సీట్లను గెలుచుకొంది. దీంతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మార్కెట్‌లోని అప్పటి వరకు ఉన్న మద్యం బ్రాండ్లను పక్కన పెట్టి.. జే బ్రాండ్లను తీసుకు వచ్చారు. ఈ బ్రాండ్ల ద్వారా ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బ తింది. అంతేకాదు.. మద్యం విక్రయాలన్నీ డిజిటల్ పేమెంట్లలో కాకుండా.. నేరుగా నగదు చెల్లించి దుకాణాల్లో కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేశారు. ఈ వ్యవహారంపై తీవ్ర విమర్శలు సైతం వెల్లువెత్తాయి. ఇక 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ తర్వాత గతంలో జగన్ ప్రభుత్వం తీసుకు వచ్చిన జే బ్రాండ్లను రద్దు చేసి.. పూర్వం ఉన్న బ్రాండ్లను అందుబాటులోకి తీసుకు వచ్చింది. అయితే మద్యం కుంభకోణం కారణంగా.. వేలాది కోట్ల నగదు చేతులు మారినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ వ్యవహారంపై ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టింది. అందులోభాగంగా ఈ మద్యం కుంభకోణంతో ప్రమేయమున్న వారిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజ్ కసిరెడ్డి ఎవరికి చిక్కకుండా తప్పించుకొని తిరుగుతోన్నారు. దాంతో అతడి కోసం హైదరాబాద్‌లో గాలిస్తున్నారు.

# రహదారి రక్తసిక్తం

**(1వపేజీ తరువాయి)** చెట్టును ఢీకొట్టింది. దీంతో డ్రైవర్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. బాధితులను హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా, మృతులంతా నంద్యాల జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృత్యువాత పడ్డారు. రాపూరు తిక్కనవాటిక పార్క్ సమీపంలో ఓ ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న సురేశ్(26), అతని అత్త సరస్వతి(45) అక్కడికక్కడే మరణించారు. మద్యం మత్తు కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. ఇద్దరు వ్యక్తులు పూటుగా మద్యం సేవించి కారు నడిపి వారి మృతికి కారణం అయ్యారని తెలిపారు. ఈ మేరకు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మరోవైపు పొదలకూరులో ఒకరు, తడ సమీపంలో మరొకరు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందారు.
**మంత్రి దిగ్భ్రాంతి..** కాగా, కడప జిల్లా నడింపల్లి ప్రమాదంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సు, బొలేరో వాహనం ఢీకొని ముగ్గురు మృతి చెందటం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఘటనా స్థలంలో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు.

# గర్భిణీ అనూష హత్య కేసులో ఏసీపీ సంచలన విషయాలు వెల్లడి..

**విశాఖ-నవభూమి:** పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గర్భిణీ అనూషను భర్త గొంతు నులిమి హత్య చేసిన ఘటనలో ఏసీపీ అప్పలరాజు సంచలన విషయాలు వెల్లడించారు. జ్ఞానేశ్వర్, అనూష ప్రేమించుకున్నారని, 2022లో సింహాచలంలో ప్రేమ వివాహం చేసుకున్నారని ఆయన తెలిపారు. నిందితుడు హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు వెల్లడించారు అప్పలరాజు. అయితే అనూషను వదిలించుకోవాలని జ్ఞానేశ్వర్ కొన్నాళ్లుగా చూస్తున్నాడని, ఈ క్రమంలోనే పలు నాటకాలు ఆడినట్లు తెలిపారు.
తొలుత తనకు క్యాన్సర్ ఉందని, వేరే పెళ్లి చేసుకోవాలని అనూషపై జ్ఞానేశ్వర్ ఒత్తిడి చేసినట్లు ఏసీపీ పేర్కొన్నారు. ఆమె అంగీకరించకపోవడంతో మరికొన్నాళ్లకు మరో నాటకం ఆడాడని చెప్పారు. తనకు పెళ్లైనట్లు తల్లిదండ్రులకు తెలియదని, వారికి తెలిస్తే ఇద్దరినీ చంపేస్తారని అనూషకు చెప్పాడని తెలిపారు. అందుకే విడాకులు తీసుకుందామని మరోసారి ఒత్తిడి చేసినట్లు వెల్లడించారు. ఆ ప్రయత్నాలేవీ ఫలించకపోవడంతో అనూషను జ్ఞానేశ్వర్ గొంతు నులిమి హత్య చేసినట్లు ఏసీపీ అప్పలరాజు వెల్లడించారు.

## జోరందుకున్న గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పనులు

**(1వపేజీ తరువాయి)** భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే కొద్ది రోజుల క్రితం మంథని మండలంలో ఈ భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తయింది. దీంతో ప్రభుత్వం ఆ భూములను జాతీయ రహదారి అథారిటీకి అప్పగించగా నిర్మాణం ప్రారంభమైంది. %ూణ చాశ్రీంశీ =ఘు౦% ట్రంప్ మరో కొత్త నిబంధన.. బయటకు వెళ్తే అవన్నీ తీసుకెళ్ళాల్సిందే, లేదంటే జరిమానా, జైలుశిక్ష! జోరందుకున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులు మొదటి ప్యాకేజీలో భాగంగా 45 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసలు రహదారిని నిర్మించనున్నారు. జైపూర్ మండలం నర్సింగాపూర్, చెట్టుపల్లి, నాగారంలో ఫ్లైఓవర్లు, పోతారం దగ్గర గోదావరి నదిపై వంతెన, పుట్టపాకలో జంక్షన్, ఓడేడ్ వద్ద మానేరు పై వంతెన డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రస్తుతం మొదటి ప్యాకేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రెండేళ్లలో ఈ జాతీయ రహదారి మొదటి ప్యాకేజీ పనులు పూర్తి చేస్తామని చెప్తున్నారు.

## కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారుల మృతి

**(1వపేజీ తరువాయి)** డోర్ తీసేందుకు ప్రయత్నించినప్పటికీ అది రాలేదు. పెద్దవాళ్లను పిలిచేందుకు ఎంత ప్రయత్నించినప్పటికీ వీరి మాటలు బయటకు వినిపించలేదు. దీంతో కాసేపు కారులో ఊపిరి అందక ఇబ్బంది పడిన చిన్నారులు ఆ తరువాత ప్రాణాలు విడిచారు. అయితే చిన్నారులు కారులో వెళ్లి ఆడుకుంటున్న విషయాన్ని పెద్దలు మరిచిపోయారు. కాసేపటి చిన్నారులు ఇంకా రాలేదని వారు వెళ్లి కారులో చూడగా అప్పటికే ఇద్దరు చిన్నారులు కూడా కారులో విగతజీవులుగా పడి ఉన్నారు. వెంటనే వారిని హుటాహుటిన చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆ ఇద్దరు చిన్నారులు శ్వాస తీసుకోలేక ప్రాణాలు కోల్పోయారని వైద్యులు నిర్ధారించారు. ఇద్దరు చిన్నారులు ఒకేసారి మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ఏం జరిగింది అనే దానిపై ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏది ఏమైనా.. అమ్మమ్మ ఇంటికి వచ్చి ఆడుకుంటూ చిన్నారులు ఇలా కారులో ఊపిరాడక చనిపోవడం ఆ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## సలేశ్వరం జాతరలో తొక్కిసలాట

**(1వపేజీ తరువాయి)** జరిగిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మరెన్నడూ జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## మోడీ చట్టంపై సుప్రీంకోర్టుకెక్కిన వైసీపీ

**(1వపేజీ తరువాయి)** ఈ నేపథ్యంలో వైసీపీ పిటిషన్ ను కూడా వీటితో కలిపి సుప్రీంకోర్టు విచారించే అవకాశాలున్నాయి.

## భూసమీకరణ బూమరాంగ్?

**(1వపేజీ తరువాయి)** భూములు నిజంగానే అవసరమా? లేకపోతే అప్పు సంపాదించే వ్యూహంలో భాగమా ?అంటూ కూటమి ప్రభుత్వంపై సర్వే నిపుణుడు ప్రవీణ్ పుల్లట ప్రశ్నల వర్షం కురిపించారు. తద్వారా ప్రభుత్వం ఈసారి అవసరం లేకపోయినా భూసమీకరణకు వెళ్తోందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో ఈ వ్యవహారం రాబోయే రోజుల్లో మరింత రచ్చ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమరావతి కోసం 35 వేల ఎకరాలు త్యాగం చేసిన ఫేజ్ 1 రైతులు ఆనందంగా ఉన్నారా? ఇప్పుడు ఫేజ్ 2కి వెళ్తున్నారు.. పైగా రైతులే వచ్చి తీసుకోండి అని ఒత్తిడి చేస్తున్నారట.. ఇది కూటమి సర్కారుకు బూమెరాంగ్ అవుతుందేమో చూసుకోండి! ఏదేమైనా ప్రభుత్వాల మధ్య సామాన్య రైతులు నలిగి నాశనం అవుతున్నారు .%ా%గత ఎన్నికలకు ముందు అందరి కంటే ముందు కూటమి ఈసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రవీణ్ పుల్లట స్వయంగా పలు సర్వేలు నిర్వహించారు. అలాగే కచ్చితంగా కూటమి గెలిచే స్థానాలు, ఓడిపోయే సీట్లపైనా అంచనాలు వెల్లడించారు. ఇవన్నీ వాస్తవ పరిస్థితులకు దగ్గరగా ఉండటంతో ప్రవీణ్ పాపులారిటీ కూడా అంతే స్థాయిలో పెరిగింది. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా పలు అంశాలపై ఆయన ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తున్నారు.

## గోరంట్ల మాధవ్‌కు 14 రోజుల రిమాండ్

**(1వపేజీ తరువాయి)** పోలీసులు నెల్లూరు జైలుకు తరలించారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలపై ఆయనను అరెస్టు చేశారు. మాధవ్‌తో పాటు మరో ఐదుగురు నిందితులకు కూడా కోర్టు రిమాండ్ విధించింది.
వివరాల్లోకి వెళితే... వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ఎస్పీ కార్యాలయానికి తరలిస్తుండగా, మాధవ్ అడ్డుకోవడానికి ప్రయత్నించారు. గుంటూరులోని చుట్టుగుంట జంక్షన్ వద్ద తన కారును అడ్డుగా ఉంచి, కిరణ్‌కుమార్‌పై దాడికి యత్నించారు. ఈ ఘటనలో ఆయన పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని పోలీసులు తెలిపారు.
గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం, పోలీసులు మాధవ్‌ను ప్రత్యేక మొబైల్ కోర్టు జడ్జి ఎదుట హాజరుపరిచారు. మాధవ్ తరపున వాదించిన న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రిమాండ్‌ను తిరస్కరించాలని కోరారు, కానీ కోర్టు ఆ అభ్యర్థనను తోసిపుచ్చింది.
కోర్టు ఆవరణలో కూడా మాధవ్ దురుసుగా ప్రవర్తించారని సమాచారం. పోలీసులు కోర్టుకు తీసుకువచ్చిన సమయంలో ఆయన మీడియా ముందుకు వచ్చేందుకు నిరాకరించారు. ఎంపీగా పనిచేసిన నన్ను మీడియా ముందుకు తీసుకువస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ మంగళవారం 15 । ఏప్రిల్ । 2025





## బెంగాల్‌లోకి బంగ్లా ఉగ్రవాదం

**కోల్‌కతా-నవభూమి:** కొత్త వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పశ్చిమబెంగాల్‌లో హింస వెనుక బంగ్లాదేశ్‌కు చెందిన ఓ ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థ ప్రమేయం ఉన్నట్లు కేంద్ర అత్యున్నత నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతంలో బెంగాల్‌లో దాడులు చేసిన చరిత్ర జమాతుల్ ముజాహిద్దీన్ బంగ్లాదేశ్‌కు(జేఎంబీ) ఉంది. ప్రస్తుతం ఆ సంస్థ తిరిగి బెంగాల్‌పై పట్టు బిగిస్తున్నదని, ఏడు సరిహద్దు జిల్లాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నదని ఈ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా ఆ జిల్లాల్లోని మదర్సాల నుంచి యువకులను భారీగా జేఎంబీ నియమించుకుంటోందని చెబుతున్నాయి. ముర్షిదాబాద్, 24 పరగణాల జిల్లాల్లో మొదలైన అల్లర్ల వెనుక ఉన్నది ఈ సంస్థయేనని అంటున్నాయి. దీనివల్ల బెంగాల్ తీవ్రమైన శాంతిభద్రతల సమస్యను ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఇస్లామిక్ ఎజెండా కింద తాజాగా వక్ఫ్ ఆందోళనలను రగుల్చుతున్నదనే భయాందోళనలను నిఘా సంస్థలు వ్యక్తం చేస్తున్నాయి. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అల్లర్లు జరుగుతున్న ప్రాంతాల్లో ఆదివారం బిఎస్ఎఫ్ కు చెందిన 8కంపెనీల జవాన్లు, వెయ్యిమంది పోలీసులను మోహరించారు. ఇప్పటివరకు 150 మందిని అరెస్టు చేశారు. డీజీ స్థాయి నుంచి అదనపు ఎస్పీ స్థాయి వరకు.. కీలక పోలీసు అధికారులు పరిస్థితులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇదిలాఉండగా, అల్లర్ల తర్వాత దాదాపు 400 మంది హిందువులు ముర్షిదాబాద్, ధూలియన్ తదితర ప్రాంతాలను వదిలిపెట్టి భగీరథి నదిని దాటి పొరుగు జిల్లా మాల్దాకు పారిపోయినట్టు బెంగాల్ బీజేపీ చీఫ్ సువేందు అధికారి తెలిపారు.

## మీ వాట్సాప్ ఎప్పుడైనా హ్యాక్ కావొచ్చు..! యూజర్లకు కేంద్ర ప్రభుత్వం వార్నింగ్..!




**న్యూఢిల్లీ-నవభూమి:**మెటా యాజమాన్యంలోని ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్‌కు ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున యూజర్లు ఉన్నారు. భారత్‌లోనూ కోట్లాది మంది వాట్సాప్‌ని వాడుతున్నారు. భారత వాట్సాప్ యూజర్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. వాట్సాప్ కారణంగా మొబైల్ హ్యాకింగ్‌కు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది. వాట్సాప్‌లో బగ్‌ని గుర్తించినట్లు పేర్కొంది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఈ హెచ్చరికలు జారీ చేసింది. ప్రకారం.. వాట్సాప్ డెస్క్‌టాప్ వెర్షన్‌ను ఉపయోగిస్తున్న యూజర్లు సైతం డేంజర్‌లో ఉన్నారంటూ హెచ్చరికలు చేసింది. డెస్క్‌టాప్ కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లో వాట్సాప్‌ను నడుపుతున్న యూజర్లు.. డెస్క్‌టాప్ వెర్షన్ 2.2450.6 కంటే పాత వెర్షన్ వాడుతున్నట్లయితే ఆయా యూజర్ల సిస్టమ్స్ హ్యాకర్ల దాడికి గురయ్యే ప్రమాదం ఉంది పేర్కొంది. బగ్ కారణంగా, హ్యాకర్లు మీ డివైజ్‌ను వాట్సాప్ యాప్ సహాయంతో యాక్సెస్ చేసే ఛాన్స్ ఉందని తెలిపింది. వాట్సాప్ డెస్క్‌టాప్ అప్లికేషన్ సెక్యూరిటీ పరంగా బలహీనంగా ఉందని సెర్ట్ పేర్కొంది. ఇది ఫైల్ ఓపెనింగ్ ప్రాసెస్‌కు సంబంధించిందని.. ఎంఐఎంఈ రకం, ఫైల్ ఎక్స్‌టెన్షన్ మధ్య సరిపోలకపోవడం కారణంగా.. వాట్సాప్ కొన్ని అటాచ్‌మెంట్స్‌ని సరిగ్గా గుర్తించలేకపోతుందని.. ఈ టెక్నికల్ వీక్‌నెస్‌ని సద్వినియోగం చేసుకొని హ్యాకర్స్ మీ కంప్యూటర్లలోకి వైరస్‌ను చొప్పించే ప్రమాదం ఉందని పేర్కొంది.హ్యాకర్స్ సిస్టమ్స్‌కి పంపే ప్రమాదకరమైన ఫైల్స్ సాధారణంగానే కనిపిస్తాయని.. ఆ ఫైల్స్‌ని ఓపెన్ చేస్తే వెంటనే వ్యక్తిగత డేటా తస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుంది. అకౌంట్ హ్యాకింగ్ బారినపడే చాన్స్ ఉంటుందని చెప్పింది. వాట్సాప్ డెస్క్‌టాప్‌ని ఉపయోగించే వారంతా అప్లికేషన్‌ని అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఏవైనా గుర్తు తెలియని లింక్స్‌ని క్లిక్ చేయడం మానుకోవాలని, తెలియని నంబర్ల నుంచి వచ్చే సందేశాలకు రిప్లే ఇవ్వొద్దని.. ప్రతి అప్‌డేట్‌తో వెంటనే వాట్సాప్ అప్లికేషన్ కొత్త వెర్షన్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవాలని సెర్ట్ సూచించింది.

## అసోంలో రూ. 50వేల కోట్ల పెట్టుబడులకు అదానీ గ్రూప్ శ్రీకారం



**న్యూఢిల్లీ-నవభూమి:**'సెవెన్ సిస్టర్స్'గా పిలుచుకునే భారత ఈశాన్య రాష్ట్రాలకు ముఖద్వారం అసోం(అస్సాం) రాష్ట్రం. భూటాన్, బంగ్లాదేశ్ దేశాలతో అంతర్జాతీయ సరిహద్దులు కలిగి ఉన్న ఈ రాష్ట్రం హిమాలయ పర్వత సానువుల అందాలతో అలరారుతూ ఉంటుంది. అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ అసోంను ఆర్థికంగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఇటీవలి కాలంలో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ఇందులో భాగంగానే ఫిబ్రవరిలో 'అడ్వాంటేజ్ అస్సాం 2.0 వ్యాపార సదస్సునిర్వహించారు. తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి మంచి ఉపాధి అవకాశాలు కల్పించి రాష్ట్ర ప్రగతిలో పాలు పంచుకోవాలని వ్యాపార వేత్తలకు పిలుపునిచ్చారు. ఆ కార్యక్రమ ఫలాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా అందుతున్నాయి.'అడ్వాంటేజ్ అస్సాం 2.0' సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రసంగించిన అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ రాష్ట్రంలోని వివిధ రంగాలలో రూ. 50,000 కోట్లు పెట్టుబడి పెడతామని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు కార్యాచరణకు దిగారు. ఇందులో భాగంగా అస్సాం ముఖ్యమంత్రిని అదానీ కుమారుడు, సంస్థ డైరెక్టర్ జీత్ అదానీ కలిశారు. రాష్ట్రంలో రూ. 50,000 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనల అమలుపై చర్చించారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ తన ఎక్స్‌ఖాతాలో పోస్ట్ చేశారు. వివిధ రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి అదానీ గ్రూప్ ఇచ్చిన ప్రతిపాదనలు త్వరలో వాస్తవరూపం దాలుస్తాయని శర్మ చెప్పారు.'»#%AdvantageAssam%2 సమయంలో, అదానీ గ్రూప్ రూ. 50,000 కోట్ల పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. ఇందులో భాగంగా ఈరోజు నా సీనియర్ అధికారులతో పాటు అదానీ గ్రూప్ డైరెక్టర్ శ్రీ జీత్ అదానీ ఇంకా అతని బృందంతో లోతైన చర్చలు జరిపాం" అని సీఎం సదరు పోస్ట్‌లో వెల్లడించారు. "ఏరో-సిటీ, హోటళ్ళు, సిమెంట్ ప్లాంట్ ఇంకా కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో గణనీయమైన పెట్టుబడులకు సంబంధించి మేము సంతకం చేసిన అవగాహన ఒప్పందాలు త్వరలో ప్రారంభమవుతాయని ఆశిస్తున్నాము" అని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

## భార్యపై భర్త ఘాతుకం.. స్క్రూడ్రైవర్‌తో అతి కిరాతకంగా..

**న్యూఢిల్లీ-నవభూమి:**ఆ మహిళకు ఆడపిల్ల పుట్టిన తర్వాత వేధింపులు ఎక్కువ అయ్యాయి. కొడుకును కననందుకు ఆమెను ఇంటినుంచి పంపేశారు. డాక్యుమెంట్లు ఇస్తామని చెప్పి.. అత్తింటివారు ఆమెను ఇంటికి పిలిచారు. ఆమె ఇంటికి వెళ్లగా లోపల బంధించారు.

పెళ్లంటే బంధంలాగా కాకుండా ఓ అవసరంలాగా మారిపోయింది. భార్య కావచ్చు.. భర్త కావచ్చు.. ఆ అవసరం తీరుతున్నంత వరకే బంధంలో ఉంటున్నారు. లేదంటే నిర్ధాక్షణ్యంగా అవతలి వాళ్లను వదిలేస్తున్నారు. తాజాగా, ఓ భర్త తన భార్యను కట్నం కోసం వేధించాడు. ఆమెకు నరకం అంటే ఏంటో చూపించాడు. కూతురు పుట్టడంతో ఆ వేధింపులు మరింత పెరిగాయి. కొడుకు కావాలంటూ మరింత వేధించాడు. ఆఖరికి పుట్టింటికి పంపించాడు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. పుట్టింటికి పోయిన భార్య.. విడాకులకు అప్లై చేయటంతో .. భరణం ఇవ్వాల్సి వస్తుందని ఇంటికి పిలిచి మరీ అతి కిరాతకంగా దాడి చేశాడు. ఈ సంఘటన ఉత్తరాఖండ్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది.పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల మేరకు.. ఉత్తరాఖండ్‌కు చెందిన ఓ జంటకు 2022 నవంబర్ నెలలో పెళ్లయింది. పెళ్లయిన కొన్ని నెలలు వీరి కాపురం సజావుగానే సాగింది. తర్వాతి నుంచి అత్తింటి వారు తమ క్రూర బుద్ధిని బయటపెట్టారు. అదనపు కట్నం కోసం మహిళను వేధించసాగారు. ఆ మహిళకు ఆడపిల్ల పుట్టిన తర్వాత వేధింపులు ఎక్కువ అయ్యాయి. అడిగినంత డబ్బు ఇవ్వనందుకు.. కొడుకును కననందుకు ఆమెను ఇంటినుంచి పంపేశారు. పుట్టింటికి వెళ్లిపోయిన తర్వాత ఆమె విడాకుల కోసం అప్లై చేసింది. ఈ నేపథ్యంలోనే డాక్యుమెంట్లు ఇస్తామని చెప్పి.. అత్తింటివారు ఆమెను ఇంటికి పిలిచారు. ఆమె ఇంటికి వెళ్లగా లోపల బంధించారు.

## చల్లదనం కోసం క్లాస్ రూమ్ గోడలకు ఆవుపేడ పూసిన కాలేజీ ప్రిన్సిపాల్..



**న్యూఢిల్లీ-నవభూమి:**ఈమధ్య కాలంలో పల్లెటూర్లలో ఉండే ప్రజలు సైతం వేసవి కాలం వస్తుందంటే చాలు.. ఏసీలు కొనుగోలు చేస్తున్నారు. వారి వారి స్థోమతలను బట్టి ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లతో ఇళ్లను నింపేస్తున్నారు. పల్లెటూళ్లలోనే పరిస్థితి ఇలా ఉందంటే.. ఇక మోడ్రన్ సిటీల్లో నివసించే వారైతే ఏసీ లేనిదే ఇంట్లో ఒక్క నిమిషం కూడా లేనంతగా మారిపోతున్నారు. ఇదంతా మనకు తెలిసిందే. కానీ దేశ రాజధాని ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఓ కాలేజీ ప్రిన్సిపల్ మాత్రం.. తరగతి గదిలో పిల్లలు వేడికి తట్టుకోలేకపోతుంటే చూసి ఎవరూ ఊహించని పని చేశారు. ముఖ్యంగా ఆమె తన స్వహస్తాలతో ఆవుపేడ తీసుకు వచ్చి తరగతి గోడలకు పూశారు. ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్న ఈ వీడియోపై మనమూ ఓ లుక్కేద్దాం.ఢిల్లీ విశ్వవిద్యాలయం పరిధిలోని లక్ష్మీబాయి కళాశాలలో ఈ సంఘటన జరిగింది. ముఖ్యంగా ఆ కాలేజీలోని అనేక తరగత గదులకు ఎక్కువగా వెంటిలేషన్ లేదు. దీంతో ఎక్కువగా ఉక్కపోస్తుంటుంది. అసలే వేసవి కాలం కావడం.. అందులోనూ ఎండలు మండిపోతుండగా విద్యార్థులు, ఉపాధ్యాయులు నరకం చూస్తున్నారు. తరచుగా దీనిపై ప్రిన్సిపల్‌కు ఫిర్యాదులు కూడా వెళ్తున్నాయి. అయితే చల్లదనం కోసం ఆ గదిలో ఏ ఏసీయో, నాలుగైదు ఫ్యాన్లో పెట్టించమంటూ అంతా కోరారు. కానీ ప్రిన్సిపల్ ప్రత్యూష వత్సల మాత్రం ఆ గదని చల్లగా మార్చేందుకు సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఎవరూ ఊహించని విధంగా ఓ పని చేశారు.

ముఖ్యంగా ఎక్కువ మోతాదులో ఆవుపేడ తెప్పించి వాటిని బకెట్లలో వేశారు. ఆపై అందులో నీళ్లు కలిపి.. వేడిగా ఉండే బ్లాక్ సీలోని క్యాంటీన్ పైన ఉంటే తరగతి గదికి వెళ్లారు. బెంచీలు ఎక్కి మరీ ఆ పేడను గోడలకు పూశారు. అచ్చం రంగులు అద్దినట్లుగా అద్దారు. ఈ సమయంలోనే పలువురు దీన్ని వీడియోగా తీసి సోషల్ మీడియాలో పెట్టారు. ప్రస్తుతం ఇందుకు సంబంధిచిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈక్రమంలోనే దీనిపై ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. ఇలా ఆవు పేడ రాయడం వల్ల గది చాలా చల్లగా ఉంటుందని.. పురాతన కాలంలో ప్రజలంతా మట్టి గోడలకు ఇలాగే పేడ పూసేవారని కొందరు కామెంట్లు చేస్తుండగా.. మరికొందరేమో కాలేజీ గోడలపై ఇలా ఆవు పేడ రాయడం ఏంటంటూ ప్రశ్నిస్తున్నారు.

**అయితే ఇదే విషయాన్ని ప్రిన్సిపల్‌తో ప్రస్తావించగా..** అధ్యాపకుల పరిశోధన ప్రతిపాదనలో భాగంగానే ఈ పని చేసినట్లు చెప్పారు. గది గోడలకు ఆవుపేడ రాయడం వల్ల చాలా చల్లగా ఉంటుందని.. దానికి ఉష్ణోగ్రతను అడ్డుకునే సామర్థ్యం ఉంటుందని వివరించారు. కేవలం భారత దేశంలోని పల్లెల్లోనే కాకుండా ఆఫ్రికన్ కమ్యూనిటీల్లోని చాలా మంది ఇప్పటికీ ఆ పద్ధతిని ఫాలో అవుతున్నాయని చెప్పారు. అలాగే గతంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సైతం ఆవు పేడతో తయారు చేసిన పెయింట్‌ను ప్రారంభించినట్లు గుర్తు చేశారు. గోవు పేడ, గోవు మూత్రం వల్ల అనేక ఉపయోగాలు ఉంటాయని ఇప్పటికే రుజువైందన్నారు. ఆరోగ్యం కోసం, యాంటీ బయాటిక్ గాను వాడతారని చెప్పారు.

## పొలంలో ఉన్నది ఎర్ర చందనం చెట్టని రైతుకు తెలియదు.. ఇప్పుడు 5 కోట్ల విలువ..



**న్యూఢిల్లీ-నవభూమి:**అదృష్టం.. చెప్పడానికి నాలుగు అక్షరాల పదమైనా, కూలివాణ్ని కుబేరుణ్ని చేయగలదు. కుబేరుణ్ని కూడా నడి వీధిలో నిల్చోపెట్టగలదు. అంత శక్తి దాని సొంతం. అయితే అదృష్టాన్నే నమ్ముకుంటే.. జీవితం ముందుకు సాగదు. అదృష్టానికి పట్టుదల, ఓర్పు, కృషి కూడా అవసరం.. అలా పట్టుదల, ఓర్పుతో అదృష్ట లక్ష్మిని సొంతం చేసుకున్న ఓ రైతు కథే ఇది.. అందులో మన ఆంధ్రప్రదేశ్ వ్యక్తి సాయం ఉండటం మరో విశేషం.అనగనగా.. మహారాష్ట్రలోని యవత్మాల్ జిల్లా పుసద్ తాలూకాలోని ఖర్షీ గ్రామం. ఆ గ్రామంలో కేశవ్ షిండే అనే రైతు తన ఐదుగురు కొడుకులతో కలిసి నివశిస్తున్నారు. కేశవ్ షిండేకు ఆ గ్రామంలో 2.29 హెక్టార్ల భూమి ఉంది. ఆ భూమిలో పలు రకాల పంటలు పండిస్తూ.. వాటి ఆధారంగా జీవిస్తున్నారు. ఆ పొలంలో బావి, మామిడి సహా పది రకాల చెట్లు కూడా ఉన్నాయి. వీటి సంరక్షణ చూసుకుంటూ కేశవ్ షిండే కుటుంబం జీవిస్తోంది. అయితే అనుకోకుండా ఓ ఘటన జరిగింది.

**అనూహ్య ఘటన.. మారిన జాతకం**

వార్ధా - యవత్మాల్ - పుసద్ - నాందేడ్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ రైల్వే లైన్ కేశవ్ షిండే ఊరి మీదుగా వెళ్తోంది. అది కూడా ఆయన పొలం మీదుగా వార్ధా- నాందేడ్ రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. రైల్వే లైన్ ఏర్పాటు కోసం రైల్వే అధికారులు భూ సేకరణ మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే కేశవ్ షిండే పొలాన్ని కూడా రైల్వే అధికారులు సేకరించారు. అయితే ఇక్కడే ఒక అనూహ్య ఘటన జరిగింది. కేశవ్ షిండే దశ మారిపోయింది.

**అచ్చం 'పుష్ప' స్టైల్‌లో దర్జాగా ఎర్రచందనం స్మగ్లింగ్..**

కేశవ్ షిండే పొలంలో రైల్వేస్టేషన్ ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. దీంతో ఆయన పొలంలో ఎక్కువ భాగాన్ని రైల్వే సేకరించింది. అయితే కేశవ్ షిండే పొలంలో ఎర్రచందనం చెట్టు ఉన్న సంగతి అనుకోని విధంగా బయటపడింది. కేశవ్ షిండే పొలంలో మామిడి తోటలు, ఇతర పంటలు ఉండేవి. కానీ ఎర్రచందనం చెట్టు ఉందనే సంగతి ఊహించని విధంగా బయటపడింది. నిజానికి ఆ చెట్టు వారి పొలంలో ఏళ్ల తరబడిగా ఉన్నా.. వారికి ఆ విషయం తెలియలేదు.

**ఏపీ ఉద్యోగి ఎంట్రీ.. మారిన సీన్**

అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మూలంగా అది ఎర్రచందనం చెట్టు అని తెలిసింది. కేశవ్ షిండే రాత మారిపోయింది. రైల్వే లైన్ కోసం భూసేకరణ జరుగుతున్నప్పుడు.. కొంతమంది రైల్వే ఉద్యోగులు సర్వే కోసం కేశవ్ షిండే ఊరికి వచ్చారు. వారిలో ఏపీకి చెందిన రైల్వే ఉద్యోగి కూడా ఉన్నారు. ఆయనే ఈ విషయాన్ని గుర్తించి కేశవ్ షిండే కుటుంబానికి చెప్పారు. దీంతో షిండే ఫ్యామిలీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఆశ్చర్యంతో కూడిన ఆనందంలో ఆ ఫ్యామిలీ మునిగిపోయింది.పొలంలో రైల్వే లైన్ వెళుండటంతో కేశవ్ షిండే పొలానికి రైల్వే శాఖ పరిహారం అందించింది. అయితే తమ పొలంతో పాటుగా అందులో ఉన్న ఎర్రచందనం చెట్టు, మామిడి తోటలు, బావి, భూగర్భ పైప్‌లైన్‌కు కూడా పరిహారం చెల్లించాలని కేశవ్ షిండే, ఆయన కొడుకులు డిమాండ్ చేశారు. దీంతో ఎర్రచందనం చెట్టి ధరను లెక్కగట్టే పనిలో రైల్వే అధికారులు పడ్డారు. కేశవ్ షిండే పొలంలోని ఎర్రచందనం చెట్టు విలువ లెక్కగట్టాలని అటవీ శాఖకు లేఖ రాశారు. ఈ లోపు పొలంలో ఉన్న మామిడి చెట్లకు అధికారులు పరిహారం చెల్లించారు. అలాగే బావికి రూ.8 లక్షల రూపాయలు పరిహారం ఇచ్చారు. కానీ, భూగర్భ పైప్‌లైన్, ఎర్రచందనం చెట్టుకు ఎలాంటి పరిహారం అందలేదు. దీంతో కేశవ్ షిండే కుటుంబం 2014 నుంచి జిల్లా కలెక్టర్, అటవీ, రైల్వే, నీటి పారుదల శాఖల అధికారులను ఆశ్రయించారు. కానీ, ఎలాంటి పరిహారం అందకపోవటంతో 2024 అక్టోబర్ 7న హైకోర్టులో పిటిషన్ వేశారు.

**దశ తిరిగింది.. రైల్వే నుంచి కోటి డిపాజిట్**

ఈ కేసులో కేవలం ఏడాదిలోనే కేశవ్ షిండే కుటుంబం విజయం సాధించింది. ఎర్రచందనం చెట్టు పరిహారం కోసం కోటి రూపాయలు డిపాజిట్ చేయాలని రైల్వే శాఖను బాంబే హైకోర్టు ఆదేశించింది. కోటి రూపాయలను నాగ్‌పూర్ బెంచ్‌లో డిపాజిట్ చేయాలని.. ఇందులో నుంచి రూ.50 లక్షలు కేశవ్ షిండే విత్ డ్రా చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఏప్రిల్ 9న బాంబే హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేయగా.. రైల్వే శాఖ కోటి రూపాయలు డిపాజిట్ చేసింది.కేశవ్ షిండే పొలంలోని ఎర్రచందనం చెట్టు వయసు 100 ఏళ్లు ఉండొచ్చని అంచనా. ఇంకా ఈ చెట్టు విలువను నిర్ధారించలేదు. అయితే విలువను లెక్కగట్టడానికి ముందే కోటి డిపాజిట్ చేయాల్సి వచ్చింది. అయితే మార్కెట్ రేటు ప్రకారం కేశవ్ షిండే పొలంలోని ఎర్రచందనం చెట్టు విలువ దాదాపు రూ.5 కోట్లు ఉండొచ్చని అంచనా. ఏపీకి చెందిన ఓ ప్రైవేట్ ఇంజనీర్ ఈ విషయాన్ని కేశవ్ షిండే కుటుంబానికి తెలియజేశారు. ప్రస్తుతం ఈ ఎర్రచందనం చెట్టు ధరను నిర్ణయించేందుకు అటవీ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. చెట్టు ధరను నిర్ణయించిన తర్వాత, ఆ మొత్తాన్ని కేశవ్ షిండే కుటుంబానికి అందించనున్నారు. అయితే భూమికి పరిహారం ఇచ్చినప్పటి నుంచి ఈ మొత్తానికి వడ్డీ కూడా ఇవ్వాలని కేశవ్ షిండే కుటుంబం డిమాండ్ చేస్తోంది. ఇక కోర్టు కేసు కారణంగా కేశవ్ షిండే పొలంలో రైల్వే లైన్ పనులు నిలిపివేశారు.

## అమెరికా విమాన ప్రమాదంలో భారత సంతతి డాక్టర్ ఫ్యామిలీ మృతి.. ఎవరీ జాయ్ సైని?



**అమెరికా-నవభూమి:**అమెరికా ఇటీవల చోటుచేసుకుంటున్న వరుస విమాన, హెలికాప్టర్ ప్రమాదాలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. శుక్రవారం సీమెన్స్ కంపెనీ సీఈఓ కుటుంబం ప్రయాణిస్తోన్న హెలికాప్టర్ న్యూయార్క్‌లో కూలిపోయింది. ఆ మర్నాడే అదే న్యూయార్క్ నగరంలో ఓ చిన్న విమానం కూలి భారత సంతతికి చెందిన డాక్టర్, ఆమె కుటుంబ సభ్యులు సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మొత్తం ఆరుగురితో వెళ్తోన్న చిన్న ప్రైవేట్ విమానం న్యూయార్క్ రాష్ట్రంలోని కట్స్కిల్స్ సమీపంలో కూలిపోయింది. ఈ ఘటనలో వారంత మృతి చెందారు. పంజాబ్‌లో జన్మించి, అమెరికాలో స్థిరపడిన ప్రముఖ గైనకాలజిస్ట్ జాయ్ సైనీ..ఆమె భర్త డాక్టర్ మైకెల్ గ్రాఫ్, ఇద్దరు పిల్లలు మహిళా అథ్లెట్ కరీన్నా గ్రాఫ్, కుమారుడు జారెడ్ గ్రాఫ్, అతడి గర్ల్‌ఫ్రెండ్ అలెక్సియా కయుటాస్ డుఆర్టే, కరీన్నా ప్రియుడు జేమ్స్ సాంటోరోలు ఈ ఘటనలో చనిపోయారు.

ఈ కుటుంబం శనివారం ఉదయం వెస్ట్‌చెస్టర్ కౌంటీ ఎయిర్‌పోర్ట్ నుంచి మైకెల్ గ్రాఫ్ ప్రైవేట్ విమానంలో కొలంబియా కౌంటీకి బయలుదేరింది. గమ్యానికి 10 మైళ్ల దూరంలో కుప్పకూలింది. ప్రమాదం జరగడానికి ముందు పైలట్ మొదటి ల్యాండింగ్ ప్రయత్నం విఫలమైనట్టు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారం ఇచ్చాడు. అదే సమయంలో ఏటీసీ సిబ్బంది మూడు సార్లు "లో అల్టిట్యూడ్ అలర్ట్" పంపినా పైలట్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఎలాంటి డిస్ట్రెస్ కాల్ కూడా నమోదు కాలేదు. కానీ, కొద్దిసేపటి తర్వాత ఏటీసీతో సంబంధాలు తెగిపోయి.. ల్యాండింగ్ ప్రదేశానికి 16 కిలోమీటర్ల దూరంలో కూలిపోయింది. అది మట్టిలో కూరుకుపోయిన" స్థితిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ప్రతికూల వాతావరణమే కారణమా?

పైలట్ విజువల్ ఫ్లైట్ రూల్స్ కాకుండాఇన్‌స్ట్రుమెంట్ ఫ్లైట్ రూల్స్ ప్రకారం విమానం నడిపినట్టు భావిస్తున్నారు. ప్రతికూల వాతావరణం వల్ల విజిబిలిటీ తగ్గిపోయిందా? అన్న కోణంలో కూడా విచారణ జరుగుతోంది. ప్రమాదానికి గురైన ఈ విమానాన్ని ఏడాది కిందటే అమ్మినట్టు తెలుస్తోంది. అప్పట్లో దీనికి అధునాతన టెక్నాలజీతో కూడిన అప్‌గ్రేడ్ కాక్‌పిట్ ఏర్పాటు చేసి, %ఖీూూ% ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్టు సర్టిఫై చేశారు.పంజాబ్‌లో జన్మించిన జోయ్ సైనీ.. తన తల్లిదండ్రులు కుల్జీత్, గురుదేవ్ సింగ్‌లతో కలిసి అమెరికాకు వలస వెళ్లారు. పిట్స్‌బర్గ్ యూనివర్సిటీ నుంచి మెడిసిన్ డిగ్రీ అందుకున్నారు. ఆ సమయంలో మైకేల్ గ్రాఫ్, సైనీ కలుసుకున్నారు. అక్కడ మొదలైన వారి స్నేహం ప్రేమగా మారి పెళ్లి చేసుకున్నారు. పెల్విక్ సర్జరీలో నిపుణురాలిగా అమెకు మంచి పేరు ఉంది. బోస్టన్‌లో పెల్విక్ హెల్త్ అండ్ వెల్‌నెస్ పేరుతో ఆసుపత్రిని స్థాపించి.. మహిళల ఆరోగ్య సంరక్షణను ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారించారు. ఆమె భర్త మైకేల్ గ్రాఫ్ అమెరికాలో ప్రముఖ న్యూరో సర్జన్. పైలట్ కూడా అయిన ఆయనకు విమానాలు నడపడంలో అనుభవం ఉంది. వీరికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి. ప్రస్తుత ప్రమాదంలో పెద్దమ్మాయి, కొడుకు చనిపోయారు. చిన్న కుమార్తె అనికా గ్రాఫ్ ఇంటి వద్ద ఉండిపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదం వారి కుటుంబంలో తీరని విషాదం నింపింది.

## విడాకుల కేసుల్లో మధ్యవర్తిత్వమే మేలు



**న్యూఢిల్లీ-నవభూమి:** భార్యాభర్తల విడాకుల కేసుల్లో తొలుత మధ్యవర్తిత్వం జరపాలని, అది విఫలమయితేనే విచారణ వరకు వెళ్లాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి. నాగరత్న సూచించారు. శనివారం బెంగళూరులో 'భారత సమాజానికి కుటుంబమే పునాది' అన్న అంశంపై జరిగిన చర్చలో ఆమె ప్రసంగిస్తూ కుటుంబ న్యాయస్థానంలో కేసు విచారణకు రాక ముందే తప్పనిసరిగా మధ్యవర్తిత్వం జరగాలన్నారు. కోర్టులో తొలుత వాదనలు జరిగితే దంపతుల మధ్య దూరం మరింత పెరిగే ప్రమాదముందని అభిప్రాయపడ్డారు. అందువల్ల ఫ్యామిలీ కోర్టుల్లో శిక్షణ పొందిన నిపుణులు లేదా విశ్రాంత న్యాయమూర్తులు మధ్యవర్తులుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు సామాజిక, ఆర్థిక రంగాల్లో పురోగతి సాధించడం దాంపత్య జీవితాల విచ్ఛిన్నానికి కారణమవుతోందన్నది కేవలం అపోహ మాత్రమేనని అభిప్రాయపడ్డారు. అది ఏ మాత్రం సరికాదని చెప్పారు. గత పదేళ్లలో జరిగిన వివాహాల్లో సుమారు 40 శాతం విడాకులకు దారి తీశాయని ఇటీవలే ఒక సర్వేలో తేలిందని గుర్తు చేశారు. భార్యాభర్తలు ఒకరినొకరు అర్థం చేసుకోవాలని, ఒకరిపై మరొకరు గౌరవం కలిగి ఉండాలని చెప్పారు.

## ఉపాధి పథకంపై స్వతంత్ర సర్వే



**న్యూఢిల్లీ-నవభూమి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరును అంచనా వేసేందుకు స్వతంత్ర దర్యాప్తు సంస్థతో దేశవ్యాప్తంగా సమగ్ర సర్వే చేయించాలని పార్లమెంటరీ కమిటీ సూచించింది. మారుతున్న కాలానికి అనుగుణంగా అమలులో ఎదురవుతున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని పథకాన్ని పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి శంకర్ ఉలక నేతృత్వంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌పై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ ఈ మేరకు ఒక నివేదికను గతవారం పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఉన్న 100 పనిదినాలను 150కి పెంచాల్సిన అవసరం ఉందని కూడా కమిటీ సిఫారసు చేసింది.రోజుకు కనీసం రూ.400 ఆర్జించేలా వేతనాలను పెంచాలని కూడా సూచించింది. పథకానికి నిధుల కేటాయింపుల్లో స్తబ్దతపై కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. పథకం సక్రమంగా అమలవడానికి సామాజిక తనిఖీలు పెంచాలని కూడా నొక్కి చెప్పింది. పథకంలో ఆర్థిక అవకతవకలు, ఉపాధి కూలీల సంతృప్తి, వేతనాల చెల్లింపుల్లో జాప్యం, భాగస్వామ్యమవుతున్న తీరుపై సర్వేలో దృష్టి కేంద్రీకరించాలని కమిటీ పేర్కొంది. ఆధార్ వివరాలు సరిపోలకపోవడం లేదా చిన్నపాటి అక్షర దోషాల కారణంగా 2021-22లో సుమారు 50.31 లక్షల జాబ్‌కార్డులు తొలగించారని కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. తద్వారా అర్హులైన కూలీలకు ఉపాధి పనులు దక్కడంలేదని తెలిపింది. పథకం నుంచి కూలీలను అన్యాయంగా తొలగించకుండా వ్యవస్థను తీసుకురావాలని కూడా కమిటీ సూచించింది..

## కులగణన నివేదిక అమలుపై కంగారు లేదు



**న్యూఢిల్లీ-నవభూమి:**కులగణన నివేదికను శుక్రవారం కేబినెట్ స్వీకరించిదని, అమలు విషయంలో కంగారు లేదని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. బెంగళూరులో ఆయన మీడియాతో మాట్లా దుతూ.. నివేదికపై రాజకీయ విమర్శలు ఉన్నాయని, అమలు విషయంలో హడావుడి నిర్ణయాలు ఉండబోవన్నారు. వాస్తవ పరిస్థితుల ఆధారంగా అన్ని కులాలకు న్యాయం చేయదలిచామన్నారు. మంత్రులకు నివేదిక ప్రతులు చేరాయని, సమగ్రంగా అధ్యయనం చేసి ఈ నెల 17న చర్చించేందుకు ప్రత్యేక కేబినెట్ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఇదే విషయమై సీఎం సిద్దరామయ్య శనివారం బెళగావిలో మీడియాతో మాట్లాడుతూ.. నివేదిక స్వీకరించామని, 17న జరిగే కేబినెట్ తర్వాత స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటిస్తామన్నారు. ప్రస్తుతం బీసీలకు 32శాతం రిజర్వేషన్ ఉందని, నివేదిక సిఫారసు ప్రకారం 52 శాతానికి పెరగనుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఎస్సీలకు 17శాతం, ఎస్టీలకు 7శాతంతో కలిపి రిజర్వేషన్లు 75శాతానికి చేర్చాలని సిఫారసులు ఉన్నాయి. కాగా.. కులగణన నివేదికను రాష్ట్రంలో బలమైన సామాజికవర్గమైన వీరశైవలింగాయతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నివేదిక ప్రకారం రాష్ట్రంలో ముస్లింలు 75.25 లక్షల మంది ఉన్నారు. దీంతో ప్రస్తుతం 4 శాతంగా ఉన్న ముస్లిం రిజర్వేషన్ 8 శాతానికి పెరిగే అవకాశం ఉంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్ మంగళవారం 15 । ఏప్రిల్ । 2025
ఎడిట్ పేజీ


# కర్ణాటకలో ఐదేళ్ల చిన్నారిపై హత్యాచారం



**బెంగళూరు-నవభూమి:** ఇంటిముందు ఆడుకుంటున్న ఐదేళ్ల చిన్నారికి చాక్లెట్ ఆశచూపి అత్యాచారానికి పాల్పడ్డాడో మానవమృగం. అనంతరం ఎవరికైనా చెబుతుందనే భయంతో గొంతు నులిమి చంపేశాడు. ఆ తర్వాత పోలీసు కాల్పుల్లో హతమయ్యాడు. కర్ణాటక రాష్ట్రం హుబ్బళ్లి నగరంలో ఆదివారం జరిగిందీ ఘటన. కొప్పళకు చెందిన ఓ కుటుంబం ఉపాధి నిమిత్తం హుబ్బళ్లికి వలస వచ్చింది. చిన్నారి తండ్రి పెయింటర్. తల్లి గృహిణి. ఆదివారం ఉదయం తండ్రి పనికి వెళ్లగా, తల్లి ఇంట్లో పనిచేసుకుంటోంది. చిన్నారి ఇంటి బయట ఆడుకుంటుండగా, ఒక యువకుడు చాక్లెట్ ఆశ చూపి ఆమెను సమీపంలోని ఓ పాడుబడిన షెడ్డుకు తీసుకెళ్లాడు. అక్కడ అత్యాచారానికి పాల్పడి కిరాతకంగా హత్య చేశాడు. తల్లిదండ్రులు తమ ఇంటి సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి ఓ యువకుడు బాలికను ఎత్తుకెళ్లినట్టు గుర్తించారు. షెడ్డులో చిన్నారి శవమై కనిపించడంతో ప్రజా, కన్నడ, యువసంఘాలు పెద్ద ఎత్తున నిరసనకు దిగాయి. మరోవైపు, నిందితుడిని బిహార్‌కు చెందిన రితేశ్‌కుమార్‌గా గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకునేందుకు యత్నించారు. అతడు తప్పించుకునే ప్రయత్నంలో ఎదురు దాడికి దిగగా పోలీసులు కాల్పులు జరిపారు. రితేశ్‌కుమార్ ఛాతీలోకి బుల్లెట్ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనలో ఎస్ఐ, ఇద్దరు సిబ్బంది గాయపడ్డారు.



## హస్తం-బీజేపీ.. పటేల్ పంచాయితీ

స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను సొంతం చేసుకోవడానికి బీజేపీ ఆరాటపడుతున్నది. ఆ దేశభక్తునికి మతం మకిలి అంటించే ప్రయత్నం చేస్తున్నది. ఇంతకాలం తనకేమీ పట్టనట్టు వ్యవహరించిన కాంగ్రెస్.. పటేల్ తమవాడేనని కొత్త రాగం ఎత్తుకుంది. పటేల్ స్ఫూర్తితో మతతత్వంపై పోరాటం చేస్తామని ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన పార్టీ వర్కింగ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో కాంగ్రెస్ ప్రకటించింది. దేశం కోసం సర్వస్వం త్యాగం చేసి పోరాడిన వీరులను, వారి విజయాలను స్ఫూర్తిదాయక చరిత్ర నుంచి అపహరించి తమ ఖాతాల్లో వేసుకోవడానికి పథకం ప్రకారం ఈ రెండు ప్రధాన జాతీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. అందరివాడైన గాంధీజీని తమవాడేనని చెప్పుకొంటూ చెలామణి అవుతున్న కాంగ్రెస్ దారిలో స్వాతంత్ర్య ఉద్యమంలో ఏ పాత్రలేని బీజేపీ అమరులైన స్వాతంత్ర్య ఉద్యమకారులను ఒక్కొక్కరిని తన వైపు లాక్కుంటున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకు పోరాడిన వీరులంతా ఈనాటి కాంగ్రెస్, బీజేపీలకు ఏ మాత్రం సంబంధం లేని వాళ్లు. ఎందుకంటే స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ యథాతథంగా లేదు. ఎన్ని ముక్కలైందో ఆ పార్టీ వారికే తెలియదు. ఇవాళ కనిపిస్తున్న కాంగ్రెస్ అందులో ఓ ముక్క. ఇక బీజేపీ 1951లో భారతీయ జన్ సంఘ్ (దీపం గుర్తు)గా ప్రారంభమై, 1977లో జనతా పార్టీలో విలీనమై, తిరిగి 1980లో భారతీయ జనతా పార్టీగా అవతరించింది. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి, పటేల్ గతించిన 1950 నాటికి ఆ పార్టీ పుట్టనే లేదు. స్వాతంత్ర్యానికి ముందు కాంగ్రెస్ ఒక పార్టీ కాదు. ఒక విశాల ఐక్య వేదిక. కాంగ్రెస్ అంటేనే సభ లేదా సమావేశమని అర్థం. అందులో అందరూ ఉన్నారు. అందుకే స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్‌ను రద్దు చేయమని గాంధీజీ అన్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రావడంతోనే కాంగ్రెస్ చిరస్మరణీయ పాత్ర ముగిసింది. 1952 తొలి లోక్‌సభ సాధారణ ఎన్నికల నాటికి కాంగ్రెస్ అధికారం కోసం రంగంలోకి దిగిన ఫక్తు రాజకీయ పార్టీగా అవతరించింది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ తమ పూర్వీకులను మరచిపోయి చాలా కాలమైంది. మాజీ ప్రధాని వాజపేయి, ఉక్కు మనిషిగా పేరు తెచ్చుకున్న లాల్ కృష్ణ అద్వాని అతిరథ మహారథులే అయినా, బీజేపీని తొలిసారిగా కేంద్రంలో అధికారంలోకి తెచ్చినవారే అయినా ప్రస్తుత కమలం నేతలు వారిని పట్టించుకోవడం మానేశారు. మోదీ-షా పూజల్లో పునీతులు అవుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన స్వాతంత్ర్యోద్యమ నేతలు, త్యాగధనులు ప్రజా నాయకులు ఎందరో ఉన్నా కేవలం ఇందిరమ్మ, రాజీవ్ నామస్మరణలోనే ఆ పార్టీకి చెందిన నేటి నేతలు తరిస్తున్నారు. చివరికి నెహ్రూను కూడా మర్చిపోయారు. బీజేపీ అంటే మోదీ- షా, కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ, రాజీవ్.. ఇదీ నేటి జాతీయ రాజకీయ ముఖచిత్రం. ఈ రెండు పార్టీలకు పటేల్ ఉన్నట్టుండి ఆరాధ్యుడు అయిపోయారు. హిందూత్వ లౌకిక రాజకీయాలతో దేశం సైద్ధాంతికంగా నిలువునా చీలిపోతున్న ఈ సందర్భంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పటేల్ భుజంపై తుపాకీ పెట్టి కాల్చాలని చూస్తున్నాయి. పటేల్‌ను ఎవరైనా అభిమానించవచ్చు. ఆరాధించవచ్చు. కానీ, ఒక మతానికి ప్రతినిధిగా, పరిరక్షకునిగా వక్రీకరించి చూపడం పటేల్‌ను అవమానించడమే. దురదృష్టం ఏమిటంటే.. బీజేపీ ప్రత్యక్షంగా, కాంగ్రెస్ పరోక్షంగా అదే పని చేస్తున్నాయి. వాస్తవానికి పటేల్ తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించారు. జునాగఢ్, హైదరాబాద్ పాలకులు ఒకవేళ హిందువులై ఉండి, విలీనానికి వ్యతిరేకించినా పటేల్ అదే పని చేసేవారు. గాంధీజీ హత్యానంతరం బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌నూ కేంద్ర హోం మంత్రిగా పటేల్ నిషేధించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 559 సంస్థానాలు నయానో, భయానో దేశంలో విలీనమయ్యాయి. కశ్మీర్ సమస్య జటిలం కాగా జునాగఢ్, హైదరాబాద్ సంస్థానాలు విలీనం కాకుండా మొరాయించాయి. అప్పుడు ఉప ప్రధానిగా, హోం మంత్రిగా ఉన్న పటేల్ వరుసగా ఒక్కొక్క సంస్థానాన్ని దండోపాయంతో దారికి తెచ్చుకుని 1948 నాటికి దేశంలో విలీనం చేశారు. మరీ కొరకరాని కొయ్యగా మారిన నిజాంను లొంగదీసుకోవడానికి హైదరాబాద్ నాలుగు వైపుల నుంచి భారత సైన్యాలు దాడి చేశాయి. అది సైనిక చర్య. కానీ, పోలీస్ చర్యగా పేరు పడింది. నాటి ప్రధాని నెహ్రూకు గాని, రక్షణ మంత్రి బల్దేవ్‌సింగ్‌కు గాని ఈ విజయంలో వాటా దక్కలేదు. ప్రధాని అధ్యక్షతన క్యాబినెట్ ఆమోదం, సైన్యాలకు రక్షణ మంత్రి ఆదేశం లేకుండా సైనికచర్య సాధ్యమయ్యేదేనా? జునాగఢ్ (గుజరాత్), హైదరాబాద్ సంస్థానాల్లో పాలకులు ముస్లింలు. మెజార్టీ ప్రజలు హిందువులు. ప్రజామోదం లేని నిరంకుశ రాజ్యాధికారాలను కూలదోసిన వీరునిగా కంటే ముస్లిం పాలనను అంతమొందించిన హిందూ త్వ నాయకునిగా పటేల్‌ను స్థిరపరచడంలో గుజరాత్‌లో బీజేపీ విజయం సాధించింది. గుజరాత్‌లోని సర్దార్ సరోవర్ వద్ద ఏకంగా 182 మీటర్ల ఎత్తైన పటేల్ మహా విగ్రహాన్ని ప్రతిష్ఠించింది. ఇంతకాలం పటేల్‌ను పట్టించుకోని కాంగ్రెస్ ఇప్పుడు కండ్లు తెరిచింది. మొన్నటి అహ్మదాబాద్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ పటేల్ తమవాడని చెప్పి, ఒప్పించడానికి చాలా కష్టపడ్డారు. నెహ్రూ-పటేల్ మధ్య బీజేపీ ప్రచారం చేస్తున్నట్టుగా విభేదాలు లేవని అన్యోన్యంగా ఉండేవారని చెప్పుకొచ్చారు. పటేల్‌కు తామే వారసులమని బీజేపీ చెప్పుకోవడాన్ని ఖండించారు. వాస్తవానికి పటేల్ 1947-50 మధ్యకాలంలో నెహ్రూ మంత్రివర్గంలో ఉప ప్రధాని, హోం మంత్రి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు. కనుక ఆయన్ను కాంగ్రెస్ ఎప్పుడో సొంతం చేసుకోవాల్సింది. కానీ, మర్చిపోయారు. విశేషమేమిటంటే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ ప్రధానులుగా ఏలిన కాలంలో భారతరత్న పురస్కారానికి పటేల్ నోచుకోలేదు. 1975 ఆయన శత జయంతి సంవత్సరం. అప్పటి ప్రధాని ఇందిరమ్మ ఆ సందర్భంలోనైనా ప్రకటించి ఉంటే బాగుండేది. పటేల్ గతించిన నాలుగు దశాబ్దాల తర్వాత 1991లో పటేల్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించి నాటి ప్రధాని పీవీ పుణ్యం కట్టుకున్నారు. 1975-77 ఎమర్జెన్సీ కాలంలో అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న దేవకాంత బారువ 'ఇండియా ఈజ్ ఇందిర, ఇందిర ఈజ్ ఇండియా' అని ఏ ముహూర్తంలో అన్నారో కానీ, తదాదిగా ఇందిరమ్మ, రాజీవ్.. నేడు సోనియమ్మ, రాహుల్. కాంగ్రెస్ అంటే ఇంతే. ఇదే అదనుగా బీజేపీ చాణక్యం ప్రదర్శించి పటేల్‌ను తన వైపు లాగేసుకుంది. కాంగ్రెస్ నేతలకు పటేల్ అవసరం చేతులు కాలాక తెలియవచ్చింది. తమపై బీజేపీ చల్లుతున్న బురద నుంచి తప్పించుకోవడానికి పటేల్ వెనుక దాక్కోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. అహ్మదాబాద్ ప్రకటన అంతరార్థం అదే. పటేల్‌ను ఎవరైనా అభిమానించవచ్చు. ఆరాధించవచ్చు. కానీ, ఒక మతానికి ప్రతినిధిగా, పరిరక్షకునిగా వక్రీకరించి చూపడం పటేల్‌ను అవమానించడమే. దురదృష్టం ఏమిటంటే.. బీజేపీ ప్రత్యక్షం గా, కాంగ్రెస్ పరోక్షంగా అదే పని చేస్తున్నాయి. వాస్తవానికి పటేల్ తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించారు.

# రాష్ట్రీయ స్వయంసేవక సంఘానికి అతిపెద్ద సైద్ధాంతిక విరోధి అంబేద్కర్





ఏప్రిల్ 14, 2025 న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ (అంబేద్కర్ జయంతి లేదా భీమ్ జయంతిగా జరుపుకుంటారు) 135వ పుట్టినరోజు. అయితే, ప్రపంచంలోనే అతిపెద్ద సుదీర్ఘకాలంగా ఉన్న అతిపెద్ద ఫాసిస్ట్ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ యొక్క రాజకీయ సాధనమైన భాజపా నేతృత్వంలోని ప్రభుత్వంలో ప్రజలు అంబేద్కర్ జయంతిని జరుపుకుంటుండగా, నేడు భారతదేశం పూర్తి స్థాయి ఫాసిస్ట్ పాలనగా మారింది. నేడు, ఆర్ఎస్ఎస్ ఫాసిజాన్ని వ్యతిరేకిస్తున్న వారు, అంబేద్కర్ ని జీవితకాలంలో ఆయనను తీవ్రంగా వ్యతిరేకించిన వారు కూడా, అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలోని నిబంధనలను తమ రక్షణ యంత్రాంగంగా మరియు ఫాసిస్ట్ వ్యతిరేక పోరాటంలో 'చివరి అస్త్రం'గా కోరుకుంటున్నారు. 1953లో రాజ్యసభ సమావేశంలో హిందూ కోడ్ బిల్లును వ్యతిరేకిస్తూ విసుగు చెందిన అంబేద్కర్, తాను రూపొందించిన రాజ్యాంగం పట్ల తన అసమ్మతిని వ్యక్తం చేస్తూ బహిరంగంగా ఇలా అన్నారు: "ప్రజలు ఎల్లప్పుడూ "ఓహ్ నువ్వే రాజ్యాంగ నిర్మాతవి" అని నాతో అంటారు. నా సమాధానం ఏమిటంటే నేను ఒక మోసగాడిని. నన్ను ఏమి చేయమని అడిగారో, నేను నా ఇష్టానికి వ్యతిరేకంగా చాలా చేశాను... దానిని తగలబెట్టే మొదటి వ్యక్తిని నేనే అని చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నాకు అది వద్దు. అది ఎవరికీ సరిపోదు."ఈ ప్రకటన ద్వారా, రాజ్యాంగ రచయిత అయినప్పటికీ, అంబేద్కర్, రాజ్యాంగంలోని గణతంత్ర వాగ్దానాలకు మరియు కుల పీడిత భారతీయ సమాజం యొక్క నిర్దిష్ట వాస్తవాలకు మధ్య ఉన్న పెద్ద అంతరాన్ని గురించి తన తీవ్రమైన ఆందోళనలను పంచుకున్నారు. ఈ ప్రకటన ద్వారా, అంబేద్కర్ తన జీవితాంతం పోరాడిన భారతదేశంలోని శ్రామిక మరియు అణచివేతకు గురైన ప్రజలకు వ్యతిరేకంగా ఆస్తిపరులైన ధనిక వర్గం యొక్క ప్రయోజనాలను కాపాడటం వైపు రాజ్యాంగం యొక్క ప్రధాన దృక్పథాన్ని కూడా ఆయన ఎత్తి చూపారు. అయినప్పటికీ, సమీప భవిష్యత్తులో రాజ్యాంగంలో ఉన్న ప్రజాస్వామ్య స్వేచ్ఛలు మరియు హక్కులను కోల్పోయే అవకాశం ఉందని ఆయన భయపడ్డారు. మరియు నేడు, అంబేద్కర్ లేవనెత్తిన ఆ సంఘటనను మరియు హిందూత్వ ఫాసిస్టుల ప్రతిబెదిరింపు చర్యను ఇప్పుడు అన్ని ఫాసిస్ట్ వ్యతిరేక వర్గాలు అంబేద్కర్ శ్రమతో చేర్చిన రాజ్యాంగంలోని నిబంధనలను ఉటంకిస్తూ సవాలు చేస్తున్నాయిబీ వ ం రి య ం ం ప్రశ్నిస్తున్నాయి. 1920ల మధ్యలో యూరప్‌లోని ఫాసిస్ట్ సంస్థలతో కలిసి స్థాపించబడిన ఆర్ఎస్ఎస్, మనుస్మృతి ఆధారిత సనాతన ధర్మాన్ని దళితులు మరియు మహిళలను మానవాతీతంగా చూసే మార్గదర్శక సిద్ధాంతంగా తీసుకుని తన హిందూత్వ దాడిని ప్రారంభించినప్పుడు, 1927 డిసెంబర్ 25న మహద్ సత్యాగ్రహంలో " తోటి మానవులను అంటరానివారిని చేసిన బానిసత్వ బైబిల్"గా వర్ణించిన మనుస్మృతిని వ్యంగ్యంగా బహిరంగంగా తగలబెట్టడానికి ముందుకు వచ్చింది డాక్టర్ అంబేద్కరే. 1950లో భారతదేశం గణతంత్ర రాజ్యంగా రాజ్యాంగం లో రూపొందించిన తరువాత ,అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించిన భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించినప్పుడు, రెండు దశాబ్దాల క్రితం అంబేద్కర్ తగలబెట్టిన అదే మనుస్మృతిని భారత రాజ్యాంగంగా ప్రతిపాదించడానికి ఆర్ ఎస్ ఎస్ ఎటువంటి సంకోచం చూపలేదు. హిందూ మతంలో స్త్రీ -పురుష సమ లింగ న్యాయం లేకపోవడంపై తీవ్ర ఆందోళనల కారణంగా, హిందూ మహిళలకు విడాకులు తీసుకునే హక్కు మరియు పూర్వీకుల ఆస్తిపై వారసత్వ హక్కును ఇచ్చే హిందూ కోడ్ బిల్లును అంబేద్కర్ రూపొందించినప్పుడు, భయపడిన ఆర్ఎస్ఎస్ 1949 డిసెంబర్ 12న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో డాక్టర్ అంబేద్కర్ దిష్టిబొమ్మను దహనం చేసింది. భారతదేశ కుల వ్యవస్థకు ప్రాణాంతక శత్రువుగా, భారతదేశంలోని అత్యంత అణచివేతకు గురైన అంటరానివారు మరియు నిమ్న కులాల వర్గాలకు, శ్రామిక మరియు శ్రమజీవులలో అధిక శాతం మందికి తిరుగులేని నాయకుడిగా డాక్టర్ అంబేద్కర్ ముందున్నారు. మహిళా సాధికారత మరియు స్త్రీ-పురుష లింగ సమానత్వం పట్ల ఆయన అత్యంత అంకితభావంతో ఉన్నారు. ఆర్ఎస్ఎస్ యొక్క 'సాంస్కృతిక జాతీయవాదం' భారత దేశాన్ని మనుస్మృతి ఆధారిత బ్రాహ్మణీయ కులతత్వానికి పర్యాయపదంగా గుర్తించినప్పటికీ, అంబేద్కర్ ప్రకారం, మను స్మృతి,నియమావళి మరియు బ్రాహ్మణిజం రెండూ తోటి మనుషులనుఅంటరానివారు గానూ మరియు మహిళల జీవితాన్ని జంతువుల కంటే దారుణంగా మార్చాయి. అణగారిన కుల ప్రజలను మోసం చేసే లక్ష్యంతో నేడు హిందూత్వ నాయకులు అంబేద్కర్‌ను తమ సొంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, అంబేద్కర్ ఎప్పుడూ కుల ఆధారిత బ్రాహ్మణీయ హిందూ మతంతో రాజీ పడలేదనేది చారిత్రక వాస్తవం, దీనిని ఆయన "నిజమైన కుల భయానక గది"గా నిర్వచించారు. అంబేద్కర్ దృష్టిలో, కుల ఆధారిత హిందూత్వ దేశం ముస్లింలను అవమానించడం మరియు వారిని దేశ ప్రధాన శత్రువుగా లక్ష్యంగా చేసుకోవడం అంటే, రెండుసార్లు జన్మించిన (ద్విజులు) బ్రాహ్మణ కులాలు దళితులపై మరియు మహిళలతో సహా అన్ని అణగారిన వర్గాలపై ఆధిపత్యం చెలాయించే పరిస్థితి ఉన్నది. అందువల్ల, ఆయన ఇలా పేర్కొన్నారు: "హిందూ రాజ్యం వాస్తవమైతే, అది నిస్సందేహంగా ఈ దేశానికి అతిపెద్ద దురదృష్టం అవుతుంది. హిందువులు ఏమి చెప్పినా, హిందూ మతం స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావానికి ముప్పు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉంది. ఎటువంటి పరిస్థితుల్లోనూ హిందూ రాజ్యాన్ని స్థాపించకుండా నిరోధించాలి."అంబేద్కర్ హిందూ రాజ్య ప్రమాదం గురించి హెచ్చరించినప్పుడు, రాజకీయ ప్రధాన స్రవంతిలో హిందూత్వ ఆకర్షణ నేడు ఉన్నంత బలంగా లేదు. నేడు స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా, 1930లో మరియు 1940లలో, బ్రిటిష్ వ్యతిరేక పోరాటం ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడు, స్వాతంత్ర్య పోరాటాన్ని పూర్తిగా మోసం చేయడం మరియు ముస్లింలను దేశ ప్రధాన శత్రువుగా విమర్శించడం, అధికార బదిలీ తర్వాత రాజకీయ పరిణామాలలో ఆర్ఎస్ఎస్ పాత్ర కారణంగా ఆర్ఎస్ఎస్ విశ్వసనీయత క్షీణించింది. అయితే, ఇప్పుడు పరిస్థితి ప్రాథమికంగా భిన్నంగా మరియు చాలా ప్రమాదకరంగా ఉంది. నేడు, అసంఖ్యాక బహిరంగ మరియు రహస్య సంస్థల ద్వారా సంఘ్ పరివార్‌ను నడిపిస్తున్న ఆర్ ఎస్ ఎస్ , దేశ రాజకీయ-ఆర్థిక మరియు సాంస్కృతిక రంగాలలో లోతుగా పాతుకుపోయిన హిందూత్వ ఫాసిస్ట్ సామ్రాజ్యాలతో భారతీయ సమాజంలోని మొత్తం స్థూల మరియు సూక్ష్మ ప్రదేశాలపై ఇప్పటికే తన పట్టును ఏర్పరచుకుంది. పౌర, సైనిక, పరిపాలన, న్యాయవ్యవస్థ, పోలీసు, విద్య, శాస్త్రీయ పరిశోధన, చరిత్ర రచన, కళ, సాహిత్యం మొదలైన వాటిపై ఆర్ ఎస్ ఎస్ నియంత్రణతో, దాదాపు ఒక శతాబ్దం క్రితం మనుస్మృతి దహనం నుండి అంబేద్కర్ తన జీవితాంతం హెచ్చరించి పోరాడిన "హిందూ రాజ్" ఇప్పుడు దాని పూర్తి శక్తితో బయటపడింది. ఈ పరిస్థితిలో, ఉదారవాద రాజకీయ వర్ణపటంతో పోలిస్తే, అంబేద్కర్‌ను కమ్యూనిస్ట్ వ్యతిరేకిగా మరియు "సామ్రాజ్యవాద తొత్తుగా" ముద్ర వేసిన కమ్యూనిస్ట్ నాయకుల గంభీరమైన విధి, అంబేద్కర్ పట్ల వారి విధానాన్ని స్వీయ-విమర్శనాత్మకంగా మూల్యాంకనం చేయడం, భారత కుల వ్యవస్థపై వారి విశ్లేషణను తిరిగి మూల్యాంకనం చేయడం అవసరం. 1930లో అవిభక్త భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తయారుచేసిన (కుల నిర్మూలన కోసం)"చర్య కోసం ముసాయిదా వేదిక" (డ్రాఫ్ట్ డాక్యుమెంట్ ఫర్ యాక్షన్ )పత్రం, అది రహస్యంగా పనిచేస్తున్నప్పుడు, వర్గ మరియు కులం రెండింటినీ సరైన దృక్పథంలో తీసుకొని నిర్దిష్ట భారతీయ పరిస్థితిపై దృష్టి సారించడం ద్వారా కుల నిర్మూలన అవసరంతో సహా సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజల ప్రజాస్వామ్య పనులపై ఒక వైఖరిని ముందుకు తెచ్చింది. కులం గురించిన ఈ అవగాహన ఆధారంగానే 1930ల అంతటా కమ్యూనిస్టులు మరియు అంబేద్కర్ మధ్య స్నేహపూర్వక సంబంధం కొనసాగింది.


**-పి జె జేమ్స్ సిపిఐ( ఎంఎల్) రెడ్ స్టార్, ప్రధానకార్యదర్శి**
**తెలుగు స్వేచ్ఛానుసరణ :మన్నవ హరిప్రసాద్, పొలిట్ బ్యూరో సభ్యుడు, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్. 8247728296.**


# దురలవాట్లకు దుఃఖం! మంచి అలవాట్లకు సౌఖ్యం!!





ఈ వ్యాసానికి ఈ టైటిల్ సూటబుల్, అవును దురలవాట్లు దుఃఖానికి దారితీస్తాయి, దుఃఖాన్ని కలిగిస్తాయి. అయితే మంచి అలవాట్లు మంచిని చేస్తూ, సుఖాన్ని కలిగిస్తాయి. ఇందులో సందేహాలకు తావే లేదు. అందుకే దురలవాట్లను దూరం పెడుతూ మంచి అలవాట్లను మచ్చిక చేసుకోవాలి. ఎందుకంటే ఏదో సరదాగ, సింపుల్ గ, సిల్లీగ మొదలుపెట్టే అలవాట్లు మొదట ఏదో సరదాగ మొదలుపెట్టిన ఖర్మకొద్దీ తదనంతరం తప్పనిసరి అలవాటుగా మారి జీవితాలను హరించి వేస్తాయి. ఈ విషయాన్ని మనం గమనిస్తూనే ఉన్నా%శీ%! అంతేకాదు దురలవాట్లు దుర్మార్గాలకు, దుర్భరానికి దారితీస్తే, మంచి అలవాట్లు సన్మార్గాలకు దారితీస్తాయి. 80వ దశకంలో నేను చదువుకునే రోజుల్లో ఒక ఉద్యోగి గంభీరంగ, హుందాగ ఉండేవాడు. అతడంటే ఆ రోజుల్లో హడల్, అందర్నీ దడదడ లాడించేవాడు. అందరికీ ఒక హీరో మాదిరిగ కనపడేవాడు. తదుపరి కొన్నేళ్ళకు నేను నా మొదటి ఉద్యోగం సంపాదించి సెలవులో స్వగ్రామం వచ్చినప్పుడు, బస్టాండ్ లో ఒక వ్యక్తి మాసిన లుంగీ, మురికి దుస్తులతో అందరినీ డబ్బులు అడగడం చూశాను. అతన్ని ఎక్కడో చూసినట్టు అనిపించి నిశితంగా గమనిస్తే నేను చదువుకునే రోజుల్లో దడదడలాడించిన వ్యక్తియే. చాలా బాధపడ్డాను. ఎంతో కొంత ఇద్దామని పరుసు తీసే క్రమంలో, చుట్టుప్రక్కల చిన్న షాపుల నిర్వాహకులు- బాబు, ఆయనకు ఏమీ ఇవ్వకు, ఇస్తే రెండు నిమిషాల్లో తాగుతాడన్నారు. చాలా మధన పడ్డాను. ఇప్పటికీ ఆసీన్ నా మదిలో మెదులుతోంది. చాలా విచారం. తర్వాత ఆ వ్యక్తి గూర్చి పూర్తి సమాచారం సేకరిస్తే సదరు వ్యక్తి త్రాగుడుకు బానిసై, దురలవాట్లకు లోనై ఉద్యోగాన్ని, సర్వాన్ని పోగొట్టుకున్నాడనీ, సర్వం కోల్పోయి త్రాగుడుకు బానిస అయ్యాడని తెలుసుకొని విచారించాను. ఇది కల్పితం కాదు, యదార్థ విషయం. చెడు అలవాటు (దురలవాటు) ఒకటి అలవాటైతే అది అవసరంగా మారుతూ దేనిపైనా మనసు నిలుపలేని స్థితికి దారితీస్తుంది. తర్వాత దానికే బానిస అయ్యేలా చేస్తూ జీవితాన్నే నాశనం చేస్తుంది. ఇంకో చిన్న ఉదాహరణ, నేను చదువుకునే రోజుల్లో ఒక షాపులో కేర్ టేకర్ గా పార్ట్ టైం పనిచేసేవాడిని. షాపులోనే కొందరు యువకులు పనిచేసేవారు. నా చేతనైనంత వారికి మంచి సలహాలు ఇచ్చేవాడిని. తదుపరి ఉద్యోగం సంపాదించినను, ఎప్పుడైనా సెలవు పై వచ్చినప్పుడు సదరు షాపులో కాసేపు కౌంటర్లో కూర్చునే వాడిని, కృతజ్ఞతాభావంతో! ఒకరోజు ఆ షాపులో పనిచేసిన కుర్రాడు నన్ను చూసి దూరంగా భయంగా నిలుచున్నాడు. దగ్గరికి పిలిచి పలకరించాను. ఏమైందన్నాను. చర్మవ్యాధితో బాధపడుతున్నానంటూ అట్టి చర్మ వ్యాధిని చూపించాడు, వాని చర్మం అంతా నల్లని పొడగా, భయంకరంగా ఉంది. ఎందుకిలా అయిందని ప్రశ్నిస్తే, ఒక అనామకురాలితో వ్యభిచారం చేసిన అనంతరం ఇది గమనించానంటూ చాలా ఏడ్చాడు. చాలా బాధపడ్డాను. డాక్టర్కు చూపించాను. అందుకే ఖచ్చితంగా వారిస్తున్నా! దురలవాట్లకు దూరంగా ఉంటేనే మనుగడ, దురలవాట్ల ప్రభావంతో జీవితాలు ఛిద్రమైపోతున్నాయి. భవిష్యత్తులు అగమ్యగోచరంగా, ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. కొందరైతే దురలవాట్లకు బానిసగా మారుతూ సర్వం కోల్పోతున్నారు. వారికి వారే నాశనం చేసుకుంటున్నారు. దయతో ఒకసారి ఆత్మావలోకనం వారు చేసుకోవాలి.

ప్రతిదానికీ అబద్ధం చెప్పడం, చెడ్డవారితో స్నేహం చేయడం, బెట్టింగులు, జూదం, వ్యభిచారం, ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగం, అసభ్య ప్రవర్తన, గుండాగిరి ఇలాంటివన్నీ దురాలవాట్లే! ఇవే కాకుండా నేడు మరిన్ని కొత్త దురలవాట్లు గమనించబడుతున్నాయి. రకరకాల బెట్టింగులు, రకరకాల రేసులు, మొబైల్ దుర్వినియోగం, ఇలా.... చిరుప్రాయంలోనే వాహనాలను రయ్ రయ్ మంటూ, కట్లతో, ట్రాఫిక్ లో వాహనాలను తోలుతున్న వారినీ చూస్తున్నాము. అలాగే ఎవరి భయము లేని విచ్చలవిడి బ్రతుకుల్ని చూస్తున్నాము. ఇవన్నీ విచారించదగిన విషయాలు, మనదేశంలో హక్కులు అమ్మాయిలకు 18 ఏళ్ళు, అబ్బాయిలకు 21 ఏళ్ళు నిండిన తర్వాతనే వర్తిస్తాయి. అంటే ఆ వయసు దాటిన తర్వాతే పరిపక్వత, మెచ్యూరిటీ వస్తుందనే భావన. అవగాహన రాహిత్యం వల్లనే అభాసుపాలు కావడాన్ని మనం గమనిస్తూనే ఉన్నాం. దీనికి విరుద్ధంగా చిన్న వయస్సుల్లోనే అపరిపక్వతతో ఆయా దురలవాట్లకు లోనవుతూ జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవడం ఏమాత్రం కరెక్టు కాదు, సమంజసం కాబోదు. అసలు చెడు అనేది మనసు నుండి వచ్చే ఆలోచన, దాని క్రియను మన బుద్ధి (విచక్షణ) నిర్ణయిస్తుంది. బుద్ధి సవ్యంగా, చక్కగా, క్రమశిక్షణా విలువలతో ఉంటే అన్ని సవ్యంగా ఉంటాయి. బుద్ధి కరెక్టుగా పని చేస్తే చెడు ఆలోచనలను, తలంపులను దరికి రానియ్యదు అసలు కార్యరూపం దాల్చనీయదు. మొదట్లోనే తృంచివేస్తుంది. అయితే బుద్ధి బలహీన పడితే చెడుపని చేయమనే ఒత్తిడితో చెడుకు ఆస్కారం ఇస్తూ చెడు పని చేస్తూ ఆ తర్వాత పదే పదే చేస్తూ, చేయిస్తూ తప్పుని సరైన అలవాటుగా మారిపోతుంది. దీంతో బ్రతుకు ఛిద్రమవుతుంది. చెడు వ్యసనాలనుకు బానిసగా మారితే, కన్న తల్లిదండ్రుల దుఃఖం, వారి బాధ వర్ణనాతీతం. లోలోపల కుమిలిపోతుంటారు. ఆ స్థితిని చూసి వారు పరితపించిపోతుంటారు. ఇది ఏ మాత్రం కరెక్ట్ కాదు. మనల్ని కనిన, జన్మనిచ్చిన తల్లిదండ్రులను అన్ని విషయాలలో సంతోషపెట్టాలి కాని దుఃఖ పెట్టకూడదు. తల్లిదండ్రులను బాధ పెడితే పాపం శాపం కూడా! అందుకే విధిగా వారిని గౌరవించాలి. ఎప్పుడూ మన మంచి పనులతో వారిని సంతోషపెట్టే ప్రయత్నం చేయాలి. కొందరు తమ తల్లిదండ్రులు, సమాజం, దేశం నాకేమిచ్చింది అంటూ వితండంగా ప్రశ్నిస్తుంటారు. అది కరెక్ట్ కాదు. అసలు నన్ను కనిన తల్లిదండ్రులకు, నివసిస్తున్న సమాజానికి, దేశానికి నేనేం ఇచ్చాను, ఏమి ఇస్తున్నాను? అని ఆలోచించాలి. ఈలాంటి ఆలోచన ధోరణియే సన్మార్గంలో నడిపిస్తుంది. బుద్ధి జ్ఞానంతో ప్రవర్తిస్తేనే మంచి రోజులు, లేకపోతే చీకటి రోజులే మరి! దుష్టులకు, వారి ఆలోచనలకు, పనులకు దూరంగా ఉండాలి. అపహాసకులతో సహవాసం చేయకూడదు. చెత్తగా ప్రవర్తించకుండా చిత్తంతో ప్రవర్తించాలి. ఒకసారి పురాణాలను పరిశీలిస్తే, జూదానికి బానిసై, పేరుగాంచిన నల చక్రవర్తి దుఃఖించినట్లు , స్త్రీ వ్యామోహం చేత రావణుడు నాశనమైనట్లు, సోదరునిపై ద్వేషంతో వాలి బ్రతుకు చాలించినట్లు , విపరీతమైన రాజ్యకాంక్ష చేత దుర్యోధనుడు తీవ్రంగా నష్టపడినట్లు గ్రహించగలము. ఈ మొత్తాన్నీ కేవలం ఒక్క వాక్యంలో చెప్పవచ్చు చెడు చేయకు, చెడు చూడకు, చెడు వినకు, చెడు ఆలోచనలకు చోటే ఇవ్వకు చెడుకు సర్వత్ర దూరంగా ఉండటమే సర్వదా శ్రేయస్కరం. కోపము, అబద్ధము, ద్వేషము, అసూయ, లోభము, వంచన, గర్వము, అహంకారము, ఈర్ష్య, కుట్ర, ఇవన్నీ చెడుకు దారి తీసే దుర్గుణములు. సకల చెడుకు దూరంగా ఉంటూ, మంచినే కలిగి ఉంటే సర్వదా మంచే కలుగుతుంది. కర్మ సిద్ధాంతం ఇదే కదా! సత్యం పలుకుతూ, జాలి, దయ, క్షమగుణం, తధానుభూతి,గుణాలను కలిగి ఉంటూ నీతి నిజాయితీలతో జీవించే జీవితాలు వెలుగుతూ, ఇతరులకు వెలుగునిస్తాయి. ఈలాంటి జీవితాలను చూసే ప్రకృతి మరియు పంచభూతాలు పులకరించిపోతుంటాయి . సదా తోడ్పాటునందిస్తాయి. ఎవరి కర్మలకు ఖచ్చితంగా వారే బాధ్యులు, కావున విలువలతో విచక్షణ జ్ఞానంతో జీవించే ప్రయత్నాలే ఖచ్చితంగా ఉన్నత స్థితిలో ఉంచుతాయి. ఎవరి జీవితాలకు వారే బాధ్యులనే సత్యాన్ని గ్రహిస్తూ ఉత్తములుగా ఎదగాలి. ఆదర్శప్రాయులుగా, మార్గదర్శకులుగా నిలవాలి. ఇదే జీవిత పరమార్థం!


**డాక్టర్ ఎం ప్రభుదయాల్**
**మాజీ సెనేట్ మెంబర్ - కాకతీయ యూనివర్సిటీ**
**జీవిత సభ్యుడు - ఇఎటిఇ**
**మండల విద్యాశాఖ అధికారి - కొత్తగూడెం**


భక్తి

## ఈ ఆచారాలు పాటిస్తే చాలు.. లక్ష్మీదేవి ఆశీస్సులు మీతోనే..



ఇంట్లో ఆనందం, శ్రేయస్సు, సంపదను కాపాడుకోవడానికి కొన్ని శుభ్రవదమైన ఆచారాలను పాటించడం అవసరం. పురాణాల ప్రకారం, కొన్ని అలవాట్లు లక్ష్మీ దేవిని ఆకర్షిస్తే, కొన్ని తప్పులు ఆమెను కృప నుండి దూరం చేస్తాయి. ముఖ్యంగా మహిళలు పూర్ణిమ, అమావాస్య నాడు ఇంట్లో పరిశుభ్రతను పాటిస్తే, పూజలు చేసి, ఉపవాసాలు పాటిస్తే, వారికి శుభ ఫలితాలు లభిస్తాయి. మహిళలు లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండేలా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఇంటిని శుభ్రంగా ఉంచండి**

మంచి శక్తిని ఆకర్షించడంలో ఇంటి పరిశుభ్రత ఒక ముఖ్యమైన అంశం. ముఖ్యంగా ఉదయం ఇంటిని శుభ్రం చేయడం వల్ల సంపద నిలుపుకోవడంలో సహాయపడుతుందని నమ్ముతారు. ప్రతిరోజూ తులసి మొక్కను పూజించి, దాని దగ్గర దీపం వెలిగించడం కూడా శుభప్రదం.

**సూర్యభగవానుడికి నీటిని సమర్పించండి**

ఉదయం సూర్య భగవానుడికి నీరు నైవేద్యం పెట్టడం వల్ల ఇంటికి శుభం కలుగుతుందని నమ్ముతారు. పూర్ణిమ, అమావాస్య నాడు ఇంటి తలుపు దగ్గర స్వస్తిక గుర్తును ఉంచి, దీపం వెలిగించడం ద్వారా ఇంట్లో సంపద, శ్రేయస్సు పెరుగుతుందని చెబుతారు.

**ప్రతిరోజూ దేవుడిని పూజించడం**

ప్రతిరోజూ దేవుడిని పూజించడం, దీపం వెలిగించడం వల్ల ఇంటికి శాంతి లభిస్తుంది. ప్రతికూల ఆలోచనలను దూరంగా ఉంచడం ద్వారా, ఆధ్యాత్మికంగా సానుకూల శక్తిని పెంచడం ద్వారా ఇంట్లో ఆనందం, శ్రేయస్సు పెరుగుతాయి.

**విప్పిన జుట్టుతో తిరగడం శుభం కాదు**

సాయంత్రం వేళల్లో జుట్టు విప్పుకుని ఇంట్లో తిరగడం శుభం కాదని పెద్దలు చెబుతారు. ఇది ప్రతికూల శక్తిని ఆకర్షిస్తుందని, ఇంట్లోని శుభ వాతావరణాన్ని తగ్గిస్తుందని నమ్ముతారు. కాబట్టి, సాయంత్రం వేళల్లో విప్పిన జుట్టుతో ఇంట్లో తిరగకూడదు.

**తలుపు దగ్గర కూర్చోవద్దు**

ఇంటి ప్రధాన ద్వారం మంచి శక్తులు ప్రవేశించే మార్గం. అక్కడ కూర్చోవడం వల్ల అదృష్టానికి ఆటంకం కలుగుతుందని అంటారు. ముఖ్యంగా ప్రధాన ద్వారం దగ్గర కూర్చుని ఎక్కువ సమయం తినే మహిళలు తమ ఇంట్లో ఆర్థిక సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని వాస్తు నిపుణులు అంటున్నారు.

**ఆలస్యంగా నిద్ర లేవడం**

ఉదయం త్వరగా నిద్ర లేవడం శరీరానికి మాత్రమే కాదు, మనసుకు కూడా ప్రశాంతతను ఇస్తుంది. తెల్లవారుజామున నిద్రలేవడం శుభప్రదమని పురాతన కాలం నుండి పెద్దలు చెబుతూ వస్తున్నారు. మీరు ఆలస్యంగా మేల్కొంటే, మీరు రోజంతా అలసిపోయినట్లు అనిపించడమే కాకుండా, సమయానికి మీ పనిపై దృష్టి పెట్టలేరు. ముఖ్యంగా సూర్యోదయంలో మేల్కొనడం ఆరోగ్యానికి, ఆధ్యాత్మికతకు మంచిదని చెబుతారు. దీన్ని మనం అలవాటు చేసుకుంటే, రోజంతా సంతోషంగా ఉంటాం.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
మంగళవారం
15 ఏప్రిల్ 2025







## ఎలా తీసుకున్నా మంచిదే..

వేసవి వచ్చిందంటే.. ఇంట్లో పుచ్చకాయ ఉండాల్సిందే! మండే ఎండల్లో శరీరానికి చల్లదనాన్ని ఇవ్వాలన్నా, రోజంతా హైడ్రేటెడ్‌గా ఉండాలన్నా.. ఈ పండును ఆశ్రయించాల్సిందే! అయితే, అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే పుచ్చకాయను ముక్కలుగా కోసుకొని తింటే బెటరా? జ్యూస్ చేసుకొని తాగితే మంచిదా?:ముక్కలుగా తింటే..పుచ్చకాయను కట్ చేసుకొని తినడం వల్ల ఇందులో ఉండే విటమిన్ ఎ, సితోపాటు యాంటి ఆక్సిడెంట్లు శరీరానికి పూర్తిగా అందుతాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

పుచ్చకాయను ముక్కలుగా కోసుకొని తింటే.. అందులో ఉండే ఫైబర్ శరీరానికి పూర్తిగా అందుతుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది.

ముక్కలు తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంటుంది.

పుచ్చకాయలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్నప్పటికీ.. పుచ్చకాయను ముక్కలుగా తింటే రక్తంలో చక్కెర స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా ఉంటాయి.

'జ్యూస్'గా తాగితే..

జ్యూస్‌గా తాగితే.. పుచ్చకాయ గింజలతో ఇబ్బంది ఉండదు. ముక్కలు తినడం కష్టంగా అనిపించేవారు జ్యూస్ తాగడం మేలు.

వేసవిలో డీహైడ్రేషన్ ఎక్కువగా బాధిస్తుంది. పుచ్చకాయ జ్యూస్.. ఈ సమస్యను ఇట్టే నివారిస్తుంది. జ్యూస్

# అభిరుచే ఆదాయ వనరుగా...



మనలో చాలామంది చిన్నప్పుడు పేపర్లతో రకరకాల వస్తువులు చేసే ఉంటారు. కానీ వాటిపై మక్కువ పెంచుకొని.. దానినే ఆదాయ వనరుగా మార్చుకొనేవారు తక్కువ మందే కనిపిస్తారు. అది కూడా పర్యావరణహితంగా! ఒడిశాకు చెందిన అలాంటి గిరిజన మహిళ సుధారాణి మరాండి.

చిన్నప్పటి నుంచి సుధారాణికి హస్తకళలంటే ఆసక్తి. ఖాళీ సమయాల్లో పాత పేపర్లను తీసుకొని కట్ చేస్తూ ఉండేది. రకరకాల ఆకృతులు చేసేది. ఇంట్లో వారికి చదువుకోకుండా ఇలా ఆకృతులు చేయటం ఇష్టం ఉండేది కాదు. "నన్ను ఒక అధికారిగా చూడాలనేది నాన్న ఆశ. నాకు హస్తకళలంటే ఇష్టం. ఇంట్లోవాళ్లు నన్ను చదువుకొమ్మని ఒత్తిడి పెడుతూ ఉండేవారు. కానీ నేను చేసిన ఆకృతులు చూసి స్కూల్లో నన్ను ప్రశంసిస్తూ ఉండేవారు. ఇంట్లో అమ్మ, నాన్నలకు తెలియకుండా క్విల్లింగ్ పేపర్ కొని ఆకృతులు తయారుచేసేదాన్ని" అంటారు సుధారాణి. స్కూలు నుంచి కాలేజీకి వచ్చిన తర్వాత కూడా ఈ అభిరుచి కొనసాగింది. కాగితంతో ఆకృతులు ఎక్కువ కాలం నిలవవు. అందుకని చెట్ల నారుతో కూడా ఆకృతులు తయారుచేసేది. "చెట్ల నారుతో తయారు చేయటం అంత సులభం కాదు. కానీ చూడటానికి చాలా బావుంటాయి. ఈ మధ్యకాలంలో నారుతో తయారుచేసే రకరకాల ఆకృతులకు మంచి డిమాండ్ ఉంది" అంటారు సుధారాణి. మొదట్లో తన స్నేహితులకు ఈ ఆకృతులను బహుమతులుగా ఇచ్చేది. తర్వాత కొందరు వీటిని కొనుగోలు చేయటం మొదలుపెట్టారు. ఇలా సుధారాణి ప్రస్థానం ముందుకు సాగింది. 2106లో ఎంబీఏలో చేరిన తర్వాత సుధారాణికి ఈ తరహా ఉత్పత్తులకు ఉన్న అవకాశాల గురించి తెలిసింది. స్థానికంగా ఉన్న ఫైబర్ బోర్డు సహకారంతో రకరకాల టిష్యూ బాక్సులు తయారుచేయటం.. వాడిపడేసిన కార్డ్‌బోర్డులు, టెట్రాప్యాక్‌లతో అందమైన కళాకృతులు రూపొందించటం మొదలుపెట్టింది. "ప్రతి వారి ఇంట్లో బాక్సులు ఉంటాయి. టెట్రాప్యాక్‌లు కూడా ఉంటాయి. వీటిని బయట పడేస్తూ ఉంటాం. ఇలాంటి వాటిని సేకరించి వాటిని ఆదాయ వనరులుగా మార్చుకోవచ్చు" అంటారు సుధారాణి.

H eT ~>—...

మొదట్లో ఇంటి నుంచే కళాకృతులు విక్రయించిన సుధారాణి 2018లో 'ఝనుక్ క్రాఫ్ట్'ను ప్రారంభించింది. మార్కెట్లో మిషన్లపై తయారు చేసే రకరకాల ఆకృతులు అందుబాటులో ఉండటంతో సుధారాణికి మొదట్లో వ్యాపారం అనుకున్నంత విజయవంతమవ్వలేదు. ఆ తర్వాత నెమ్మదిగా ఆన్‌లైన్ అమ్మకాలు ప్రారంభమయ్యాయి. దీనితో తనతో పాటుగా మరి కొంత మంది మహిళలకు ఉపాధి కల్పించటం ప్రారంభించింది. "ప్రస్తుతం నా ఆదాయం లక్షల్లో ఉంది. ఆదాయం కన్నా నేను చిన్నప్పుడు ఆకృతులు చేస్తుంటే అడ్డుకున్న నాన్న నన్ను పొగుడుతున్నారు. అంతే నేను ఎంచుకున్న మార్గం విజయవంతమయినట్లే కదా.." అంటారు సుధారాణి.

# స్త్రీలలో షుగర్ ముప్పు!



డయాబెటిస్ జీవనశైలికి సంబంధించిన రుగ్మత. ఇక మహిళల్లో ఈ వ్యాధితో తలెత్తే జబ్బుల్లో గుండె పోటు, ఎముకల నొప్పి ప్రధానమైనవి. గుండె, ఎముకల ఆరోగ్యం విషయంలో మధుమేహం ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి.

**గుండెపై ప్రభావం**

గుండె జబ్బులు, గుండెపోటు ముప్పును మధుమేహం రెండు రెట్లు పెంచుతుంది. అంతేకాకుండా ఇతరులతో పోలిస్తే డయాబెటిస్ ఉన్నవారికి చిన్నవయసులోనే గుండె జబ్బులు వచ్చేందుకు అవకాశం ఎక్కువ. ఎంత ముందుగా షుగర్ బారిన పడితే గుండె జబ్బులు వచ్చే ముప్పు అంత ఎక్కువగా ఉంటుంది. అయితే, నడక, వ్యాయామం, మితాహారంలాంటి కొన్ని జీవనశైలి మార్పులతో హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. దాంతోపాటు మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు కూడా.

ఎముకలు జాగ్రత్త

షుగర్ వ్యాధిగ్రస్తుల్లో, అందులోనూ టైప్ 1 డయాబెటిస్ రోగుల్లో ఎముకల బలహీనత సాధారణమైన సమస్య. వీరిలో ఎముకల పగుళ్లు వచ్చే ప్రమాదం ఎక్కువ. ఇన్సులిన్ తీసుకుంటున్న వాళ్లు, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోనివాళ్లకు ఎముకల పగుళ్ల ముప్పు పొంచి ఉంటుంది. జీవితం తొలినాళ్లలోనే.. ఎముకల బరువు పెరుగుతున్న దశలో టైప్ 1 డయాబెటిస్ తలెత్తుతుంటుంది. దీంతో ఎముకలు పూర్తి బరువు, బలాన్ని సంతరించుకున్నప్పటికీ టైప్ 1 డయాబెటిస్ రోగుల్లో అది క్షీణిస్తూ ఉండే అవకాశం ఉంది. కాగా, ఎముకల బరువు తక్కువగా ఉంటే తర్వాత కాలంలో ఎముకలు గుల్లబారే ఆస్టియోపొరోసిస్ రావచ్చు. నాడులు ధ్వంసం కావడం, కండరాల బలహీనత, చక్కెర తక్కువగా ఉండటం, దృష్టి సమస్యలకు తోడుగా ఎముకల పగుళ్లు రావడం, క్షీణించడం మొదలైన ఇబ్బందులు తలెత్తుతాయి. కాబట్టి, మహిళలు గుండె ఆరోగ్యానికి రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నియంత్రణలో ఉంచుకోవాలి. కొందరు తమకు డయాబెటిస్ ఉన్న విషయం గుర్తించకపోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రమవుతాయి. అందువల్ల, రక్తంలో చక్కెర స్థాయిలు, శరీర బరువు, కొలెస్ట్రాల్ శాతం మొదలైన వివరాలను గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి.

## పాలకూర పెరుగుపచ్చడి తయారు చేయండి ఇలా..



కావలసిన పదార్థాలు: ఉడికించిన పాలకూర - రెండు కప్పులు, పెరుగు - కప్పు, పసుపు - అర స్పూను, పచ్చి మిర్చి - ఒకటి, పచ్చి కొబ్బరి - రెండు స్పూన్లు, జీలకర్ర - అర స్పూను, కరివేపాకు రెబ్బలు - నాలుగు, నెయ్యి - స్పూను, పోపుగింజలు - స్పూను, కొత్తిమీర - రెండు స్పూన్లు, నీళ్లు, ఉప్పు - తగినంత. తయారుచేసే విధానం: పచ్చికొబ్బరి, మిర్చి, జీలకర్రతో పాటు పాలకూరను మిక్సీలో వేసి స్మూతీలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో పెరుగు లేదా మజ్జిగ, ఉప్పు వేసి బాగా కలిపి పోపు పెడితే సరి. పైన కొత్తిమీర తరుగు చల్లడం మరచిపోకూడదు.

ఛమ్ ఛమ్..కావలసిన పదార్థాలు: చిక్కటి ఆవు పాలు - నాలుగు కప్పులు, నిమ్మరసం - రెండు స్పూన్లు, మైదా - స్పూను, చక్కెర పాకం - ఒకటిన్నర కప్పు, నీళ్లు - నాలుగు కప్పులు, యాలకుల పొడి - కొద్దిగా, నెయ్యి - స్పూను, పాలు - పావు కప్పు, పాలమీగడ - రెండు స్పూన్లు, పాలపొడి-అర కప్పు, కుంకుమపువ్వు పాలు - రెండు స్పూన్లు, ఎండు కొబ్బరి - పావు కప్పు, ట్రూటీఫ్రూటీ - మూడు స్పూన్లు.తయారుచేసే విధానం: ముందుగా ఆవు పాలను కాచాలి. అందులో నిమ్మరసం కలిపితే పాలు పగిలి పనీర్‌గా మారుతుంది. చల్లగయ్యాక ఓ శుభ్రమైన వస్త్రంలో పనీర్‌ను మూటకట్టి 30 నిమిషాలు వేలాడదీయాలి. ఆ తరవాత ఓ వెడల్పాటి గిన్నెలోకి తీసుకోవాలి. స్పూను మైదాను కూడా చేర్చి ఎనిమిది నిమిషాల పాటు బాగా కలపాలి. దీర్ఘచతురస్రాకార ముద్దలుగా చేసుకోవాలి. యాలకులపొడి కలిపిన చక్కెర పాకంలో పనీర్ ముద్దలను పావు గంటపాటు ఉడికించాలి. చల్లారాక పాలపొడిని కుంకుమ పువ్వు పాలలో కలిపి కోవాలా చేసుకోవాలి. ఒక్కో ముద్ద మధ్యలో కట్‌చేసి కోవాను పెట్టి, ఎండుకొబ్బరి. ట్యూటీఫ్రూటీలను ఉంచితే

# కీరదోసకాయ కాంజీ.. వేసవిలో చిల్లింగ్ చేసే టేస్టీ డ్రింక్



మండే ఎండలకు తట్టుకోలేక శరీరాన్ని చల్లబరిచే రుచికరమైన, ఆరోగ్యకరమైన పానీయం కోసం చూస్తున్నారా..అయితే, మీకోసం ఓ అద్భుతమైన రెసిపీ ఇక్కడ ఉంది. చక్కెర అధికంగా ఉండే కూల్ డ్రింక్స్, జ్యూసులకు బదులుగా ఈ సాంప్రదాయ డ్రింక్ తాగారంటే తక్షణమే రిఫ్రెష్ అవడమే కాదు. జీర్ణవ్యవస్థకు చాలా మంచిది. మరి, సులభమైన, అత్యంత రుచికరమైన దోసకాయ కాంజీ రెసిపీని ఇంట్లోనే ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకోండి. వేసవిలో చల్లచల్లని అనుభూతిని సొంతం చేసుకోండి.

**దోసకాయ కాంజీ అంటే ఏమిటి?**

దోసకాయ కాంజీ వేసవిలో హైడ్రేషన్‌ను పెంచే ఒక భారతీయ సాంప్రదాయ పానీం.కారంగా మరియు రిఫ్రెషింగ్ పానీయం. కీరదోసకాయలు, కొన్ని సుగంధ ద్రవ్యాల మిశ్రమంతో కలిపి తయారుచేసే ఈ పానీయాన్ని కొన్నిరోజుల పాటు ఎండలో పులియబెడతారు. రుచిలో పుల్లగా, కారంగా ఉండే ఈ ఆరోగ్యకరమైన పానీయంలో వేసవి తాపాన్ని పోగొట్టగలిగే పోషకాలతో పాటుగా విటమిన్ కె, సి, ప్రోబయోటిక్‌లు పుష్కలంగా ఉంటాయి. అందుకే పేగు ఆరోగ్యానికి ఇది చాలా మంచిది.

దోసకాయ కాంజీ తయారీకి కావాలసిన పదార్థాలు:

2 మీడియం సైజు దోసకాయలు ( తొక్క తీసి తురిమినవి లేదా ముక్కలుగా కట్ చేసినవి)

4 కప్పుల నీరు (మరిగించి చల్లార్చినవి)

2 టేబుల్ స్పూన్లు పసుపు

1 టీ స్పూన్ ఆవపొడి

1 టీస్పూన్ ఎర్ర కారం పొడి (ఇష్టాన్ని బట్టి వేసుకోవచ్చు)

1/2 టీస్పూన్ నల్ల ఉప్పు

1/4 టీస్పూన్ ఇంగువ (ఆప్షనల్)

తగినంత ఉప్పు

తయారీ విధానం

ఒక పెద్ద గిన్నెలో తురిమిన కీర దోసకాయముక్కలను, ఆవపొడి, పసుపు, ఎర్ర కారం, నల్ల ఉప్పు, ఇంగువ, ఉప్పు కలపండి

ఈ మిశ్రమంలో మరగబెట్టి చల్లార్చిన నీటిని వేసి బాగా కలపండి. తర్వాత ఓ గాజు సీసా లేదా జాడీలోకి ఈ మిశ్రమాన్ని పోయండి.

జాడీని తేలికపాటి కాటన్ గుడ్డతో లేదా వదులుగా ఉండే మూతతో కప్పండి. పులియబెట్టే ప్రక్రియ వాయువులను ఉత్పత్తి చేస్తుంది. కాబట్టి దానిని గట్టిగా మూసివేయవద్దు.

ఉష్ణోగ్రతను బట్టి జాడీని 2-4 రోజులు ఎండ తగిలే ప్రదేశంలో ఉంచండి. వాతావరణం వెచ్చగా ఉంటే పులియబెట్టే ప్రక్రియ జరుగుతుంది.

అయితే, ఈ మిశ్రమాన్ని రోజుకు ఒకటి లేదా రెండుసార్లు కలుపుతూ ఉండాలి.

కాంజీ పుల్లని వాసన రావడం ప్రారంభించినా.. దోసకాయలు కొంచెం మెత్తబడినా అది తాగేందుకు సిద్ధంగా ఉందని అర్థం.

మీకు నచ్చిన విధంగా పులియబెట్టిన తర్వాత కాంజీని చల్లబరచండి.

తాగేటప్పుడు కొన్ని తాజా కొత్తిమీర ఆకులను కలుపుకోవచ్చు.

## అతిగా ఆలోచించవద్దు..!



కొంతమంది ప్రతి చిన్న విషయాన్నీ భూతద్దంలో చూస్తూ అతిగా ఆలోచిస్తూ ఉంటారు. దీనివల్ల మానసిక ప్రశాంతత దెబ్బతింటుంది. అనవసరమైన ఆలోచనలను దూరం చేసేందుకు నిపుణులు సూచిస్తున్న చిట్కాలు ఇవేం

మనసుకు నచ్చిన పని చేస్తూ అందులో లీనమైతే అనవసరమైన ఆలోచనలు రావు. ఏదైనా హాబీ, సృజనాత్మక కార్యక్రమాలు, చేతి పనులు లాంటి వాటి మీదికి దృష్టి మరలిస్తే ఆందోళన అనేదే ఉండదు.

భయం, ఆందోళనలను మౌనంగా భరించకుండా స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో పంచుకుంటే ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతంగా అనిపిస్తుంది.

ప్రతిరోజూ ఉదయం లేదా సాయంత్రం కొద్దిసేపు ద్యానం చేస్తూ ఉంటే భావోద్వేగాలపై నియంత్రణ పెరుగుతుంది. ఆలోచనలు నిశ్చలంగా ఉంటాయి.

ప్రతికూలంగా మాట్లాడుతూ నిరుత్సాహపరచేవారి నుంచి దూరంగా ఉండడం మంచిది. దీనివల్ల మానసిక ఆందోళన తగ్గుతుంది.

మనసులోని భావాలను కాగితం మీద రాయడం అలవాటు చేసుకుంటే భారమైన భావోద్వేగాలు బయటికి వ్యక్తమవుతాయి. మనసు తేలిక పడుతుంది.

ప్రకృతిని ఆస్వాదిస్తూ విహారయాత్రలకు వెళ్లడం వల్ల మనసు ఉపశమనం పొందుతుంది. కొత్త ప్రదేశాలు చూసినప్పుడు కలిగే అనుభూతులు... అనవసరమైన ఆలోచనలను దూరం చేస్తాయి.

గతం, భవిష్యత్తుల గురించి మాత్రమే కాకుండా ప్రస్తుతానికి కూడా ప్రాధాన్యమిస్తే ఎటువంటి ఆలోచనలూ లేకుండా మనసు ప్రశాంతంగా అనిపిస్తుంది.

విపరీతంగా ఆలోచించడం వల్ల మనసు అలసిపోతుంది. ఇలాంటప్పుడు గాలి బాగా వీచే ప్రదేశంలో ప్రశాంతంగా కూర్చోవాలి.

నాలుగు సెకన్లపాటు గాలిని నెమ్మదిగా లోపలికి పీల్చి నాలుగు సెకన్లు పట్టి ఉంచాలి. తరవాత నాలుగు సెకన్లపాటు గాలిని నెమ్మదిగా వదలాలి. ఇలా రెండు లేదా మూడుసార్లు చేస్తే అనవసరమైన ఆలోచనల నుంచి మనసు మరలుతుంది.

తేలికపాటి వ్యాయామం, సైకిల్ తొక్కడం, ఆటలు ఆడడం, నడకలను దినచర్యలో భాగం చేసుకుంటూ సమయానుసారం ప్రశాంతంగా నిద్రిస్తే అనవసరమైన ఆలోచనలు దరిచేరవు.

# ఒక్కసారి పెడితే.. వారం రోజులు తాగే చారు మీకు తెలుసా..

చాలా మందికి చారు అన్నం అంటే అమితంగా ఇష్ట పడతారు. చారులో రకాలుంటాయి. కానీ టమాట చారు ఇలా పెట్టారంటే.. వారం రోజులు పాడవకుండా ఉంటాయి.

అది ఎలాగంటే..

ముందుగా గిన్నె తీసుకొని.. అందులో నాలుగు టమాటాలు వేయండి.

కొద్దిగా కల్లు ఉప్పు లేదా సాల్ట్ వేయండి.

అలాగే కొద్దిగా చింతపండు వేయండి ఈ మిశ్రమాన్ని గిన్నెలో వేసి ఉంచి.. పప్పు గుత్తెతో బాగా మెదపాలి.

ఆ తర్వాత గిన్నెలో ఎంత కావాలో అన్ని నీళ్లు పోయాలి.

కొద్దిగా బెల్లం ముక్క లేదా స్పూన్ పంచదార వేయాలి.

అనంతరం ఈ గిన్నెను పక్కన పెట్టండి.

ముందుగా వెల్లుల్లి పాయలు గుప్పెడు తీసుకోండి.. వాటిని రోటిలో వేసి చితక్కొట్టేయండి.

కరివేపాకు నాలుగు రెమ్మలు తీసుకోండి.. దూసి పక్కన పెట్టుకొండి.

పొయ్యి మీద బాండి పెట్టి.. సన్న సెగ మీద ఉంచాలి. వేడి సెగ తగిలిన తర్వాత.. ఒక స్పూన్ నెయ్యి వేసి.. ఆ వెంటనే అందులో కొద్దిగా నూనె వేయాలి. ఇది కాగిన తర్వాత..

చితక్కొట్టి పక్కన పెట్టిన వెల్లుల్లి రెబ్బలు వేయాలి. ఇవి బాగా వేగాలి.. అంటే ఎర్రగా వేగాల్సి ఉంది. ఆ తర్వాత అందులో కొద్దిగా ఆవాలు, జీలకర్ర, మెంతులు వేయాలి. అవి వేగిన తర్వాత రెండు ఎండు మిరప కాయలు గిల్లి వాటిని ఆ తాళింపులో వేయాలి. అలాగే దూసి ఉంచిన కరివేపాకు రెమ్మలు సైతం ఈ తాళింపులో వేయాల్సి ఉంది. ఈ మొత్తం మిశ్రమాన్ని గరిటతో తిప్పాలి. ఈ సందర్భంగా ఈ తాళింపు.. మంచి సువాసన వస్తుంది.

అనంతరం ఈ మొత్తాన్ని చారు కలిపిన గిన్నెలో వేసి.. పొయ్యి మీద ఉంచాలి. దాదాపు అర గంట నుంచి 40 నిమిషాల పాటు సన్న సెగ మీద ఈ చారు గిన్నెను మరగించాలి. ఆ తర్వాత ఈ చారు గిన్నెను పొయ్యి మీద నుంచి దించివేయాలి. పొయ్యి మీద నుంచి చారు గిన్నెను దించే కొద్ది నిమిషాల ముందు సన్నగా తరిగిన కొద్దిగా కొత్తిమీర వేస్తే.. చారు చాలా టేస్ట్‌గా ఉండమే కాదు.. మంచి వాసనతో గుమగుమలాడతాయి.

చారులో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతారు. ఆవాలు, మెంతులు, జీలకర్ర, వెల్లుల్లి, కరివేపాకులో ఔషధ గుణాలు పుష్కలమన్న సంగతి అందరికి తెలిసిందే. ఇవి శరీరంలోని దోషాలను తొలగిస్తాయని పెద్దలు సైతం పేర్కొంటారు.





## ట్రంప్ డిజిటల్ ఆఫర్..స్మార్ట్‌ఫోన్లు సహా ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాల మినహాయింపు..



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా నుంచి మరో గుడ్ న్యూస్ వచ్చేసింది. ఎట్టకేలకు యూఎస్ ప్రభుత్వం ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై సుంకాల మినహాయింపు ఇచ్చింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా టెక్ ఇండస్ట్రీకి ఊరట లభించింది. శుక్రవారం రాత్రి, ట్రంప్ ప్రభుత్వం..ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు, సెమీకండక్టర్ వంటి అనేక ఎలక్ట్రానిక్ పరికరాలపై పరస్పర సుంకాలను మినహాయించినట్లు ప్రకటించింది. ఇప్పటివరకు, ఈ రకమైన ఉత్పత్తులపై అమెరికా ప్రకటించిన 145% సుంకాలు చైనా నుంచి దిగుమతులపై కఠినంగా అమలులో ఉన్నాయి. అయితే, ట్రంప్ పరిపాలన తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం, ఈ వస్తువులపై సుంకాలను మినహాయిస్తూ, వాణిజ్య భాగస్వాములకు కొంతకాలం మంచి అవకాశాలు ఇవ్వనున్నాయి.

మినహాయింపులకు వెనుక కారణాలు

ఈ నిర్ణయం ప్రకారం, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు, డేటా ప్రాసెసింగ్ పరికరాలు, సెమీకండక్టర్ చిప్‌లు, మెమరీ చిప్‌లు, ఫ్లాట్-ప్యానెల్ డిస్‌ప్లేలు,టెలికమ్యూనికేషన్ పరికరాల వంటి ఉత్పత్తులు పాత ధరల ప్రకారం కొనసాగనున్నాయి. ఈ మినహాయింపులు ఎవరికి ప్రయోజనకరంగా ఉంటాయంటే, ఐఫోన్, గ్యాలక్సీ వంటి ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు లేదా %Nvidia% వంటి సెమీకండక్టర్ చిప్ మేకర్లకు ప్రయోజనంగా ఉంటాయి. ఈ నిర్ణయం ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థలో వాణిజ్య యుద్ధానికి కారణమయ్యే అనేక అంశాలకు ప్రతిస్పందనగా వచ్చింది. సుంకాలు విధించడం, ముఖ్యంగా చైనాకు, అమెరికాకు మదుపులు, ఉద్యోగాలు, స్టాక్ మార్కెట్ లాభాల విషయంలో ప్రతికూల ప్రభావాలు చూపించడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.




## జీరో ఫారెక్స్ కార్డ్ - క్రెడిట్ కార్డ్..వీటిలో ఏది బెస్ట్ ఛాయిస్



**న్యూఢిల్లీ-నవభూమి:** అనేక మందికి కొత్త ప్రయాణాలు చేయాలని ఆసక్తి ఉంటుంది. మరికొంత మంది ఎక్కువగా ప్రతి వారం లేదా నెలకోసారి టూర్ల కోసం వెళుతుంటారు. ఇలాంటి ప్రయాణికుల కోసం మార్కెట్లో రెండు రకాల ఆప్షన్లు ఉన్నాయి. వాటిలో జీరో ఫారెక్స్ కార్డులు, క్రెడిట్ కార్డులు కలవు. అయితే ఈ రెండింటినీ విశ్లేషించి, మీ ప్రయాణ విధానానికి ఏది సరిపోతుందో ఇక్కడ తెలుసుకుందాం. వీటి ద్వారా మీ ప్రయాణాల ఖర్చుల్లో తగ్గింపులను పొందవచ్చు. ముఖ్యంగా చెల్లింపుల విషయంలో సరైన ఎంపిక చేసుకోవడం వల్ల మీ ఖర్చులను నివారించుకోవచ్చు.

**1. కరెన్సీ మార్పిడి ఛార్జీలు**

జీరో ఫారెక్స్ కార్డులు: ప్రీ లోడ్ చేసే ఈ కార్డులు మీ మారకపు రేటును ముందుగానే లాక్ చేస్తాయి. అంటే, మీరు కార్డు లోడ్ చేస్తున్న సమయంలో ఉన్న రేటే వాడతారు. తరువాత ఎలాంటి మారకపు మార్కప్ ఉండదు. ఇది మారుతున్న మారకపు విలువల వల్ల వచ్చే భారం నుంచి కాపాడుతుంది.

క్రెడిట్ కార్డులు: వీటిపై సాధారణంగా 3% నుంచి 5% వరకు విదేశీ మారకపు మార్కప్ ఉంటుంది. అంటే ప్రతీ లావాదేవీపై అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. డైనమిక్ కరెన్సీ కన్వర్షన్ ఛార్జీలు కూడా ఉండొచ్చు

**2. %ూవీ% ఉపసంహరణ రుసుములు**

ఫారెక్స్ కార్డులు: బ్యాంక్ లేదా కార్డు ప్రొవైడర్‌ను బట్టి, ఒక్కో లావాదేవీకి %వి%2 నుంచి %వి%5 వరకు మాత్రమే ఛార్జ్ చేస్తారు. కొన్నిసార్లు, ఇది మినిమమ్ రుసుముగా కూడా ఉండవచ్చు

క్రెడిట్ కార్డులు: కనీసం 2-3% నగదు ప్రాసెసింగ్ ఫీజుతో పాటు, తక్షణ వడ్డీ చార్జీలు కూడా వస్తాయి. అంటే, మీరు %ూవీ% నుంచి డబ్బు తీసుకున్న రోజే వడ్డీ మొదలవుతుంది. ఇది చాలాసార్లు ఖరీదైన వ్యవహారంగా మారుతుంది.

**3. ఊహించని ఖర్చులు**

ఫారెక్స్ కార్డులు: వీటిలో సాధారణంగా హిడెన్ ఛార్జీలు తక్కువగా ఉంటాయి. అయితే, కార్డును ఎక్కువ కాలం వాడకపోతే కొన్ని బ్యాంకులు ఇతర ఫీజులను విధించవచ్చు

క్రెడిట్ కార్డులు: వార్షిక రుసుములు, ఆలస్య చెల్లింపు పెనాల్టీలు, అంతర్జాతీయ లావాదేవీలకు అదనపు ఛార్జీలు ఉన్నాయి. ఇవన్నీ కలిపి ఖర్చులను పెంచుతాయి

**4. భద్రత – మోసం రక్షణ**

ఫారెక్స్ కార్డులు: ఇవి ప్రీపెయిడ్ కార్డులు కాబట్టి, మీరు లోడ్ చేసిన మొత్తాన్ని వాడతారు. బ్యాంక్ అకౌంట్‌కు లింక్ చేయబడదు. అంటే, ఎవరికైనా మీ కార్డు దొరికినా పెద్దగా నష్టం ఉండదు

క్రెడిట్ కార్డులు: మోసం జరిగినప్పుడు ఛార్జ్ బ్యాక్ చేసే అవకాశాలు ఉన్నాయి. కానీ, కార్డు దొంగతనం అయితే భారీ నష్టాలకు దారితీయవచ్చు

**5. ఏది ఉచితం, ఏది ఖరీదైనది**

ఫారెక్స్ కార్డులు: ప్రీ లోడెడ్ కాబట్టి వడ్డీ అనే ప్రసక్తే లేదు. మీరు ఎంత లోడ్ చేస్తారో అంత వరకే వాడతారు

క్రెడిట్ కార్డులు: చెల్లింపులు సకాలంలో చేయకపోతే 30% నుంచి 42% వార్షిక వడ్డీ వర్తిస్తుంది. ఇది మించితే ఖర్చు పెరిగే ఛాన్సుంది.

**6. సౌలభ్యం**

ఫారెక్స్ కార్డులు: చాలా అంతర్జాతీయ రిటైలర్లు అంగీకరిస్తారు. కానీ హోటల్ రిజర్వేషన్‌లు లేదా కార్ రెంటల్‌లకు సెక్యూరిటీ డిపాజిట్ అవసరం. ఇవి ఎప్పుడూ ఉపయోగకరంగా ఉండకపోవచ్చు

క్రెడిట్ కార్డులు: ఎక్కడైనా పనిచేస్తాయి. హోటళ్ళు, ఫ్లైట్ బుకింగ్‌లు, లాస్ట్ మినిట్ షాపింగ్ అన్నింటికీ ఓకే. మీరు ఎలాంటి అడ్డంకి లేకుండా ప్రయాణించాలనుకుంటే ఇవి బెస్ట్ ఛాయిస్

**7. రివార్డులు – ప్రయోజనాలు**

ఫారెక్స్ కార్డులు: బేసిక్ ట్రాన్సాక్షన్‌కి మాత్రమే. దీనిలో రివార్డ్స్, క్యాష్‌బ్యాక్ వంటివి చాలా తక్కువ

క్రెడిట్ కార్డులు: క్యాష్ బ్యాక్, మైళ్ళు, ప్రయాణ బీమా, ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ వంటి అనేక ప్రయోజనాలు ఉంటాయి. దీన్ని వాడుతూ మీరు భవిష్యత్తు ప్రయాణాల కోసం పాయింట్లు పెంచుకుని వినియోగించుకోవచ్చు.

## తగ్గిన బంగారం ధర.. ఎంతంటే..



గతకొన్ని రోజుల నుంచి కస్టమర్లకు చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు నేడు స్వల్పంగా తగ్గాయి. నిన్న ( ఏప్రిల్ 13)న 24 క్యారెట్ల బంగారం ధర గ్రాము 9,567 రూపాయలు ఉండింది. 22 క్యారెట్ల బంగారం ధర గ్రాము 8,770 రూపాయలు ఉండింది. ఇక, 18 క్యారెట్ల బంగారం ధర గ్రాము 7,176 రూపాయలు ఉండింది. నేడు మూడు రకాల బంగారంపై ధరలు తగ్గాయి. పదులు, వేలు కాదు.. కేవలం ఒక రూపాయి మాత్రమే.. ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర 9,566 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారం ధర 8,769 రూపాయలు.. ఇక, 18 క్యారెట్ల బంగారం ధర 7,175 రూపాయలుగా ఉంది.అదే పది గ్రాముల బంగారం ధర విషయానికి వస్తే.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87,690 రూపాయలు ఉంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,660 రూపాయలు.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 71,750 రూపాయలు ఉంది. సిల్వర్ ధరల విషయానికి వస్తే.. సిల్వర్ రేటు కూడా స్వల్పంగా తగ్గింది. నిన్న గ్రాము సిల్వర్ ధర 110 రూపాయలు ఉండింది. కేజీ సిల్వర్ ధర 1,10,000 రూపాయలు ఉండింది. ఈ రోజు గ్రాముపై 10 పైసలు తగ్గింది. గ్రాము సిల్వర్ ధర నేడు 109.90 రూపాయలుగా ఉంది. కేజీ సిల్వర్ ధర 109,900 రూపాయలుగా ఉంది.

## కన్వర్టిబుల్ రిఫ్రిజిరేటర్‌తో రిఫ్రిజిరేషన్‌ను పునర్నిర్వచించిన వర్ల్‌పూల్




**న్యూఢిల్లీ-నవభూమి:** వర్ల్‌పూల్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ, గృహోపకరణాలలో అగ్రగామి వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా, రిఫ్రిజిరేషన్ టెక్నాలజీలో గణనీయమైన టెక్నాలజీ అప్‌గ్రేడ్‌ను, అత్యుత్తమ ఆవిష్కరణ- భారతదేశపు వేగవంతమైన కన్వర్టిబుల్ రిఫ్రిజిరేటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని సగర్వంగా ప్రకటించింది. వర్ల్‌పూల్ ఇంటెలిఫ్రెష్ ప్రో శ్రేణి టాప్ మౌంట్ (ఫ్రాస్ట్-ఫ్రీ) రిఫ్రిజిరేటర్లు అదనపు ఆహారాన్ని స్టోర్ చేసుకునేందుకు తెలివైన మార్గాన్ని అందిస్తాయిబీ ఇది దాని ఫ్రీజర్‌ను కేవలం 10 నిమిషాల్లోనే ఫ్రిజ్‌గా మారుస్తుంది!

నేటి తరం వినియోగదారులు స్మార్ట్, సమయం ఆదా చేసే పరిష్కారాలను కోరుకుంటున్నారు. రిఫ్రిజిరేటర్ల ప్రపంచంలో, కన్వర్టిబిలిటీ అనేది తప్పనిసరిగా కలిగి ఉండవలసిన తాజా అవసరంగా మారింది. కానీ, వాస్తవ ప్రపంచంలో వేగం అనేది నిజంగా ముఖ్యమైనది. మీరు కిరాణా సామాగ్రిని స్టోర్ చేసుకుంటున్నా, పండగ వేడుకలకు సిద్ధమవుతున్నా, లేదా చివరి నిమిషంలో వచ్చే అతిథులు ఉండేందుకు వసతి కల్పిస్తున్నా, ఫ్రీజర్-టు-ఫ్రిజ్‌లి మార్పిడికి గంటల తరబడి వేచి ఉండటం ఇకపై ఒక ఎంపిక కాదు. వినియోగదారుల అభిప్రాయాల నుంచి ప్రేరణ పొందిన వర్ల్‌పూల్, టాప్-మౌంట్ ఫ్రాస్ట్-ఫ్రీ రిఫ్రిజిరేటర్‌ల ఇంటెలిఫ్రెష్ ప్రో శ్రేణిని మెరుగుపరిచింది. దీనితో ఫ్రీజర్ 10 నిమిషాల కన్నా తక్కువ సమయంలోనే ఫ్రిజ్‌గా మారుతుంది- తక్షణమే అదనపు స్టోరేజ్ స్థలాన్ని అందిస్తుంది!

భారతదేశపు అత్యంత వేగవంతమైన కన్వర్టిబుల్ రిఫ్రిజిరేటర్ శ్రేణి సమగ్ర ఆహార సంరక్షణను అందించేందుకు వర్ల్‌పూల్ తయారు చేసింది. ఇది 2%X% పొడవైన విటమిన్ రిటెన్షన్‌ను, 99% వరకు బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించే మైక్రోబ్లాక్ టెక్నాలజీతో – ఆహారాన్ని ఎక్కువ కాలం తాజాగా, సురక్షితంగా ఉంచడంలో సహాయపడుతుంది.

వర్ల్‌పూల్ యాజమాన్యపు హక్కు కలిగిన 6వ సెన్స్ టెక్నాలజీ అనేది కన్వర్టిబుల్ శ్రేణి అసమానమైన అనుకూలతను అందించేలా తయారు చేశారు. ఇది 10 ప్రత్యేకమైన, సంబంధిత రిఫ్రిజిరేషన్ మోడ్‌లతో, వినియోగదారులు వారి జీవనశైలికి అనుగుణంగా వారి రిఫ్రిజిరేటర్ సెట్టింగ్‌లను మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది- తాజా కిరాణా సామాగ్రిని నిల్వ చేయడం నుంచి పార్టీని నిర్వహించడం, లేదా కాలానుగుణంగా రుచికరమైన పదార్థాలను నిల్వ చేయడం వరకు.

**ఆధునిక గృహాలకు సాటిలేని లక్షణాలు:**

భారతదేశంలో అత్యంత వేగవంతమైన మార్పిడి: ఫ్రీజర్ నుండి ఫ్రిజ్‌లిగా కేవలం 10 నిమిషాల్లో మారుతుంది

10-ఇన్-1 కన్వర్టిబుల్ మోడ్‌లు: ప్రతి అవసరానికి వ్యక్తిగతీకరించిన రిఫ్రిజిరేషన్ పరిష్కారాలు

6వ సెన్స్ టెక్నాలజీ: ప్రత్యేకమైన 6వ సెన్స్ టెక్నాలజీ ఉష్ణోగ్రత, తేమ మరియు గాలి ప్రసరణను శ్రమరహితంగా గ్రహించి నిర్వహిస్తుంది. దీనితో ఒకే బటన్‌ను నొక్కితే మీకు పరిపూర్ణ సౌకర్యాన్ని అందిస్తుంది.

**ప్రీమియం సౌందర్యం: స్టైలిష్ వంటగది కోసం అతుకులు లేని ఇంటీరియర్స్ మరియు సొగసైన బాహ్య అలంకరణలు**

అత్యుత్తమ సౌలభ్యం: విశాలమైన డిజైన్, టఫ్ గ్లాస్ షెల్ఫ్‌లు మరియు స్మార్ట్ స్టోరేజ్ పరిష్కరణలు

భారతదేశంలో అత్యంత వేగవంతమైన కన్వర్టిబుల్ శ్రేణి అయిన ఇంటెలిఫ్రెష్ ప్రో టాప్ మౌంట్ రిఫ్రిజిరేటర్లకు టెక్నాలజీ అప్‌గ్రేడ్ గురించి వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్-మార్కెటింగ్ నకుల్ తివారీ మాట్లాడుతూ, "ఇంటెల్లిఫ్రెష్ ప్రో శ్రేణి కన్వర్టిబుల్ టాప్ మౌంట్ (ఫ్రాస్ట్-ఫ్రీ) రిఫ్రిజిరేటర్‌లను ఫ్రీజర్ నుంచి ఫ్రిజ్‌కు తక్షణ మార్పిడిని అందించేందుకు మేము ఉత్సాహంగా ఉన్నాము! భారతదేశంలో అత్యంత వేగవంతమైన కన్వర్టిబుల్ రిఫ్రిజిరేటర్ ఇప్పుడు మరింత ఎక్కువ సౌలభ్యం, బహుముఖ ప్రజ్ఞను అందిస్తుంది. ఈ అప్‌గ్రేడ్ వర్ల్‌పూల్ ఆవిష్కరణను వినియోగదారు-కేంద్రీకృత పరిష్కారాలను అందించడంలో కొనసాగుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని వివరించారు.

## 6 నెలల్లో 20,000 యూనిట్లు అమ్ముడైన విండ్సర్!




**న్యూఢిల్లీ-నవభూమి:** MG% విండ్సర్, భారతదేశపు ఉత్తమంగా అమ్ముడయ్యే %EV% మరొక గొప్ప మైలురాయిని సాధించిందని JSW MG% మోటార్ ఇండియా ఈ రోజు ప్రకటించింది. ఇది విడుదలైన 6 నెలలు లోగా రికార్డ్ సమయంలో 20,000 యూనిట్లు అమ్ముడై ఇప్పుడు అత్యంత వేగవంతమైన EV%గా ఇప్పుడు మారింది. %వీ+% విండ్సర్ మెట్రోస్ మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు నుండి ఒకే విధంగా సుస్థిరమైన అత్యధిక సేల్స్ ను పొందింది, %EV% విభాగంలో ఒక మార్గదర్శిగా మారింది. ఈ సాధించిన మైలురాయి గురించి వ్యాఖ్యానిస్తూ, రాకేష్ సేన్, డైరెక్టర్ సేల్స్ మార్కెటింగ్, %జీఓ వీ+% మోటార్ ఇండియా ఇలా అన్నారు, "ఇది విడుదలైన నాటి నుండి, %వీ+% విండ్సర్ తమ సాటిలేని విలువ ప్రతిపాదనతో కారు బయ్యర్లకు ఆనందం కలిగించింది. కస్టమర్లు దాని ఆధునిక డిజైన్, సహజమైన టెక్ ఫీచర్లు, విశాలమైన కేబిన్ ను ప్రశంసించారు. ఇవన్నీ సుస్థిరమైన మరియు చవకైన డ్రైవింగ్ అనుభవంతో కలిసి వచ్చాయి. ఇంకా, %వీ+% విండ్సర్ తో, మేము కాటగిరి అడ్డంకులను మేము విజయవంతంగా పరిష్కరించాము మరియు మా వినూత్నమైన విధానం ద్వారా భారతదేశంలో %EV%లలో పలు అపోహలను తొలగించింది. ఇది జీవనశైలిని అనుసరించడానికి కొత్త కస్టమర్లకు వీలు కల్పించింది. ఈ అంశాలు రికార్డ్ సమయంలో 20,000 సేల్స్ మైలురాయిని సాధించడానికి అత్యంత వేగవంతమైన EV మోడల్ గా మారడానికి MG విండ్సర్ ను ప్రోత్సహించింది.

%MG% విండ్సర్, భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ CUV EV విభాగంలో మార్పులు కలిగించింది మరియు ఆటోమోటివ్ పరిశ్రమలో ఆధునిక అద్భుతంగా ఆవిర్భవించింది, సౌకర్యం, స్టైల్ మరియు టెక్నాలజీలను అందించింది. ప్రారంభపు %BaaS% ధర రూ. 9.99%ూ%రూ 3.9/కిమీం, ఈ సిడాన్ వంటి విశాలమైన స్థలం మరియు %SUV% వంటి విలక్షణతలను కలిపింది. %MG% విండ్సర్ 38 kWh Li-ion% బ్యాటరీ ప్యాక్ తో లభిస్తోంది, 100 %ఖఓ (136జూం%) పవర్ మరియు 200Nm టార్క్ అందిస్తోంది. %CUV% సింగిల్ ఛార్జ్‌తో ప్రభావితపరిచే 332 %km++ ARAI%చే ధృవీకరించబడిన రేంజ్ ను అందిస్తోంది. %MG% విండ్సర్ ఆధునిక 'ఏరోగ్లైడ్' డిజైన్ విధానంలో లభిస్తోంది, సంప్రదాయబద్ధమైన విభాగం భావనలో మార్పు కలిగించింది. కారు లోపల, 'ఏరో లౌంజ్' సీట్లు బిజినెస్ - తరగతికి చెందిన సౌకర్యాన్ని అందిస్తాయి. ఇవి 135 డిగ్రీల రిక్లైన్ తో అత్యంత సౌకర్యం అందిస్తాయి. ఇంకా, కన్సోల్ పై భారీ 15.6" గ్రాండ్ వ్యూ టచ్ డిస్ ప్లే సహజమైన డ్రైవింగ్ అనుభవం ఇస్తుంది.

## ఈ 5 క్యాష్ ట్రాన్సాక్షన్లు చేస్తున్నారా.. మీకూ ఐటీ నోటీసులొస్తాయ్! బీ అలర్ట్..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఆదాయపు పన్ను శాఖ ఇప్పుడు మీ ఆర్థిక లావాదేవీలపై నిశితంగా దృష్టి సారిస్తోంది. మీ ఖర్చులు, ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించడానికి డేటా అనలిటిక్స్ ఇంకా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాధనాలను ఉపయోగిస్తోంది. బ్యాంకు స్టేట్‌మెంట్‌లు, పెట్టుబడులు, ఆస్తి లావాదేవీలు, ప్రయాణ సంబంధిత సమాచారంతో పాటు, మీ యజమాని, ట్రావెల్ ఏజెన్సీ లేదా స్టాక్ ఎక్స్ఛేంజ్ నుంచి కూడా సమాచారం సేకరిస్తుంది. ఏదైనా తేడా కనిపిస్తే.. ఇన్‌కంటాక్స్ విభాగం నోటీసు పంపవచ్చు అలాగే విచారణ కూడా ప్రారంభించవచ్చు. అయితే, పన్ను అధికారులు ఎల్లప్పుడూ ఎక్కువ విలువ కలిగిన నగదు లావాదేవీలపై ప్రత్యేక నిఘా ఉంచుతారు. ముఖ్యంగా ఇప్పుడు చెప్పుకోబోయే కొన్ని ట్రాన్సాక్షన్లపై కచ్చితంగా ఐటీ శాఖ దృష్టి సారిస్తుంటుంది. అవేంటో తెలుసుకుందాం.

పొదుపు ఖాతాలో పెద్ద మొత్తంలో నగదు జమ చేయడం: ఒక ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు) మీరు రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదును మీ పొదుపు ఖాతాలో జమ చేస్తే, అది ఒకే ఖాతాలో లేదా అనేక ఖాతాలలో కలిపి ఉన్నా, బ్యాంకు దాని సమాచారాన్ని పన్ను శాఖకు తెలియజేస్తుంది. దీని అర్థం మీరు పన్ను ఎగవేశారని కాదు, కానీ మీకు ఇంత డబ్బు ఎక్కడి నుండి వచ్చిందని శాఖ ఖచ్చితంగా అడగవచ్చు. సమాధానం సంతృప్తికరంగా లేకపోతే లేదా మీ ఆదాయానికి సరిపోలకుంటే, జరిమానా కూడా విధించవచ్చు.క్యాష్‌తో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడం: ఈ రోజుల్లో ఎఫ్‌డీ రేట్లు పెరిగాయి. కాబట్టి చాలా మంది అందులో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడుతున్నారు. కానీ మీరు ఒక సంవత్సరంలో రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విలువైన ఎఫ్‌డీలను నగదు రూపంలో చేస్తే, ఇది కూడా శాఖ దృష్టికి రావచ్చు. మీరు ఆ మొత్తాన్ని అనేక బ్యాంకుల్లో విభజించి జమ చేసినప్పటికీ, మొత్తం రూ. 10 లక్షలు దాటితే, అది తెలుస్తుంది. కాబట్టి, కోసం ఉపయోగించిన డబ్బు మూలం స్పష్టంగా ఉండాలి.షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ లేదా బాండ్లలో నగదు పెట్టుబడి: మీరు షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, బాండ్లు లేదా డిబెంచర్‌లలో రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదును పెట్టుబడి పెడితే, దీని సమాచారం కూడా పన్ను శాఖకు వెళుతుంది. మీకు వెంటనే నోటీసు రావడం తప్పనిసరి కానప్పటికీ, మీ ఆదాయానికి, పెట్టుబడికి మధ్య పెద్ద వ్యత్యాసం గుర్తిస్తే.. విచారణ ఉండవచ్చు. నగదు రూపంలో పెట్టుబడి పెట్టడం అనుమానాస్పదంగా ఉంటుంది, ఎందుకంటే దీనికి డిజిటల్ రికార్డ్ ఉండదు.

నగదు రూపంలో క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించడం: మీరు ప్రతి నెల రూ. 1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ క్రెడిట్ కార్డ్ బిల్లును నగదు రూపంలో చెల్లిస్తే, ఇది కూడా పన్ను శాఖ రికార్డులలోకి వస్తుంది. దీనికి నేరుగా నోటీసు రాకపోవచ్చు, కానీ మీకు ఇంత నగదు ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్న తలెత్తవచ్చు. కాబట్టి, అటువంటి పెద్ద లావాదేవీలను డిజిటల్‌గా చేయడం మంచిది.

ఆస్తి కొనుగోలు చేసేటప్పుడు నగదు చెల్లింపు: మీరు రూ. 30 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విలువైన ఆస్తిని కొనుగోలు చేస్తే, మీరు ఆ మొత్తం మూలాన్ని చెప్పాలి. నగరాల్లో ఈ పరిమితి రూ. 50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 20 లక్షలు. కొన్ని రాష్ట్రాల్లో ఈ పరిమితి మరింత కఠినంగా ఉండవచ్చు. మీరు నగదు రూపంలో చెల్లింపు చేసి దాని మూలాన్ని చెప్పకపోతే, పన్ను శాఖ మీకు రుజువు అడగవచ్చు. మీరు దానిని రిజిస్ట్రేషన్ పత్రాలలో చూపించవచ్చు లేదా ఫారం 26%QB% ద్వారా సమాచారం ఇవ్వవచ్చు.

**పన్ను శాఖ నుంచి మీకు నోటీసు వస్తే ఏమి చేయాలి?**

మొదటగా, భయపడవద్దు. మీ ముఖ్యమైన పత్రాలన్నింటినీ భద్రంగా ఉంచండి – బ్యాంకు స్టేట్‌మెంట్‌లు, పెట్టుబడి రుజువులు, నగదు ఎక్కడి నుంచి వచ్చిందో దాని ఖాతా (వారసత్వం, వ్యాపార ఆదాయం మొదలైనవి). మీకు ఏదైనా అర్థం కాకపోతే, తప్పకుండా విశ్వసనీయ పన్ను నిపుణుడు లేదా CA ని సంప్రదించండి. పన్ను నియమాలను పాటించడం, పారదర్శకతను పాటించడం పెద్ద సమస్యల నుంచి మిమ్మల్ని కాపాడుతుంది.

## ఐఎఫ్‌పి సహకారంతో 'డీప్ డైవ్'తో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పిన కెనాన్- హ్యాండ్స్-ఆన్ లెర్నింగ్ ద్వారా కస్టమర్ ఎంగేజ్‌మెంట్‌ను పునర్నిర్వచించే వినూత్న ప్రయత్నం






**న్యూఢిల్లీ-నవభూమి:** సృజనాత్మక సముదాయాలను సాధికారపరచడంలో తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ప్రముఖ డిజిటల్ ఇమేజింగ్ కంపెనీలలో ఒకటైన కెనాన్ ఇండియా, 'డీప్ డైవ్'ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది ఔత్సాహిక చిత్రదర్శకులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్‌లను దృశ్య కథ చెప్పే కళ, సైన్సులో సమగ్ర నైపుణ్యంతో సన్నద్ధం చేసేందుకు రూపొందించిన పరిశ్రమ- మొదటి మాస్టర్‌క్లాస్.క్రియేటర్లకు మొదటి మొదటి ప్రపంచ సమాజమైన ఐఎఫ్‌పి సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాస్టర్‌క్లాస్, పరిశ్రమలోని అనుభవజ్ఞులు, దర్శకులతో కలిసి %ఝుఅశీఅ% ఇండియా నార్త్ స్టార్ అలయన్స్ భాగస్వాములు – ఎపర్చర్, ఈజో మరియు సెన్‌హైజర్‌లతో సంక్లిష్టమైన వర్క్‌ఫ్లోలు, పోస్ట్-ప్రొడక్షన్ సమస్యలను కూడా అన్వేషిస్తుంది. ఇందులో పాల్గొనేవారు కెనాన్ నుంచి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతారు. సిద్ధార్థ్ శర్మ, రవి కె చంద్రన్, సంతోష్ శివన్, ఆనంద్ రతి, సుదీప్ ఛటర్జీ, జి వెంకట్ వంటి ప్రఖ్యాత ఫోటోగ్రాఫర్లు మరియు చిత్రనిర్మాతలు ఉన్న కెనన్ అంబాసిడర్ల మార్గదర్శకత్వంలో పూర్తి ప్రణాళిక, ప్రొడక్షన్ పోస్ట్-ప్రొడక్షన్ వర్క్‌ఫ్లోను పొందుతారు. ఈ మాస్టర్ క్లాస్ ఒక అనుభవపూర్వక ప్రయాణంగా రూపొందించగా, దీనిలో పాల్గొనేవారు కెనన్ అధునాతన ఇమేజింగ్ టెక్నాలజీని నేర్చుకోవడమే కాకుండా అందులో మమేకం అయ్యేలా చేస్తుంది. ఇది వారు పరిశ్రమ అనుభవజ్ఞుల నుంచి ఆచరణాత్మకమైన, క్రియాశీలక అనుభవాన్ని పొందేలా చేయడంతో పాటు పూర్తి పోస్ట్-ప్రొడక్షన్ వర్క్‌ఫ్లోల గురించి సరైన జ్ఞానాన్ని కలిగి ఉండేలా చేస్తుంది.

ఈ ప్రయత్నం, సహకారం గురించి కెనాన్ ఇండియా అధ్యక్షుడు మరియు సీఈఓ తోషియాకి నోమురా మాట్లాడుతూ, "కెనాన్‌లో, మేము సృష్టికర్తలను ఎంతో విలువైనవారిగా భావిస్తాము. వారి అపరిమిత సృజనాత్మక సామర్థ్యాన్ని నమ్ముతాము. నిజంగా రాణించేందుకు, సృష్టికర్తలకు ప్రేరణ కన్నా ఎక్కువ అవసరమని మేము గుర్తించాము- వారికి సరైన జ్ఞానం, అత్యాధునిక సాంకేతికత మరియు సరిహద్దులను అధిగమించేందుకు వారికి ఆచరణాత్మక అనుభవం అవసరం. వారు కేవలం దృశ్య కథకులుగా కాకుండా పరిపూర్ణ షాట్‌ను సంగ్రహించడం నుంచి మెరుగుపెట్టిన తుది ఉత్పత్తిని అందించడం వరకు మొత్తం వర్క్‌ఫ్లోను ప్రావీణ్యం సంపాదించేందుకు పరిణామం చెందాలి. డీప్ డైవ్‌తో, యువ, ప్రతిభావంతులైన చిత్రదర్శకులు మరియు ఫోటోగ్రాఫర్‌లు వాస్తవ ప్రపంచ నైపుణ్యాన్ని పొందగల, పరిశ్రమ నాయకులతో నిమగ్నమయ్యేలా, కెనాన్ అధునాతన ఇమేజింగ్ టెక్నాలజీ పరివర్తన శక్తిని అనుభవించగల అనుభవ వేదికను సృష్టించినందుకు కెనాన్ గర్విస్తోంది. ఇటువంటి ప్రయత్నాలతో, తదుపరి తరం సృజనాత్మక దార్శనికులకు సాధికారత కల్పించడం ద్వారా, మొత్తం పర్యావరణ వ్యవస్థ వృద్ధిని సులభతరం చేస్తున్నందుకు కెనాన్ గర్విస్తోంది" అని తెలిపారు.

మల్టీ-సిటీ ఎక్స్‌పీరియన్షియల్ కార్యక్రమంగా, ఈ ప్రయాణానికి వివాహం, సినిమా మరియు ఫ్యాషన్ ఫిల్మ్ మేకింగ్ పరిశ్రమలకు చెందిన ప్రఖ్యాత నిపుణులు ఉన్నారు. వారు కెనాన్ అత్యాధునిక ఇమేజింగ్ సొల్యూషన్‌లను ఉపయోగించి కలర్ గ్రేడింగ్, ఎల్‌యుటీలు మరియు పోస్ట్-ప్రొడక్షన్ టెక్నిక్‌లపై ప్రత్యక్ష ప్రదర్శనలకు నాయకత్వం వహిస్తారు. గుర్‌గావ్‌లో తొలిసారిగా అందుకున్న అద్భుతమైన విజయం తర్వాత, కెనన్ అంబాసిడర్ సిద్ధార్థ్ శర్మ నేతృత్వంలో జరిగిన హైదరాబాద్ మాస్టర్‌క్లాస్ కూడా ఉత్సాహంగా పాల్గొంది. పరిశ్రమలో ఇటువంటి లీనమయ్యే, ఆచరణాత్మక అభ్యాస అనుభవాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను మరింత నొక్కి చెబుతుంది.మార్గదర్శక ఇమేజింగ్ పరిష్కారాల వారసత్వంతో, కెనాన్ ఇండియా సృష్టికర్త పర్యావరణ వ్యవస్థలో ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతను పెంపొందిస్తూనే ఉంది.

## భారత్‌లో డీజిల్‌కు డిమాండ్ తగ్గుతోంది..! కారణాలు ఏంటంటే..?

**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో డీజిల్ డిమాండ్ తగ్గింది. ఆర్థిక వ్యవస్థ మందగమనం, క్లీన్ ఎనర్జీ వినియోగం పెరగడమే దీనికి ప్రధాన కారణం. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ విడుదల చేసిన తాత్కాలిక డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు) డీజిల్ వినియోగం కేవలం రెండుశాతమే పెరిగి 91.4 మిలియన్ టన్నులకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం 2023-24లో 4.3శాతం, 2022-23లో 12.1శాతం కంటే తక్కువగానే ఉన్నది. భారతదేశంలో ఉపయోగించే చమురులో 40 శాతం డీజిల్‌దే. గత కొన్ని సంవత్సరాల్లో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో డీజిల్ వినియోగం తగ్గుతూ వస్తు న్నది. పెట్రోల్‌తో పోలిస్తే డీజిల్ వినియోగం తగ్గడానికి ప్రధాన కారణం ఎలక్ట్రికల్ వాహనాలే కారణమని పరిశ్రమ వర్గాలు పేర్కొంటు న్నాయి.ఢిల్లీ, ముం బయి వంటి నగరాల్లో ఎలక్ట్రిక్ బస్సులను ప్రోత్సహిస్తున్నారు. టైర్-2, టైర్-3 నగరాల్లోనూ ఈ-రిక్షాల వాడకం పెరిగింది. దాంతో పట్టణ ప్రజారవాణా వ్యవస్థ లో డీజిల్ వినియోగం తగ్గుతూ వస్తున్నది. అలాగే, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, బిగ్‌బాస్కెట్ వంటి కంపె నీలు సైతం ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగిస్తున్నాయి. పెట్రోల్ వినియోగం 7.5 శాతం పెరిగి 40 మిలియన్ టన్నులకు చేరగా.. ఎల్‌పీజీ డిమాండ్ 5.6 శాతం పెరిగి 31.32 మిలియన్ టన్నులకు చేరుకుంది. విమానయాన రంగంలో 2024-25లో జెట్ ఇంధన వినియోగం దాదాపు 9 శాతం పెరిగి దాదాపు 9 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా. నాఫ్తాకు డిమాండ్ 4.8 శాతం తగ్గి 13.15 మిలియన్ టన్నులకు చేరుకోగా, ఇంధన చమురు వినియోగం దాదాపు ఒక శాతం తగ్గి 6.45 మిలియన్ చేరింది. రోడ్డు నిర్మాణంలో ఉపయోగించే బిటుమెన్ వినియోగం 5.4 శాతం తగ్గి 8.33 మిలియన్ టన్నులకు చేరుకుంది. పెట్రోలియం కోక్ డిమాండ్ 8.6 శాతం పెరిగింది.

## ఎఫ్‌పీఐల అమ్మకాలు రూ.31,575 కోట్లు

**న్యూఢిల్లీ-నవభూమి:** విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) ఈ నెలలో ఇప్పటి వరకు భారత మార్కెట్ నుంచి రూ.31,575 కోట్లు ఉపసంహరించారు. అంతకు ముందు మార్చి 21 నుంచి 28 తేదీల మధ్య కాలంలో ఎఫ్‌పీఐలు నికరంగా రూ.30,927 కోట్లు ఇన్వెస్ట్ చేయడంతో మార్చి నెలలో తరలించిన నికర నిధుల విలువ రూ.3,973 కోట్లకు తగ్గింది. ఫిబ్రవరిలో రూ.34,574 కోట్లు, జనవరిలో రూ.78,027 కోట్ల మొత్తాలను ఎఫ్‌పీఐలు తరలించుకుపోయారు. దీంతో ఏడాది మొత్తం మీద ఎఫ్‌పీఐలు ఉపసంహరించుకున్న నిధుల పరిమాణం రూ.1.48 లక్షల కోట్లకు చేరింది.

## ఏఐ మాయ.. అమూల్ బేబీ నుంచి నిర్మా గర్ల్ వరకూ.. ఐకానిక్ మస్కట్‌లకు ప్రాణం పోసిన నెటిజన్..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. ప్రస్తుతం ఎవరి నోట విన్నా ఇదే మాట. ఇప్పుడు ఇది సర్వాంతర్యామి అయిపోయింది. ఏఐ ద్వారా వింతలు వినోదాలు సృష్టిస్తున్నారు. 20 ఏళ్ల వయసు వారిని 80 ఏళ్ల వృద్ధులుగా, క్రికెటర్లను పండ్లు అమ్ముకునే వాళ్లుగా, బిలియనీర్లను మురికివాడల్లో నివసించేవాళ్లుగా.. ఇలా ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టుగా సృష్టించిన సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అలాంటి వీడియోనే ఇప్పుడు మరొకటి వెలుగులోకి వచ్చింది.ప్రముఖ డెయిరీ బ్రాండ్ అమూల్ యాడ్‌లో కనిపించే చిన్నారి బొమ్మ (%గూఎబశ్రీ +అతీశ్రీ%), దేశీయ విమానయాన సంస్థ ఎయిర్




ఇండియా మహారాజా , పార్లేజీ బిస్కట్ పాపాయి, నిర్మా గర్ల్.. గతంలో ఈ కార్టూన్లు ఎంతో ప్రాచుర్యం పొందాయి. అయితే, ఈ బొమ్మలకు ప్రాణం పోస్తే ఎలా ఉంటుందనే ఆలోచనకు రూపమిచ్చాడు ఓ నెటిజన్. కృత్రిమ మేధ సాయంతో ఆ బొమ్మలతో ఓ వీడియో రూపొందించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అమూల్ బేబీ చిప్స్ తినడం, ఎయిర్ ఇండియా మహారాజా తన ప్రత్యేకమైన స్టైల్‌లో చిరునవ్వులు చిందించడం, నిర్మా గర్ల్ డ్యాన్స్ చేయడం ఈ వీడియోలో చూడొచ్చు. ఈ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.



## స్విట్జర్లాండ్‌కు పారిపోయేందుకు స్కెచ్ వేసిన మెహుల్ చోక్సీ..!



**న్యూఢిల్లీ-నవభూమి:** పీఎన్‌బీ మోసం కేసులో నిందితుడైన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేశారు. అతన్ని పట్టుకునేందుకు భారత దర్యాప్తు సంస్థలు ఏడేళ్లుగా నిరంతరం కృషిచేస్తున్నాయి. ఈ ఆర్థిక నేరగాడి కదలికలపై నిఘా పెడుతూ వచ్చిన దర్యాప్తు సంస్థలు.. ఆయనకు సంబంధించిన సమాచారాన్ని ఆయా దేశాలతో పంచుకుంటూ వచ్చి.. భారత్‌లో వాంటెడ్ అయిన వజ్రాల వ్యాపారిని ఎట్టకేలకు బెల్జియంలో అరెస్ట్ అయ్యేలా దర్యాప్తు సంస్థలు కృషి చేశాయి. చోక్సీ నేరాలకు సంబంధించిన కీలక పత్రాలను, ఇతర సమాచారాన్ని అందించి అరెస్ట్ అయ్యేలా చేశాయి. ఈ సమయంలోనే ఆర్థిక నేరగాడు స్విట్జర్లాండ్‌కు పారిపోయేందుకు ప్రణాళిక వేస్తున్నట్లు గుర్తించిన అక్కడి పోలీసులు ఈ నెల 12న అరెస్ట్ చేశారు.

గీతాంజలి గ్రూప్ యజమాని అయిన ఆయన.. తన మేనల్లుడు నీరవ్ మోదీ, అతని అమీ మోదీ, సోదరుడు నిషాల్ మోదీతో కలిసి పంజాబ్ నేషన్ బ్యాంక్‌లో రూ.12,636 కోట్లు రుణమోసం చేశారు. మోసం వెలుగు చూడడానికి కొద్ది రోజుల ముందు 2018లో దేశం విడిచిపారిపోయారు. పెట్టుబడుల పేరు చెప్పి ఆంటిగ్వా పౌరసత్వం తీసుకున్నాడు. 2021లో చోక్సీని డొమినికన్ రిపబ్లిక్‌లోకి అక్రమంగా ప్రవేశించాడంటూ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ఆయనను కస్టడీలోకి తీసుకునేందుకు సీబీఐ బృందం కరేబియన్ దేశానికి చేరుకుంది. మెహుల్ చోక్సీ తరపు న్యాయవాదులు డొమినికన్ కోర్టును ఆశ్రయించారు. ఆయన చికిత్స కోసం ఆంటిగ్వాకు వెళ్లాల్సి ఉందని.. ఆ తర్వాత విచారణను ఎదుర్కొనేందుకు తిరిగి వస్తానని కోర్టుకు తెలిపారు. దాదాపు 51 రోజుల పాటు జైలులో ఉన్న ఆయనకు కోర్టు బెయిల్ ఇచ్చింది. దాంతో భారత్‌కు రాకుండా తృటిలో తప్పించుకోగలిగారు. ఈ సమయంలో సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనపై నిఘా పెట్టింది. కదలికలను బెల్జియంలో గుర్తించి.. ఆ దేశ దర్యాప్తు సంస్థలకు సీబీఐ, ఈడీ సమాచారం అందించాయి. ఫ్రాడ్‌కు సంబంధించిన అన్ని పత్రాలు పంపారు. ఈ క్రమంలో చోక్సీ స్విట్జర్లాండ్‌కు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నట్లు బెల్జియం పోలీసులు గుర్తించారు. దాంతో వెంటనే ఆయనను పోలీసులు అరెస్టు చేశారు.చోక్సీ భార్య ప్రీతి బెల్జియం పౌరురాలు. బెల్జియంలో రెసిడెన్సీ కార్డు పొందేందుకు ఆయన తప్పుడు పత్రాలు సమర్పించినట్లు అధికారులు గుర్తించారు. భారత్‌తో పాటు ఆంటిగ్వా పౌరసత్వం ఉన్న విషయాన్ని దాచి పెట్టారు. ఇదిలా ఉండగా.. బ్లడ్ క్యాన్సర్ చికిత్స కోసం బెల్జియంలో ఉన్నందున భారత్‌కు తిరిగి రాలేనని ఫిబ్రవరిలో మెహుల్ చోక్సీ తరపు న్యాయవాది ముంబయి కోర్టుకు తెలిపారు. పరారీలో ఉన్న ఈ వ్యాపారవేత్త భారతీయ దర్యాప్తు సంస్థలకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుపగా.. ఈ విజ్ఞప్తిని కోర్టు తిరస్కరించింది. మరో వైపు ఆయనను బెల్జియం నుంచి భారత్‌కు తీసుకువచ్చే దిశగా ఏజెన్సీలు ప్రయత్నాలు మొదలుపెట్టాయి. మెహుల్ చోక్సీ లీగల్ టీమ్ బెయిల్ కోసం దరఖాస్తు దాఖలు చేస్తామని, భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తామని తెలిపింది.

## పెళ్లి వాళ్లపై కందిరీగల దాడి.. వరుడు సహా 25 మందికి గాయాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** హిమాచల్ ప్రదేశ్ లో ఊహిం చని ఘటన జరిగింది. పెళ్లి కార్యక్రమాల్లో భాగంగా ఆలయానికి వెళ్లిన ఓ కుటుం బంపై కందిరీగలు దాడి చేశాయి. ఈ దాడిలో ఒకే కుటుంబంలోని 25 మంది గాయపడ్డారు. ఈ ఘటన హమీర్‌పూర్ జిల్లాలోని రక్కడ్ గ్రామంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఓ కుటుంబం తమ కుమారుడి వివాహ కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఆలయానికి వెళ్లారు. అక్కడ పూజలు చేశారు. అనంతరం తిరిగి ఇంటికి వెళ్దామనుకునేలోపు వారికి ఊహించని అనుభవం ఎదురైంది. ఆలయ ప్రాంగణంలో అకస్మాత్తుగా వారిపై కందిరీగలు దాడి చేశాయి. ఈ దాడిలో వరుడు నవీన్ సింగ్ సహా మొత్తం 25 మంది గాయపడ్డారు. ప్రస్తుతం వారంతా నదౌన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. వరుడు సహా మిగిలిన వారిలో కొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడితో అప్పటి వరకూ ఎంతో సంతోషాలతో నిండిన ఆ ఇంట దుఃఖ వాతావరణం నెలకొంది. దాడి కారణంగా వివాహ కార్యక్రమాన్ని కొంతకాలం వాయిదా వేసుకున్నారు.

## కారుపై బాంబులు విసిరిన బైకర్లు.. తర్వాత ఏం జరిగిందంటే?



**లక్నో-నవభూమి:** వ్యాపారులు ప్రయాణించిన కారును ఇద్దరు వ్యక్తులు బైక్‌పై అనుసరించారు. ఒక చోట ఆ కారుపై బాంబులు విసిరి పారిపోయారు. దీంతో కారులో ఉన్న వారు భయాందోళన చెందారు. వెంటనే కారు దిగి అక్కడి నుంచి దూరంగా పరుగులుతీశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఈ సంఘటన జరిగింది. చక్ ఘాట్ ప్రాంతంలో నివసిస్తున్న శుభమ్, వేద్, విక్కీ ఒక పెళ్లికి హాజరయ్యేందుకు కారులో బయలుదేరారు. సోమవారం రాత్రి 9 గంటల సమయంలో నారిబారి ప్రాంతంలో ఆ కారు ఆగింది.కాగా, బైక్‌పై అనుసరిస్తున్న ఇద్దరు దుండగులు ఆ కారుపై బాంబులు విసిరి పారిపోయారు. దీంతో కారులో ఉన్న శుభమ్, వేద్, విక్కీ భయాందోళన చెందారు. వెంటనే కారు నుంచి కిందకు దిగి దూరంగా పరుగెత్తారు. స్వల్పంగా గాయపడిన ఆ ముగ్గురు వ్యక్తులు చికిత్స పొందారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మరోవైపు బాధితులకు ట్రాక్టర్ ఏజెన్సీ ఉందని పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్థిక వివాదం కారణంగా వారిపై బాంబు దాడి జరిగినట్లు అనుమానం వ్యక్తం చేశారు. నిందితులను గుర్తించేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## భారత్ అమ్ముల పొదిలో గేమ్ ఛేంజర్ అస్త్రం.. కర్నూలులో డీఆర్డీఓ ప్రయోగం సక్సెస్



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత సైన్యం అత్యాధునిక ఆయుధ వ్యవస్థను సమకూర్చుకుంటోంది. ఈ క్రమంలో త్వరలోనే లేజర్‌తో పనిచేసే కొత్త సాంకత్తికత కలిగిన ఆయుధం భారత సైన్యం అమ్ముల పొదిలో చేరనుంది. లేజర్ ఎనర్జీ ఆధారిత ఎంకే 2 ఆయుధాన్ని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (%ణ=ణూ%) విజయవంతంగా పరీక్షించింది. లేజర్ కిరణాతో శత్రువుల డ్రోన్లు, క్షిపణులను కూల్చే సత్తాకలిగిన ఈ ఆయుధాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో ఆదివారం ఈ ప్రయోగాన్ని నిర్వహించినట్టు డీఆర్డీఓ తెలిపింది.. ఈ ఆయుధం భారత సైన్యానికి ఒక గేమ్ చేంజర్ అవుతుందని భావిస్తున్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో డ్రోన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఆయుధం ప్రాధాన్యత మరింత పెరిగింది. కర్నూలులో వెహికల్ మౌంటెడ్ లేజర్ ఎనర్జీ డైరెక్టెడ్ వెపన్ (డీఈడబ్ల్యూ) ల్యాండ్ వెర్షన్ పరీక్ష విజయవంతమైనట్టు పేర్కొంది. ఈ సందర్భంగా ఫిక్స్‌డ్ వింగ్ యూఏవీ, డ్రోన్ల సమూహాన్ని డీఈడబ్ల్యూ ఎంకే-2(ఏ) ధ్వంసం చేసింది. అంతేకాకుండా నిఘా వ్యవస్థను కూడా పనిచేయకుండా చేసింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో, శక్తివంతమైన లేజర్ డీఈడబ్ల్యూ వ్యవస్థలు కలిగిన అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన భారత్ చేరింది. ఈ విషయాన్ని డీఆర్‌డీవో తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో తెలిపింది. డీఆర్‌డీవో షేర్ చేసిన వీడియోలో.. లేజర్ కిరణాల లక్ష్యాన్ని ధ్వంసం చేస్తున్న దృశ్యాన్ని చూడొచ్చు. 'ఇప్పటి వరకు ఇలాంటి వ్యవస్థను ప్రదర్శించిన దేశాల్లో రష్యా, అమెరికా, చైనా ఉన్నాయి. ఇజ్రాయేల్ కూడా ఇదే తరహా ప్రయత్నాలు చేస్తోంది. దీనిని బట్టి మనం 4 లేదా 5వ స్థానంలో ఉన్నాం' అని డీఆర్‌డీవో ఛైర్మన్ సమీర్ తెలిపారు. ఈ ఆయుధం మనకు 'స్టార్ వార్స్' సామర్థ్యాన్ని అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రయోగానికి డీఆర్‌డీవోకు చెందిన పలు ల్యాబ్‌లు, పరిశ్రమలు సహకరించాయని ఆయన చెప్పారు. 'తాజా ప్రయోగం స్టార్ వార్స్ సాంకేతికతలో మొదటిది మాత్రమే" అని ఆయన పేర్కొన్నారు.

**సైనికులకు ఘనంగా వీడ్కోలు పలికి.. భావోద్వేగానికి గురైన వయనాడ్ వాసులు**

దేశీయంగా రూపొందించిన ఎంకే-2(ఏ) డీఈడబ్ల్యూ లేజర్ ఆయుధం అత్యంత వేగంగా లక్ష్యాలను ఛేదించగలదు. ఇది డ్రోన్ల గుంపులను, శత్రు నిఘా వ్యవస్థలను కూడా అడ్డుకోగలదు. మెరుపు వేగంతో, ఖచ్చితత్వంతో లక్ష్యాలను చేరుకుంటుంది. ఈ ఆయుధం రూపకల్పనలో డీఆర్‌డీవోకు చెందిన సెంటర్ ఫర్ హైఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్ (చెస్) హైదరాబాద్, ఎల్ఆర్‌డీఈ, ఐఆర్‌డీఈ, డీఎల్ఆర్ఎల్‌తో పాటు పలు విద్యాసంస్థలు, పరిశ్రమలు పాల్గొన్నాయి. ఈ ఆయుధ వ్యవస్థతో మందుగుండు సామగ్రి వినియోగం తగ్గుతుంది.

ఈ లేజర్ అస్త్రం ఎంకే-2(ఏ) డీఈడబ్ల్యూ రాడార్ లేదా ఎలక్ట్రో ఆప్టిక్ (ఈవో) వ్యవస్థ ద్వారా లక్ష్యాలను గుర్తిస్తుంది. వెంటనే కాంతి వేగంతో దూసుకుపోయి 30 కిలో వాట్ల సామర్థ్యంతో లేజర్ పుంజాలను ప్రయోగించి లక్ష్యాలను ధ్వంసం చేస్తుంది. ఇది శత్రు డ్రోన్ల నిర్మాణాన్ని నాశనం చేయడంతో పాటు వార్‌హెడ్‌లను కూడా పేల్చివేస్తుంది. ప్రస్తుతం చాలా దేశాలు డ్రోన్ ఆధారిత యుద్ధాలకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో లేజర్ అస్త్రం ప్రాముఖ్యత మరింత పెరిగింది.

## జడ్జినే దొంగ చేసిన పోలీసు ఆఫీసర్.. ఎంతకూ దొరకడం లేదంటూ అదే న్యాయమూర్తి వద్దకెళ్లి వివరణ



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉత్తర ప్రదేశ్‌కు చెందిన పోలీసులు చేసిన ఓ పని చూస్తే ముక్కున వేలేసుకోక తప్పదు. ఎందుకంటే ఓ దొంగతనం కేసులో నిందతుడి పేరుకి బదులుగా ఆ కేసును విచారిస్తున్న న్యాయమూర్తి పేరును రాసుకున్నారు. అదే పేరును చెబుతూ దొంగ అడ్రస్‌కు వెళ్లి వెతుకులాట ప్రారంభించారు. కానీ ఎంతకూ ఉపయోగం లేకపోవడంతో తిరిగి వచ్చేశారు. ముఖ్యంగా కేసు విచారణ సాగుతుండగా న్యాయస్థానానికి వచ్చి.. తాము నిందితుడిగా రాసుకున్న న్యాయవాది ముందే నిల్చొని ఆమె పేరునే ప్రస్తావిస్తూ ఈ దొంగ దొరకట్లేదని చెప్పారు. దీంతో జడ్జి అవాక్కయ్యారు. మరోసారి కేసు ఫైల్‌ను చూసి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపూర్తి వివరాలు మీకోసం.ఉత్తర ప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ బన్వారిలాల్ వద్దకు ఓ దొంగతనం కేసు వచ్చింది. ముఖ్యంగా ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉండగా.. నిందితుడు విచారణకు హాజరు కాలేదు. దీంతో న్యాయస్థానం నిందితుడు హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేస్తూ ఓ ఉత్తర్వు ఇచ్చింది. అయితే ఇందులో నిందితుడి పేరుకు బదులుగా ఎస్సై బన్వారిలాల్ జడ్జి నగ్మాఖాన్ పేరును రాసుకున్నారు. ఆపై నోటీసులు అందించాల్సిన ఇంటికి వెళ్లి నగ్మా ఖాన్ ఉన్నారా అని ప్రశ్నించగా.. వారు ఆ పేరుతో ఎవరూ లేరని చెప్పారు. దీంతో స్థానికంగా ఉండే అనేక ఇళ్లకు వెళ్లి పోలీసులు వెతికారు. కానీ లాభం లేకపోయింది. దీంతో వెనక్కి వచ్చేశారు.

అయితే తాజాగా ఈ కేసు మరోసారి విచారణ సాగగా న్యాయమూర్తి నగ్మాఖాన్.. నిందితుడిని ప్రవేశ పెట్టాలని కోరారు. కానీ అతడు రాలేదంటూ ఎస్సై బన్వారిలాల్ కోర్టుకు నివేదించారు. ముఖ్యంగా నిందితురాలు నగ్మాఖాన్ ఇంటికెళ్తే అక్కడ కనిపించలేరని.. న్యాయమూర్తి నగ్మాఖాన్‌కే చెప్పారు. తదుపరి ఉత్తర్వులు ఇవ్వాలని కూడా కోరారు. కానీ ఈ విషయం విన్న జడ్జి షాక్ అయ్యారు. మరోసారి కేసు ఫైల్‌ను తిరగేసి దొంగ పేరు వేరుగా ఉండడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కోర్టు ఎవరికి, ఏ తరహా నోటీసులు పంపిందో పోలీసు అధికారికి తెలియకపోవడం వింతగా ఉందని వ్యాఖ్యానించారు.ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అంటూనే.. అసలు నోటీసులు కూడా అధికారి చదవకపోవడం దారుణం అన్నారు. వాటి గురించి ఎస్సై బన్వారిలాల్‌కు కనీసం జ్ఞానం కూడా లేదని.. కోర్టు నోటీసులు అందించే వ్యక్తులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. లేకపోతే పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందంటూ చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా బన్వారిలాల్‌పై చర్యలు తీసుకోవాలని యూపీ పోలీస్ చీఫ్‌నకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని రోజుల క్రితమే ఈ ఘటన జరగ్గా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## ప్రాణంగా పెంచుకున్న కుక్కే ఆ దంపతుల బిడ్డ ప్రాణం తీసింది..



**న్యూఢిల్లీ-నవభూమి:** శునకాలు అంటేనే విశ్వాసానికి ప్రతీకలుగా చెబుతుంటారు. ఎవరైనా ఒకసారి వాటికి కాస్త బువ్వ పెడితే చాలు.. వారి కోసం ఎంతకైనా తెగిస్తుంటాయి. ఇళ్లను, పొలాలను కాపాడడంతో పాటు యజమానులు ఏమైనా ప్రమాదాల్లో ఇరుక్కునా వారిని కాపాడేందుకు తెగ కష్ట పడుతుంటాయి. ఇటీవలే పులి బారి నుంచి యజమానిని రక్షించేందుకు ఓ కుక్క ప్రాణాలే అర్పించింది. ఇదొక్కటే కాదు ఇలాంటివి ఇప్పటి వరకు చాలానే జరిగాయి. కానీ చరిత్రలో తొలిసారి.. ఓ పెంపుడు కుక్క ఇంటి యజమానులపైనే దాడికి పాల్పడింది. ముఖ్యంగా వారి 7 నెలల చిన్నారిని ఎక్కడ పడితే అక్కడ కొరికి చంపేసింది. ఈ హృదయ విదారక ఘటన ఎప్పుడు, ఎక్కడ జరిగిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

అమెరికాలోని ఒహియోకు చెందిన మెకెంజీ కోప్లీ, కెమెరాన్ టర్నర్ దంపతులకు మొదటి నుంచి శునకాలు అంటే చాలా ఇష్టం. అయితే వీరికి పెళ్లైన తర్వాతే ఓ మూడు పిట్ బుల్స్‌ను కొనుగోలు చేసి వాటిని పెంచుకుంటున్నారు. వాటిని సొంత బిడ్డల్లా చూసుకుంటూ ప్రేమను పంచుతున్నారు. ప్రతిరోజూ ఆహారం పెట్టడం, స్నానం చేయించడం, బయటకు తీసుకెళ్లడం వంటివి కూడా చేస్తున్నారు. అయితే ఇలా మూడు శునకాలతో దంపతులు హాయిగా ఎంజాయ్ చేస్తుండగా.. ఇటీవలే దంపతులు తల్లిదండ్రులు అయ్యారు. ముఖ్యంగా ఏడు నెలల క్రితం మెకంజీ ఓ పండంటి ఆడ బిడ్డకు జన్మను ఇచ్చింది. ఈక్రమంలోనే ఆ చిన్నారికి ఎలిజా అని పేరు పెట్టుకుని అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు. చిన్నారితో పాటు ఇంట్లోనే తమ పెంపుడు కుక్కలు కూడా ఉండగా.. అంతా కలిసి ఫొటోలు దిగడం, ఆడుకోవడం వంటివి చేస్తున్నారు. అంతేకాకుండా వాటిని సోషల్ మీడియాలో కూడా పోస్ట్ చేస్తూ.. తమ హ్యాపీ ఫ్యామిలీని అందరికీ చూపిస్తున్నారు. ఇదంతా బాగానే ఉండగా.. ఇటీవలే తమ మూడు పిట్‌బుల్స్ శునకాల్లో ఒకటి చిన్నారిపై దాడికి పాల్పడింది. ఏమైందో తెలియదు కానీ ఇష్టం వచ్చినట్లు శిశువును కొరికింది. దీంతో ఎలిజా విపరీతంగా ఏడ్వగా తల్లిదండ్రులు పరిగెత్తుకుంటూ వచ్చారు. కానీ అప్పటికే చిన్నారి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.అయినా బిడ్డ ప్రాణాలతోనే ఉందేమోనన్న ఆశతో ఆస్పత్రికి పరుగులు పెట్టారు. కానీ చిన్నారి చనిపోయినట్లు తెలుసుకుని కన్నీరుమున్నీరు అయ్యారు. ఆపై వెంటనే పోలీసులకు ఫోన్ చేయగా.. వారు వచ్చి మూడు పిట్‌బుల్స్ శునకాలను అదుపులోకి తీసుకున్నారు. అందులో ఏ కుక్క ఎలిజాపై దాడి చేసిందో తెలియదు కాబట్టి.. దాడి చేసిన శునకాన్ని గుర్తించేందుకు ఫ్రాంక్లిన్ కౌంటీ యానిమల్ కంట్రోల్‌కు అప్పగించారు. ప్రస్తుతం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అసలు శునకం ఏ పరిస్థితుల్లో బిడ్డపై దాడి చేసింది, ఏ కుక్క చేసిందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.మరోవైపు బిడ్డ తల్లి మొకంజీ కోప్లీ స్పందిస్తూ.. ప్రాణంగా చూసుకున్న కుక్కలే బిడ్డ ప్రాణాలు తీయడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాని చెప్పారు. ఇలా జరుగుతుందని తాము కలలో కూడా ఊహించలేదని, ఎప్పుడూ బిడ్డతోనే ఉండే ఆ కుక్కలు అలా ఎలా చేశాయో తనకింకా అర్థం కావట్లేదంటూ గుండెలవిసేలా రోదించారు. మరోవైపు ఎలిజా తండ్రి కెమెరాన్ టర్నర్ మాట్లాడుతూ.. తన బిడ్డ నవ్వులు ఇంకా ఇంట్లో వినిపిస్తున్నాయని చెప్పారు. శునకాలతో ఆడుకుంటూ.. వాటిని కౌగిలించుకునే బిడ్డకు ఇలా జరగడం చూసి దిగ్భ్రాంతికి గురైనట్లు వివరించారు. సాధారణంగా యజమానుల్ని కాపాడేందుకు శునకాలు ఎంతకైనా తెగిస్తాయని తెలుసని.. కానీ అవే కుక్కలు తమ బిడ్డ ప్రాణాలు తీయడం నమ్మలేకపోతున్నామని వెల్లడించారు.

## అమెరికా పొమ్మంటుంటే దక్షిణ కొరియా రమ్మంటోంది..: ఈ "టాప్ టైర్ వీసా" ఉపయోగాలు తెలుసా?

**న్యూఢిల్లీ-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అనేక ఆంక్షలు విధిస్తున్నారు. ముఖ్యంగా విదేశాల నుంచి వచ్చి అక్కడే చదువుకుం టున్న, స్థిరపడాలనుకునే వారికి షాకుల మీద షాకులు ఇస్తున్నారు. వీసా గడువు ముగిస్తే ఒక్క రోజు కూడా ఎక్కువ ఉండనీయకుండా, గ్రీన్ కార్డులు వెంటనే అందజేయకుండా చుక్కలు చూపిస్తు న్నారు. దీంతో అనేక మంది తిరిగి ఇండియా వచ్చేస్తు న్నారు. యూఎస్ వెళ్లాలి అనుకునే వారు కూడా ఆ ఆలోచన మానుకుంటున్నారు. ఇలాంటి వారి కోసమే అన్నట్లుగా దక్షిణ కొరియా ఓ సరికొత్త వీసాను అందుబాటులోకి తీసుకు వచ్చింది. ముఖ్యంగా చదువకునేందుకే కాకుండా అక్కడే స్థిరపడాలనుకునే వారి కోసం టాప్ టైర్ వీసాను అందిస్తోంది. మరి దీని వల్ల కల్గే ఉపయోగాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. పర్యాటకుల మనసు దోస్తున్న దేశాల్లో దక్షిణ కొరియా కూడా ఒకటి. అద్భుతమైన ప్రకృతి అందాలు, రుచికరమైన వంటకాలతో అక్కడికెళ్లే వారికి మస్తు మజానిచ్చే ఈ దేశానికి వెళ్లేందుకు ప్రపంచ దేశాల ప్రజలంతా ఎంతగానో ఆసక్తి కనబరు స్తున్నారు. అయితే కేవలం పర్యాటకులను మాత్రమే కాకుండా అక్కడికి వచ్చి చదువు కునేందుకు, అక్కడే స్థిరపడాలను కునే వారి కోసం దక్షిణ కొరియా అద్భుతమైన అవకాశాలు కల్పిస్తోంది. ముఖ్యంగా అమెరికా దేశం వదిలి వెళ్లిపోవాలని చెబుతున్న సమయంలోనే దక్షిణ కొరియా రమ్మని పిలు స్తోంది. ఉన్నత చదువులు చదివి, అద్భుతమైన నైపుణ్యం ఉంటే.. తమ దేశానికి వచ్చి కోట్లు సంపాదించుకోమని, కావాలంటే అక్కడే స్థిరపడమని వివరిస్తోంది. తీవసబఎఇందుకోసం దక్షిణ కొరియా టాప్ టైర్ వీసాను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఈ వీసాను అందజేస్తుండగా.. భారత్ సహా వివిధ దేశాలకు చెందిన టెక్ నిపుణులకు అక్కడే శాశ్వత నివాసం ఏర్పరుచుకునేందుకు మార్గం సుగమం చేసింది. నూతన ఆవిష్కరణలకు తోడ్పడే సీనియర్ ఇంజినీర్లు సహా వారి కుటుంబాలకు దీర్ఘకాలిక రెసిడెన్స్ పర్మిట్‌కు అవకాశం కల్పించే ఎఫ్-2 వీసాను అందజేస్తోంది. అయితే ప్రపంచ టాప్ 100 యూనివర్సిటీల్లో ఏదో ఒక సబ్జెక్టులో మాస్టర్స్ లేదా పీహెచ్‌డీ చేసిన వారు ఇందుకు అర్హులు. వీరు మాత్రమే కాకుండా టాప్ గ్లోబల్ కంపెనీల్లో కనీసం 8 ఏళ్లు పని చేసిన వారికి కూడా ఎఫ్-2 వీసాలను అందిస్తోంది.అయితే దరఖాస్తుదారులు కనీసం రూ.88.6 లక్షల వార్షిక వేతనాన్ని అందుకోవాలి. అలాగే రూ.1.2 కోట్ల వార్షిక వేతనం అందుకునే వారికి విద్య, పని అనుభవం వంటి అర్హతల్లో సడలింపు కూడా ఉంటుంది. ఈ వీసా ద్వారా గ్లోబల్ టెక్ సంస్థల్లో పని చేస్తున్న కనీసం 1000 మంది సీనియర్ ఇంజినీర్లను తమ దేశం రప్పించుకోవాలని దక్షిణ కొరియా భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## అక్రమంగా దేశంలో నివాసం.. 15 మంది విదేశీయులను వెనక్కి పంపిన భారత్



**న్యూఢిల్లీ-నవభూమి:** వీసాల గడువు దాటిపోయినా తిరిగి స్వదేశాలకు వెళ్లిపోకుండా అక్రమంగా ఇక్కడే ఉంటున్న 15 మంది విదేశీయుల ను భారత్ వెనక్కి పంపింది. భారత్ వెనక్కి పంపిన 15 మందిలో ఇద్దరు బంగ్లాదేశీయులు, 12 మంది నైజీరియన్‌లు, ఒకరు ఐవరీ కోస్టుకు చెందిన వారు ఉన్నారు. ఢిల్లీ పోలీసులు నగరంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తించేందుకు మోహన్ గార్డెన్ ఉత్తమ్‌నగర్ ఏరియాలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు.

ఈ ఆపరేషన్‌లో భాగంగా దేశంలో అక్రమంగా నివాసం ఉంటున్న 15 మందిని గుర్తించి డిటెన్షన్ కేంద్రానికి తరలించారు. ఆ తర్వాత నిర్వహించిన వెరిఫికేషన్‌లో వారు దేశంలో అక్రమంగా ఉంటున్నట్టు నిర్ధారణ అయ్యింది. దాంతో వారిని తిరిగి వారివారి దేశాలకు పంపాలని ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఆదేశాలు జారీచేసింది. ఆ ఆదేశాల మేరకు 15 మందిని తిప్పి పంపారు.

## బీజేపీ, ఆరెస్సెస్‌లు అంబేద్కర్‌కు శతృవులు.. గౌరవం మాటలకే : మల్లికార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ-నవభూమి:** మోదీ ప్రభుత్వంపైన, బీజేపీ-ఆరెస్సెస్‌పైనకాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. అంబేద్కర్ పైన నరేంద్రమోదీ ప్రభుత్వానికి, బీజేపీకీ, ఆరెస్సెస్‌కు గౌరవం లేదని, అది కేవలం మాటలకే పరిమితమమని అన్నారు. బీజేపీ, ఆరెస్సెస్‌లు రాజ్యాంగ నిర్మాతకు శతృవులని వ్యాఖ్యానించారు. మోదీ సర్కారుకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితం. ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. ఆయన వారసత్వంపై పెదవి విరుస్తున్నారు. 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్ఏ డాంగే, వీడీ సావర్కర్‌లు కారణం. ఈ విషయాన్ని అంబేద్కర్ ఓ లేఖలో 'పేర్కొన్నారు' అని ఖర్గే గుర్తుచేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. 'రాజ్యాంగం.. పౌరులకు అంబేద్కర్ ఇచ్చిన బహుమతి అని చెప్పారు. ఇది సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తుందని తెలిపారు. ఏఐసీసీ సమావేశంలో సామాజిక న్యాయానికి సంబంధించిన అభిప్రాయాలను ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

## వీసా గడువు ముగిసిన 15 మంది విదేశీయులు అరెస్టు..

**న్యూఢిల్లీ-నవభూమి:** వీసాలు లేకుండా ఉంటున్న 15 మంది విదేశీయుల్ని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాళ్లను డిపోర్టేషన్‌కు పంపారు. విదేశీయుల్లో ఇద్దరు బంగ్లాదేశీయులు ఉన్నారు. బంగ్లాదేశీయులతో పాటు 12 మంది నైజీరియన్లు, ఓ ఐవరీ కోస్టు వ్యక్తి ఉన్నట్లు అధికారులు తెలిపారు. మోహన్ గార్డెన్, ఉత్తమ్ నగర్ ఏరియాల్లో నిర్వహించిన ఆపరేషన్‌లో 15 మంది విదేశీయుల్ని ఆధీనంలోకి తీసుకు న్నారు. వీసా గడువు ముగిసినా ఇక్కడే ఉంటున్నట్లు గుర్తించారు. ఆ 15 మందిని డిటెన్షన్ సెంటర్‌కు పంపినట్లు చెప్పారు. వెరిఫికేషన్ తర్వాత ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు డిపోర్టేషన్‌కు ఆదేశించింది.

### పూరీ ఆలయంలో ఊహించని ఘటన.. శిఖరంపై ఎగిరే పతితపావన జెండాను ఎత్తుకెళ్లిన గద్ద..

**న్యూఢిల్లీ-నవభూమి:** ఒడిశా రాష్ట్రం పూరీలోని ప్రముఖ జగన్నాథ ఆలయంలో ఊహించని ఘటన చోటు చేసుకుంది. ఎంతో పరమ పవిత్రంగా భావించే ఆలయ శిఖరంపై ఉన్న నీలచక్రంపై ఎగిరే పతిత పావన జెండాను ఓ గద్ద ఎత్తుకెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.గోపురంపై ఉన్న జెండాను గద్ద తన నోట కరిచి ఆలయం చుట్టూ చక్కర్లు కొట్టింది. ఆ తర్వాత సముద్రంవైపు వెళ్లిపోయింది. ఇది చూసిన భక్తులు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. కొందరు ఆ దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో పోస్టు చేయగా.. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది. ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అయితే, ఈ ఘటనపై ఆలయ అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటనా జారీ చేయలేదు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ మంగళవారం 15 ఏప్రిల్ 2025



# ఇంట్లోనే చంపుతాం.. సల్మాన్‌కు మరోసారి హత్య బెదిరింపులు

బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్‌కు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి వరుస హత్య బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే కాలంలో సల్మాన్‌కు పలుమార్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా బెదిరింపులు వచ్చాయి. తాజాగా మరోసారి అలాంటి బెదిరింపులే వచ్చాయి. ఈ సారి దుండగులు వాట్సాప్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు.సల్మాన్ ఖాన్‌ను అతని నివాసంలోనే చంపేస్తామంటూ బెదిరించారు. అంతేకాదు అతని వాహనాన్ని బాంబులు పెట్టి పేల్చేస్తామని మెసేజ్ చేశారు. వర్లి రవాణా శాఖ అధికారిక వాట్సాప్ నంబర్‌కు ఈ బెదిరింపు మెసేజ్ వచ్చినట్లు ముంబై పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై వర్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు చెప్పారు. తదుపరి దర్యాప్తు జరుగుతోందని ముంబై పోలీసులు (%వీబఎఝఱ ్రాశీశ్రీఱఎవ%) వెల్లడించారు. 1998 కృష్ణ జింక కేసు నుంచి సల్మాన్ ఖాన్.. లారెన్స్ బిష్ణోయ్ గాంగ్ టార్గెట్ జాబితాలో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. ఈ గ్యాంగ్ నుంచి సల్మాన్ అనేక సార్లు హత్య బెదిరింపులు ఎదుర్కొన్నాడు. గతేడాది ఏప్రిల్‌లో గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద కాల్పుల ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. మోటారు బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు సల్మాన్ ఇంటి ముందు నాలుగు రౌండ్లు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. ఇక ఈ కేసును దర్యాప్తు చేస్తున్న క్రమంలోనే జూన్‌లో మరోసారి సల్మాన్ హత్యకు కుట్ర జరిగింది. పన్వేల్ ఫామ్‌హౌస్ నుంచి ఇంటికి వెళ్తున్న మార్గంలో సల్మాన్‌పై దాడి చేయాలని ఈ గ్యాంగ్ ప్లాన్ చేసినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు వరుస హత్య బెదిరింపుల నేపథ్యంలో సల్మాన్ పూర్తి భద్రతా వలయంలో ఉన్నారు.

నవచిత్ర



# అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా.. బ్రాండ్స్‌పై సామ్!



స్టార్ హీరోయిన్ సమంత.. కొంతకాలంగా తన రూట్ ఛేంజ్ చేసేశారని చెప్పాలి. సెల్ఫ్ లవ్, హెల్త్, వర్కౌట్స్, పీస్ ఫుల్ నెస్ కు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. అదే సమయంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు మోటివేషన్ తో పాటు మహిళా సాధికారత వంటి అంశాలపై పోస్టులు పెడుతున్నారు. తనకు అన్ని విధాలుగా ఓకే అయితేనే మూవీస్ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ యాక్ట్ చేస్తున్నారు. రీసెంట్ గా సిటడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్నారు. విమర్శకుల నుంచి ప్రశంసలు కూడా దక్కించుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీ బిజీగా గడుపుతున్నారు. డబ్బింగ్ మోడ్ లో దేవరకొండ అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో కీలక విషయాలపై మాట్లాడారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా బ్రాండ్ ఎండార్స్మెంట్స్ పై సామ్ కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. రూ. కోట్లలో డబ్బులు వస్తున్నా.. తాను ఇటీవల ఎన్నో బ్రాండ్స్ ఎండార్స్మెంట్స్ ను వదులుకున్నానని తెలిపారు. 20 ఏళ్ల వయసులో తాను ఇండస్ట్రీలోకి వచ్చానని, అప్పట్లో సక్సెస్ అంటే మీనింగ్ వేరే అని సమంత చెప్పారు. ఎన్ని సినిమాల్లో నటించాం, ఎన్ని బ్రాండ్స్ ను ప్రమోట్ చేశాం.. ఆ కౌంట్ పైనే సక్సెస్ ను డిసైడ్ చేసేవారని అన్నారు. అప్పుడు తాను మల్టీనేషనల్ బ్రాండ్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించారని గుర్తుచేసుకున్నారు సామ్.బాంబ్ బెదిరింపులతో సల్మాన్ టీమ్ హైఅలెర్ట్ "అప్పుడు ఎంతో హ్యాపీగా ఫీలయ్యా. కానీ ఇప్పుడు ఎన్నో విషయాలు నేర్చుకున్నా. బ్రాండ్స్ ఎండార్స్మెంట్స్ చేసినప్పుడు ఎంతో బాధ్యతగా ఉండాలని తెలుసుకున్నా. అందుకే ఇప్పుడు సారీ చెబుతున్నా. ఏడాదిలో కొన్ని కోట్ల రూపాయలు ఇస్తామని చాలా ఆఫర్స్ వచ్చాయి. కానీ నేను 15 బ్రాండ్స్ వదులుకున్నా" అని చెప్పారు సామ్. "అయితే నా వద్దకు ఆఫర్స్ ఎన్నో వస్తూనే ఉంటాయి. కానీ వాటిని నేను వెంటనే యాక్సెప్ట్ చేయను. ముందుగా ఆ ఉత్పత్తుల కోసం ఆరా తీస్తాను. తెలిసిన ముగ్గురు వైద్యులను సంప్రదిస్తాను. వాటి పరిస్థితి తెలుసుకుంటాను. సమాజానికి హాని చేయవని డిసైడ్ అయ్యాకే ముందుకు వెళ్తాను. అలానే ఇప్పుడు కొన్ని బ్రాండ్స్ ను ప్రమోట్ చేస్తున్నా" అని సమంత తెలిపారు.

# అక్క చెల్లి కాదు తల్లి కూతురు



సూపర్ స్టార్ మహేష్ బాబు కూతురు సితార సోషల్ మీడియా సెన్సేషన్ అనడంలో సందేహం లేదు. చిన్నప్పటి నుంచి సోషల్ మీడియాలో సితార చాలా యాక్టివ్‌గా కనిపిస్తూ ఉంటుంది. సితార ఎప్పుడూ సోషల్ మీడియా దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. కాస్త పెద్ద అయిన తర్వాత సోషల్ మీడియాలో జాయిన్ కావడంతో మరింతగా పాపులారిటీని సొంతం చేసుకుంది. హీరోయిన్స్ స్థాయిలో సితారకు సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ఉంటారు. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా 22 లక్షల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న సితార రెగ్యులర్‌గా అందమైన, క్యూట్ ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. అప్పుడప్పుడు యాడ్స్‌లో నటిస్తూ, యూట్యూబ్‌లో కనిపిస్తున్న సితార హీరోయిన్ కావాలని అభిమానులు కోరుకుంటూ ఉంటారు. డబ్బింగ్ మోడ్ లో దేవరకొండ సితార ప్రస్తుత వయసు 12 ఏళ్లు. ఒకవేళ సితారకు నటనపై ఆసక్తి ఉన్నా ఎంట్రీ ఇవ్వడానికి చాలా సమయం పడుతుంది. ఇప్పటికే సోషల్ మీడియా ద్వారా దక్కించుకున్న పాపులారిటీ కారణంగా కచ్చితంగా నటిగా ఎంట్రీ ఇస్తే మొదటి సినిమాకే కచ్చితంగా మంచి రీచ్ దక్కించుకునే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సితార మొన్నటి వరకు చిన్న పాప మాదిరిగానే కనిపిస్తూ ఉండేది. కానీ మధ్య కాలంలో చాలా హైట్ అయింది. అంతే కాకుండా హీరోయిన్ మాదిరిగా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. నటిగా ఎంట్రీ ఇవ్వక ముందే సితు పాప సోషల్ మీడియాలో చేస్తున్న సందడి అంతా ఇంతా కాదు. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈసారి తన తల్లితో కలిసి దిగిన ఫోటోలను షేర్ చేసింది. తల్లి కంటే ఎక్కువ ఎత్తుగా సితార కనిపిస్తుంది. తల్లితో పాటు సేమ్ ఔట్ ఫిట్‌ను ధరించిన సితార చాలా మందిని సర్‌ప్రైజ్ చేసింది. నమ్రత ఎత్తుకు సమానంగా, ఇంకాస్త ఎక్కువగానే సితార ఎత్తు పెరగడం ఆశ్చర్యంగా ఉందని పలువురు కామెంట్ చేస్తున్నారు. ఈ ఫోటోను చూసిన చాలా మంది నమ్రత, సితారలు అక్క చెల్లి అనుకునే అవకాశం ఉందని అంటున్నారు. సితార, నమ్రతలు వైట్ టీ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి ఉన్నారు. ఇద్దరు లాంగ్ షాట్‌లో గుర్తు పట్టనట్లుగా ఉన్నారు. అంతే కాకుండా ఇద్దరు కూడా సమానమైన వయసు ఉన్న వారే అనిపిస్తుంది అంటూ పలువురు కామెంట్ చేస్తున్నారు. బాంబ్ బెదిరింపులతో సల్మాన్ టీమ్ హైఅలెర్ట్ ఈ ఫోటోను చూసి చాలా మంది నమ్రత, సితారలు తల్లి కూతురుగా కాకుండా అక్క చెల్లిగా ఉన్నారని, ఇద్దరు కలిసి నటిస్తే అక్క చెల్లిగా నటిస్తే బాగుంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# తమ్ముడి సినిమాలపై కళ్యాణ్ రామ్ క్లారిటీ!



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నాడు. ఆయన చేతిలో ఇప్పుడు మూడు సినిమాలు న్నాయి. అందులో మొదటిది హృతిక్ రోషన్ తో కలిసి అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో చేసిన వార్2. ఈ సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆల్రెడీ వార్2 లో తన పాత్రకు సంబంధించిన షూటింగ్ ను పూర్తి చేసుకున్న ఎన్టీఆర్ ప్రస్తుతం నీల్ సినిమా కోసం రెడీ అవుతున్నాడు. ఏప్రిల్ 22 నుంచి నీల్ సినిమా షూటింగ్ లో ఎన్టీఆర్ జాయిన్ కానున్నాడని అప్డేట్ కూడా ఇచ్చారు. ఇప్పటికే నీల్– ఎన్టీఆర్ సినిమా షూటింగ్ మొదలైంది. ఎన్టీఆర్ లేని సీన్స్ ను ప్రస్తుతం నీల్ తెరకెక్కిస్తున్నాడు. ఎన్టీఆర్ కూడా సెట్స్ లో జాయిన్ అయ్యాక షూటింగ్ ను మరింత వేగవంతం చేయనున్నారు. ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ ను పరిశీలిస్తున్న విషయం తెలిసిందే. డబ్బింగ్ మోడ్ లో దేవరకొండ డ్రాగన్ సినిమా పూర్తయ్యాక ఎన్టీఆర్, కొరటాల శివతో కలిసి దేవర2 ను చేయనున్నాడు. దేవర రిజల్ట్ ను చూశాక ఎంతోమంది దేవర2 ఉండదనుకున్నారు కానీ రీసెంట్ గా మ్యాడ్2 ప్రీ రిలీజ్ ఈవెంట్ లో దేవర2 ఉంటుంది, ఉండి తీరుతుంది అని ఎన్టీఆర్ కుండబద్దలు కొట్టి మరీ చెప్పడంతో దేవర2 ఉందని తేలిపోయింది. నీల్ సినిమా పూర్తైన వెంటనే ఎన్టీఆర్ దేవర2 సెట్స్ లో పాల్గొననున్నాడు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ హీరోగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమా రానుందని ఈ మధ్య సోషల్ మీడియాలో వార్తలొస్తున్న విషయం తెలిసిందే. అయితే నెల్సన్ తో సినిమా వెంటనే ఉంటుందని కొందరంటుంటే, ఆల్రెడీ ఎన్టీఆర్ కమిట్‌మెంట్స్ పూర్తయ్యాక ఉండే అవకాశముంటుందని మరికొందరంటున్నారు. దీంతో ఈ విషయంపై ఎన్టీఆర్ అన్న కళ్యాణ్ రామ్ తన అర్జున్ సన్నాఫ్ వైజయంతీ సినిమా ప్రమోషన్స్ లో క్లారిటీ ఇచ్చారు. ఎన్టీఆర్ సినిమా లైనప్ లో ఉన్న డౌట్స్ గురించి కళ్యాణ్ రామ్ ను ప్రశ్నించగా ఆయన రెస్పాండ్ అయ్యారు. ఎన్టీఆర్ ముందుగా ఒప్పుకున్న డ్రాగన్, దేవర2 సినిమాల తర్వాతే నెల్సన్ తో సినిమా ఉంటుందని కళ్యాణ్ రామ్ క్లారిటీ ఇచ్చారు. కళ్యాణ్ రామ్ హీరోగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో తెరకెక్కిన అర్జున్ సన్నాఫ్ వైజయంతీ మూవీ ఏప్రిల్18న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మరోసారి హిట్ కాంబో రిపీట్!



నందమూరి బాలకృష్ణ ఇప్పుడేం చేసినా సక్సెస్ తో పాటూ సెన్సేషన్ అవుతుంది. ఓ వైపు హీరోగా వరుస సక్సెస్‌లు అందుకుంటున్న బాలకృష్ణ మరోవైపు రాజకీయ నాయకుడిగా కూడా అంతే సక్సెస్ అవుతున్నారు. ఇంకోవైపు టాక్ షో కు హోస్ట్‌గా వ్యవహరించి ఆ బాధ్యతను కూడా సక్సెస్‌ఫుల్ గా నిర్వర్తించి ఫ్యాన్స్ కు ఫుల్ ట్రీట్ ఇస్తున్నారు బాలయ్య. ఈ ఏడాది ఇప్పటికే డాకు మహారాజ్ సినిమాతో మంచి సక్సెస్‌ను అందుకున్న బాలకృష్ణ ఇప్పుడు బోయపాటి శ్రీనుతో కలిసి అఖండ2 సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. అఖండ2 కు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. బ్లాక్ బస్టర్ అఖండకు సీక్వెల్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో బాలయ్య రెండు గెటప్స్ లో కనిపించనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అఖండ2 తో బిజీగా ఉన్న బాలయ్య, మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. మాస్ సినిమాలకు పెట్టింది పేరైన బాలయ్య ఇప్పుడు మరోసారి అదే దారిలో వెళ్లనున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే తనకు వీర సింహారెడ్డి లాంటి హిట్ సినిమాను ఇచ్చిన డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి బాలయ్య కమిట్ అయినట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఇద్దరి మధ్య డిస్కషన్స్ కూడా జరిగాయని, బాలయ్య బర్త్ డే సందర్భంగా జూన్ 10వ తేదీన ఈ సినిమాను అనౌన్స్ చేయనున్నట్టు సమాచారం. క్రాక్, వీర సింహారెడ్డి సినిమాల సక్సెస్ తర్వాత ఏకంగా బాలీవుడ్ కు వెళ్లి అక్కడి హీరో సన్నీ డియోల్‌తో జాట్ సినిమా తీసి సక్సెస్ అందుకున్న గోపీచంద్ మలినేని ఇప్పుడు మళ్లీ బాలయ్యతో సినిమా తీయడానికి రెడీ అయ్యాడు. ఈ సినిమాను వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో నిర్మించనున్నట్టు తెలుస్తోంది. ఆల్రెడీ వృద్ధి సినిమాస్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది అనే సినిమాను నిర్మిస్తోండగా, ఇప్పుడు రెండో సినిమాగా బాలయ్య– గోపీచంద్ మలినేని సినిమాను నిర్మించనుంది. వీర సింహారెడ్డి తర్వాత బాలయ్య– గోపీచంద్ కలయికలో వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడే అవకాశముంది.

# నిత్యామీనన్‌ని లావుగా.. పొట్టిగా..బండలా ఉందన్నారా?

నేచురల్ పెర్ఫార్మర్ నిత్యామీనన్ స్టిల్ ఇంకా సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ లో అవకాశాలు రాలేదు గానీ.. కోలీవుడ్..మాలీవుడ్లో మాత్రం సినిమాలు చేస్తోంది. ధనుస్ సరసన %–%ఇడ్లీ కడై%–%లో నటిస్తోంది. అయితే ఈ సినిమా సహా ఇండస్ట్రీ కాలేజీ రోజుల్లో తాను ఎదుర్కున్న విమర్శల గురించి ఒక్కసారి గుర్తు చేసుకుంది. ఎన్ని విమర్శలు ఎదురైనా వాటిని స్వీకరించిన నిరూపించుకోవడం మాత్రమే తెలుసునం టోంది. కింగ్‌డమ్.. డబ్బింగ్ మోడ్ లో దేవరకొండ తన రూపం విషయంలో మార్పులు అవసరమని కొందరు సూచించారుట. పాఠశాల, కళాశాల రోజుల్లో తన జుత్తు వెరైటీగా ఉందేంటని చాలా మంది వింతగా మాట్లాడుకునేవారుట. నడుచుకుంటూ వెళ్లే సందర్భంలో ఎంతో వింతగా ఉందని అదే పనిగా తన జుత్తువైపు చూసేవారుట. తొలి సినిమా షూటింగ్ సమయంలో మీ జుట్టు ఇలా ఉందేంటని అడిగేవారుట. కాల క్రమంలో అదే జుట్టుకు ఎంతో



మంది అభిమానులు ఏర్పాడ్డారంది. ఇండస్ట్రీలో ఈ రకమైన హెయిర్ స్టైల్ చాలా తక్కువ మందికి ఉండటం తనకు కెరీర్ పరంగా చాలా కలిసొచ్చిందని తెలిపింది. అలాగే పొట్టిగా..లావుగా..బండగా ఉందనే విమర్శలు కాలేజ్ సహా పరిశ్రమలో చాలా కాలం పాటు ఎదుర్కున్నానని తెలిపింది. కను బొమ్మలు వెరైటీగా ఉన్నాయని మరికొంత మంది ఇష్టారీతున మాట్లాడేవారంది. ఈ మాటలను తనని ఎంతో ప్రభావితం చేసాయంది. ప్రభావితం చేయాలి కూడా అంది. అప్పుడే ఎలాంటి సవాళ్లను అయినా ఎదుర్కునే ధైర్యం, సత్తా కలుగుతాయంది. విమర్శలొచ్చాయని ఏనాడు రూపాన్ని మార్చుకునే ప్రయత్నం చేయలేదంది. పుట్టకతో వచ్చింది చనిపోయే వరకూ పోదు అంటారు. అలాంటప్పుడు బాధపడా ల్సిన పనేముంది. నాలాగే ఉంటూ నన్ను నిరూపించు కోవాలని ఆనాడే డిసైడ్ అయ్యానని...విమర్శలను కూడా ప్రశంసల్లా తీసుకుని ముందుకెళ్తున్నానంది. కానీ శారీరక రూపాన్ని బట్టి మనిషిని అంచనా వేయడం అన్నది సరైన పద్ధతి కాదని అభిప్రాయపడింది.

# ఏం చేసినా లక్ కలిసి రావట్లేదా..?



మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ కి ఇంకా బ్యాడ్ లక్ కొనసాగుతుంది. కెరీర్ మొదట్లోనే మంచి ఛాన్స్ లు అందుకున్న అనుపమ తర్వాత ఎందుకో గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. ఎవరైనా యువ హీరోలతో మొదలు పెట్టి స్టార్ హీరోలకు ప్రమోట్ అవుతారు కానీ అనుపమ కెరీర్ స్టార్టింగ్ లోనే స్టార్స్ తో నటించి రాను రాను యువ హీరోలతో జత కట్టడం చేస్తుంది. ముఖ్యంగా తెలుగులో అనుపమకి మంచి ఫాలోయింగ్ ఉంది. కానీ అవకాశాలు మాత్రం పెద్దగా లేవు. అనుపమ చేస్తున్న సినిమాలు కూడా పెద్దగా ప్రభావితం చూపించటేదు. అందుకే ఆమెకు అవకాశాలు కూడా సన్నగిల్లాయి. మొదట్లో బొద్దుగా ముద్దుగా ఉన్న అనుపమ సన్న బడితే అవకాశాలు వస్తాయన్న సలహా ఎవరైనా ఇచ్చారో లేదా ఆమెకే ఆలోచన వచ్చిందో కానీ సడెన్ గా కొంత గ్యాప్ తీసుకుని స్లిమ్ గా మారి కనిపించింది. ఐతే అనుపమ లో ఈ మేకోవర్ ఆమె ఫ్యాన్స్ కి కూడా పెద్దగా రుచించలేదు. డబ్బింగ్ మోడ్ లో దేవరకొండ అందుకే అనుపమ సినిమాలు చేస్తున్నా ఆశించిన క్రేజ్ తెచ్చుకోవట్లేదు. అంతేకాదు ఇదివరకు గ్లామర్ షో విషయంలో కాస్త ఆలోచిస్తూ ఉన్న అనుపమ ఈమధ్య లిప్ లాక్, గ్లామర్ షోస్ కూడా చేస్తూ కనిపిస్తుంది. అయినా కూడా అమ్మడి రేంజ్ పెరగట్లేదు. ఏదో చేస్తున్నాం అంటే చేస్తున్నాం అన్నట్టు తప్ప సరైన టార్గెట్ తో అమ్మడు దిగుతున్నట్టు కనిపించట్లేదు. అనుపమ పరమేశ్వరన్ ఎంట్రీ ఇచ్చిన టైం లో స్టార్ మెటీరియల్ అనిపించగా ఆమె చేసిన సినిమాలు వచ్చిన ఫలితాల వల్ల కెరీర్ డౌన్ ఫాల్ అవుతూ వచ్చింది. ఐతే మళ్లీ అమ్మడు కెరీర్ పుంజుకోవాలని ప్రయత్నిస్తున్నా వర్క్ అవుట్ అవ్వట్లేదు. ఇక సినిమాలతో పని అవ్వట్లేదు అని ఫోటో షూట్స్ తో అలరిస్తుంది అమ్మడు. ఫోటో షూట్స్ తో పర్వాలేదు అనిపించినా సినిమా ఛాన్స్ లు మాత్రం ఆశించిన స్థాయిలో లేవు. ఐతే అనుపమ ఫ్యాన్స్ మాత్రం ఆమె కంబ్యాక్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం అమ్మడు తెలుగులో పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమాతో పాటు కోలీవుడ్ స్టార్ విక్రం తనయుడు ధృవ్ విక్రం తో ఒక సినిమా చేస్తుంది. ఈమధ్యనే ప్రదీప్ రంగనాథ్ తో చేసిన డ్రాగన్ సినిమా సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే.

# 35 లక్షల ఖరీదైన వైద్య పరికరాలు ఆస్పత్రికి విరాళం ఇచ్చిన శుభమన్ గిల్



**మొహాలీ–నవభూమి:** భారత క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభమన్ గిల్ఔదార్యాన్ని ప్రదర్శించారు. మొహాలీలో ఉన్న ఫేజ్ 4 సివిల్ హాస్పిటల్‌కు మెడికల్ పరికరాలను డోనేట్ చేశారు. సుమారు 35 లక్షల ఖరీదైన హెల్త్‌కేర్ ఎక్విప్మెంట్‌ను శుభమన్ అందజేసినట్లు తెలుస్తోంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ(సీఎస్ఆర్) ప్రోగ్రామ్‌లో భాగంగా క్రికెటర్ శుభమన్ సీక్రెట్‌గా ఆ డొనేషన్ చేశారు. ఆ ప్రాంతంలో వైద్య సేవల్ని మరింత బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో గిల్ ఆ ఛారిటీలో పాల్గొన్నారు. విరాళం ఇచ్చిన ఎక్విప్మెంట్‌లో వెంటిలేటర్లు, ఐసీయూ బెడ్లు, ఆపరేషన్ థియేటర్ టేబుళ్లు, సీలింగ లైట్లు, సిరంజి పంపులు, ఎక్స్ రే మెషీన్లు ఉన్నట్లు సివిల్ సర్జన్ డాక్టర్ సంగీత జైన్ తెలిపారు. ఆస్పత్రికి విరాళం అందజేసిన గిల్‌కు ఆ డాక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ రిక్వైర్మెంట్‌ను బట్టి .. ఆ ఎక్విప్మెంట్‌ను కేటాయించనున్నట్లు ఆమె చెప్పారు. మొహాలీ పట్టణంతో గిల్‌కు అనుబంధం ఉంది. ఆ సిటీలోనే అతను క్రికెట్ శిక్షణ పొందాడు. ప్రస్తుతం అక్కడే ఇల్లు కట్టుకుంటున్నాడు.

# కరుణ్ క్షమాపణలు చెప్పినా.. కోపాన్ని తగ్గించుకోని బుమ్రా..



**న్యూఢిల్లీ–నవభూమి:** ముంబైతో జరిగిన ఐపీఎల్( మ్యాచ్‌లో ఢిల్లీ బ్యాటర్ కరుణ్ నాయర్ చెలరేగి ఆడాడు. ఆ మ్యాచ్‌లో డీసీ ఓడినా.. నాయర్ మాత్రం తన స్ట్రోక్ ప్లేతో ఆకట్టుకున్నాడు. అతను క్రీజ్‌లో ఉన్నంత సేపు.. ఇక ఆ జట్టు గెలుస్తుందేమో అన్న టెన్షన్ పుట్టించాడు. అయితే కరుణ్ నాయర్ జోరుమీదున్న సమయంలో.. పిచ్‌పై ఓ సంఘటన జరిగింది. బుమ్రా బౌలింగ్‌లో రెండో రన్ కోసం ప్రయత్నించిన కరుణ్.. బంతిని చూస్తూనే పరుగు తీశాడు. ఆ క్రమంలో బుమ్రాను ఢీకొట్టాడు. అయితే ఆ ఘటన పట్ల ముంబై బౌలర్ బుమ్రా ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. నాయర్ కావాలనే తనను ఢీకొట్టినట్లు వాదించాడు. జరిగిన సంఘటన పట్ల కరుణ్ క్షమాపణలు చెప్పినా.. బుమ్రా మాత్రం తన కోపాన్ని తగ్గించుకోలేదు. ఇది అనుకోకుండా జరిగినట్లు ముంబై కెప్టెన్ హార్దిక్‌కు కరుణ్ చెప్పుకోవాల్సి వచ్చింది. అయితే ఆ టైంలో ఫీల్డింగ్ చేస్తున్న రోహిత్ శర్మ ఓ వెరైటీ రియాక్షన్ ఇచ్చాడు. కరుణ్ వైపు చూస్తూ రోహిత్ టీజింగ్ చేశాడు. నవ్వుతూ తన తలను ఊపాడు. రోహిత్ ఇచ్చిన ఆ రియాక్షన్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది. ఉత్కంఠంగా సాగిన ఈ మ్యాచ్‌లో ముంబై 12 రన్స్ తేడాతో ఢిల్లీపై నెగ్గింది.

నవక్రీడ

# సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు బసచేసే హెూటల్‌లో అగ్నిప్రమాదం



**హైదరాబాద్–నవభూమి:** బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హెూటల్‌లో అగ్నిప్రమాదం జరిగింది. మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన హెూటల్ యాజమాన్యం వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. మొదటి అంతస్తులో విద్యుత్ వైర్లు కాలడంతోనే ప్రమాదం జరిగినట్లు ఫైర్ సిబ్బంది తెలిపారు. ప్రస్తుతం హెూటల్‌లో పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు చెప్పారు. ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ఆ హెూటల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు బస చేస్తున్నట్లు తెలుస్తోంది. మంటల ధాటికి పరిసర ప్రాంతాల్లో దట్టంగా పొగలు అలముకున్నాయి. దీంతో హెూటల్‌లో అలజడి చెలరేగింది. టూరిస్టులు, సిబ్బంది భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**